గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశ వ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని, ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొక పక్క కనీస వైద్యం, విద్య లాంటి సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి లక్షలాది మంది గిరిపుత్రులు అనేక వ్యాధుల బారినపడుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన అనేక మంది గిరి బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ -ఏ లోపంతో క్రమేణా కనుచూపు కోల్పోతున్నారనే వార్తలతో ఆందోళన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే క్రమేణా మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిపుత్రులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారి దరికి చేరడంలేదు. ఈ విషయం ఎన్నోసార్లు పాలకులు కూడా అంగీకరించక తప్పలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటి అమృతోత్సవాలు జరుపుకుంటున్నావారి బతుకుల్లో మాత్రం ఏమాత్రం మార్పురాలేదనే చెప్పొచ్చు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపతిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై మళ్లీ విస్తృత చర్చ జరుగుతున్నది. ఆరోగ్యం, పౌష్టికాహారం, కనీస వసతులు వంటివి వారికి ఇంకా దూరంగానే ఉన్నాయి. పదకొండేళ్ల క్రితం జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో దాదాపు పదకొండు కోట్ల మంది గిరిజనులు ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితే ఆదివాసుల ఆరోగ్య పరిరక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు అందడం లేదు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని సమగ్ర అధ్యయనం చేసేందుకు దశాబ్దం క్రితం గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అబయ్‌బంగ్ నేతృత్వంలో కమిటీని నియమించారు. ఆ కమిటీ అనేక ఆదివాసుల ప్రాంతాలను పర్యటించి సమగ్రంగా అధ్యయనంచేసి 2018లో నివేదిక సమర్పించింది. ఆయా ప్రాంతాల్లో మలేరియా కేసులుఅత్యధికంగా నమోదు అవుతున్నాయని, ప్రతి నలుగురిలో ఒకరు అధికరక్తపోటుతో బాధపడుతున్నారని వెల్లడించింది. దేశవ్యాప్తంగా పౌష్టికాహార లోపంపై జరుగుతున్న పోరాటంలో ఆదివాసుల ప్రాంతాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంచేశారనే చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చేమార్పుల వల్ల ఈ మలేరియా, డయేరియా, స్వైన్ ఫ్లూ, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభించడం ప్రతియేటా సర్వసాధారణ మైపోయింది. గిరిజనుల అనారోగ్యాన్ని, వారుపడుతున్న ఇక్కట్లను రాజకీయ అవసరాల కోసమే వాడుకునే ప్రయత్నం చేస్తున్నారేతప్ప త్రికరణశుద్ధిగా వారి సమస్యల పరిష్కారానికి అడుగులు పడడంలేదనే చెప్పొచ్చు. ప్రతి పక్షంలో ఉన్న నాయకులుకొందరు గిరిజన ప్రాంతాలకు వెళ్లివారిని కలుసుకొని పరామర్శించడం, ప్రభుత్వంపై ధ్వజమెత్తడం, అలాగే అధికారంలో ఉన్న వారు అంతగా పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిపోయింది. కొన్ని రాష్ట్రాల్లో వారికికేటాయించిన నిధులు ఇప్పటికీ పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హం కాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులువారికి అందేలా చూడటంలో పాలకులు విఫలమవుతున్నారు. వాస్తవంగా చూస్తే 1970 లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక్ భీమ్‌రావును తొలి గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హైమండర్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు శ్రీకారంచుట్టారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటుకు నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా వందలాది కోట్లు అప్పటినుంచి ఖర్చుపెడుతూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కొంతవరకు భవనాలను నిర్మించారు. డాక్టర్లను, కిందిస్థాయి ఉద్యోగులను నియమించే ప్రయత్నాలుచేశారు. కానీవారిని గిరిజన ప్రాంతాలకు పంపడంలో విఫలమవుతున్నారు. గిరిజనులకు వైద్య సిబ్బందిని అందు బాటులో ఉంచలేకపోతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి గిరిజనులు తమ పాతనాటువైద్యం వైపే మొగ్గుచూపుతున్నారు. పసర్లతో, వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యం చెడ గొట్టుకుంటున్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా గిరిజనాభి వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్లప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిజానికి అందులో నాలుగోవంతు వారికిచేరినా ఈ పరిస్థితి దాపురించే అవకాశమేలేదు. రాజకీయాలకు అతీతంగా వారిఅభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగావైద్యం, విద్యవంటికనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

ఏడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

విషం ఒకసారి మాత్రమే పనిచేస్తుంది. చెడు గ్రంథం నిరంతరాయంగా ప్రజల మనసుల్ని కలుషితం చేస్తూంటుంది.



జాన్‌ముర్రే

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లుపట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికి మించి శ్రమ చేస్తున్నారు. ఈ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. తమ కోసం తల్లితండ్రులు పడుతున్న కష్టాలు, మరొకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఆ మధ్య కేంద్రహోం శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016 ఒక్క ఏడాదిలో 9వేల 474మంది విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలించారు. 2011 నుండి 2016వరకు 49వేల 229మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు.

దామెర్ల సాయిబాబ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలనే ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది. ఈ రాష్ట్రం, ఆరాష్ట్రం అని కాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల చేతకానితనానికి, అవినీతి, రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న వ్యాపారాల్లో గతంలో కోట్లు గడించి లక్ష్మీపుత్రులైన వారిలో దళారులు కొందరు కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు నేరుగా విద్యావ్యాపారంలో పాలుపంచుకుంటున్నారు. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధాలు లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. కానీ మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు నీతులు ఎన్ని వల్లిస్తున్నా, విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపుస్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది. ఇంకా దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ, డాడీ చదువులపై మోజు పెరగడంతో దానిని ఆసరాగా తీసుకొని అత్యంత లాభసాటి వ్యాపారంగా మార్చివేశారు. బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేక మరోదారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇంతకాలం గ్రామాలకు ఈప్రైవేట్ వ్యాపారం సోకకపోవడంతో పట్టణాలకు పంపించి, చదివించే ఆర్థికస్తోమత లేని మధ్యతరగతివారు సైతం తప్పని పరిస్థితుల్లోనే ప్రభుత్వ విద్యపై ఆధారపడుతున్నారు. గత ఒకటి రెండు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం విస్తరించింది. ఇంకా విస్తరిస్తున్నది. మరొకపక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆ కోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి వాచ్‌మెన్‌లుగానో, లేక రోజువారీ కూలీగానో ఏదో చిన్న జీవనోపాధి చూసుకొని, ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపు చేసుకొని ఫీజులు కడుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధిక శాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. ప్రాథమిక విద్య పరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత గందరగోళంగా తయారవుతున్నది. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ దశలోనే. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు పడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయల తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లుపట్టించుకోకుండా తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించి శ్రమ చేస్తున్నారు. ఈ

## ఒక్క మాట

చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. తమ కోసం తల్లితండ్రులు పడుతున్న కష్టాలు, మరొక పక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఆ మధ్య కేంద్రహోం శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016 ఒక్క ఏడాదిలో 9వేల 474మంది విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలించారు. 2011 నుండి 2016వరకు 49వేల 229 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేర గణాంకాల విభాగం ఇటీవల పార్లమెంట్‌కు నివేదించింది. పరీక్షలఒత్తిడి ప్రధాన కారణంతోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ప్రేమవ్యవహారాలు లాంటివి కూడా తోడౌతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు దేశ ప్రధాని నరేంద్ర మోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా తట్టుకొని బయటపడాలి అనే విషయాన్ని తెలియజేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా జయించా లనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానే కాదు ఎందరో మేధావులు విద్యార్థులను ఈ ఒత్తిడి నుండి బయట పడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయినా ఏమాత్రం తగ్గడంలేదు. పోటీ పెరిగేకొద్దీరెట్టింపు స్థాయిలో ఒత్తిడిపెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరొక పక్క ప్రభుత్వ కళాశాలలో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమోమరేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒకవ్యూహంప్రకారం దెబ్బతీస్తున్నారనే భావనకలిగేలా పరిస్థితి దర్శనం ఇస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్షా నిర్వహణ, పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థులు, తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వ రంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపుస్థాయిలో ప్రైవేట్‌రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాదిరూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పదినుంచి పదిహేను లక్షల రూపాయలకుపైగా వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక్క ఇంటర్‌స్థాయిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవై వేలకోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలను కొన్నిప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడఉండాలో కొన్నికార్పొరేట్ విద్యాసంస్థలు నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఏ సందర్భంలోనూ తమను ఏమీ చేయలేవనే ధీమాకొందరు ప్రైవేట్ యాజమానులకు పెరిగిపోయింది. నిర్దిష్ట మైన ఫీజులు వసూలు చేయాలని, చట్టవిరుద్ధంగా ఏ రూపంలో ఫీజులుపెంచి వసూలు చేస్తే చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలలో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు సరిపడ వెలుతురు, గాలి ఉండేలా నిబంధనలను రూపొందించారు. వీటిని పాటించేవారికి అనుమతులు ఇవ్వాలన్నారు. కానీ ఎన్నోజూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకుమించి కుక్కుతున్నారు. ఆటస్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలంకూడా లేని కళాశాలలు ఎన్నో ఉన్నాయి. ఇక మరుగు దొడ్లు, మంచినీరు సౌకర్యాలు అంతంత మాత్రమే. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోర స్థితికి చేరుకోవడం, చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించకతప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఈ చిరుదివ్వెలు అర్ధాంతరంగా ఆగిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.

# సిపిఎస్ పథకం ఎంతవరకు ప్రయోజనకరం!

సి.హెచ్.ప్రతాప్

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం) విశ్రాంత ఉద్యోగులకు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం చందాన అవుతోంది. విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ఆర్థికంగా తమ ఇతర కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా అమలు చేసే పెన్షన్ విధానంలో వారికి మరింత ప్రయోజనం చేకూర్చేవిధంగా సంస్కరణలు చేపట్టం అనేది మంచి చర్య. కానీ అందుకు భిన్నంగా ప్రశాంత జీవనాన్ని మరింత కల్లోలభరితం చేసే మార్పులు చేయడం అనేది అహేతుకం. 2004లో గత ఎన్‌డిఏ ప్రభుత్వం రెగ్యులర్ పెన్షన విధానం స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం ప్రవేశపెట్టినప్పుడు దేశంలో లక్షలాది విశ్రాంత, రెగ్యులర్ ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఉద్యోగ సంస్థలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలకు చీమైనా కుట్టినట్లు లేదు. ఉద్యోగుల పెన్షన్ డబ్బును షేర్లలో మదుపు పెట్టే ప్రక్రియను నిర్వహించేందుకు ప్రభుత్వం 2005లో ఒక రెగ్యులేటింగ్ ఆథారిటీని నియమించింది. కార్పొరేట్ సంస్థల షేర్ల విలువలను ప్రభావితం చేసే విధంగా ఈ ఆథారిటీ ఉద్యోగుల పెన్షన్ నిధులను ఈ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి తద్వారా వచ్చే లాభనష్టాలను లెక్కలు వేసి ఆ లాభనష్టాలను ఉద్యోగులపెన్షన్ అకౌంట్‌లోకి బదలీ చేస్తుంది. అందువలన ఉద్యోగుల పెన్షన్ ఖాతాలలోడబ్బు హెచ్చుతగ్గులకు గురవుతూ ఉంటుంది. ప్రశాంతంగా బతకాల్సిన జీవితాలలో ఇదేం టెన్షన్ అని లక్షలాది ఉద్యోగులు వాపోతున్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల తరహాలో ఉద్యోగుల పెన్షన్ సొమ్ము నుండి 8 శాతం స్టాక్ మార్కెట్‌లోకి మళ్లించి అక్కడ వచ్చే లాభనష్టాలను బట్టి ఉద్యోగుల పెన్షన్ నిధిలో మార్పులు చేయడం అనే విధానం విశ్రాంత ఉద్యోగులకు అప్రయోజనకారిగా ఉంది. జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకుని ఉద్యోగ విరమణ చేసిన అనంతరం వారి శ్రమకు ఫలితంగా శేషజీవితం గౌరవప్రదంగా బతికేందుకు నిర్దేశించిన పెన్షన్ సొమ్మును ఉద్యోగుల అభిప్రాయాలు, అనుమతులతో పనిలేకుండా స్టాక్‌మార్కెట్‌లో పెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదు. ఇది చాలక స్టాక్ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా ప్రభుత్వం పెట్టుబడులకు నష్టంవస్తే ఆ బాధ్యత ఈ విధానంతో ఏ మాత్రం సంబంధంలేని ఉద్యోగులే వహించాల్సి రావడం, సదరు స్కీములో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రైవేట్‌రంగం ఉద్యోగులను కూడా ఇరికించడం అనే ప్రభుత్వ విధానం పెట్టుబడిదారీ వ్యవస్థకు మద్దతు ఇచ్చేదిగా ఉంది. అన్నిరంగాలలో సంస్కరణలు తెచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ఉద్యోగుల సొమ్మును స్టాక్‌మార్కెట్‌లో మదుపు చేయడం ఎంతమాత్రం సమంజసంకాదు. ఉద్యోగులు తమ ఆర్జితంపై స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టుకుంటే అది వారి వ్యక్తిగత విషయం. కానీ ప్రభుత్వం ఇందులో తలదూర్చి వారి సొమ్ముతో ఆటలాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదు.

# ప్రజావాక్కు



## అపరిశుభ్రతకు నిలయం బెంగళూరు

భారతదేశంలోనే ప్రసిద్ధి పొందినటువంటి బెంగళూరు రైల్వే స్టేషన్, పట్టణం కూడా అపరిశుభ్రతకు మారుపేరుగా నిలుస్తుంది. భారతదేశంలోనే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు నిలయంగా, సిలికాన్ సిటీగాపేరుగాంచిన బెంగళూరు పట్టణం చెత్తాచెదారంతో దుమ్ముధూళితో నిండి ఉండి వివిధ ప్రదేశాల నుండి బెంగళూరుకి వచ్చేవారు అసౌకర్యానికి గురి అవుతూ ఉన్నారు. యేటా పర్యాటకుల ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న పాలకులు పరిశుభ్రత మీద దృష్టిపెట్టడం లేదు. అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా బెంగళూరు రైల్వే స్టేషన్ సమీపంలో చెత్తాచెదారం అస్తవ్యస్తంగా ఉంది. దసరా సెలవులు రావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి అనేక మంది ఉపాధ్యాయ, ఉద్యోగ కుటుంబాలు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా బెంగళూరు వైపు వస్తూంటారు. క్లీన్ సిటీగా పేరుగాంచిన బెంగళూరు రాష్ట్రం అపరిశుభ్రతకు నిలయంగా మారడంతో పర్యాటకులు చీదరించుకుంటున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరాల కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యంచేస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత మరింత తగ్గుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## మేడిపండు ప్రగల్భాలు!

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఎపి ఫస్ట్ అని ముఖ్యమంత్రి అంటున్నారు. అయితే సెప్టెంబరు మాసం ముగుస్తున్నా, దాదాపు15వేల చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఇవ్వవలసిన 785 కోట్ల రూపాయల ప్రోత్సాహం ఈరోజు వరకు విడుదల చేయలేదు. ప్రోత్సాహకం కోసం పరిశ్రమల వారు ఎదురుచూస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. మరి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి అర్థమేమిటో. అయిన దానికికానిదానికి నిత్యం మీడియా ముందుకు వస్తున్న సలహాదారులైనా వివరణ ఇస్తే బాగుంటుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఎలక్ట్రికల్ బస్సులతో ఎంతో మేలు

ప్రజారవాణా రంగంలో ఎపిఎస్‌ఆర్టీసీ నూతన శకానికి నాంది పలికింది. అలిపిరి బస్సు డిపో కేంద్రంగా తిరుమల, తిరుపతి మధ్య తొలిసారిగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బస్సులు వినియోగంలోపర్యావరణానికి ఎంతో మేలు జరగనుంది. పర్యావరణాన్ని దెబ్బతీసే హానికరమైన కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. శబ్ద, వాయుకాలుష్యం తగ్గుతుంది. ఆర్టీసీకి డీజిల్ భారంతగ్గనుంది. ఈబస్సు నడపడానికి కిలోమీటర్‌కు కేవలం రూ.8 ఖర్చు మాత్రమే కావడం ఆర్టీసీకి కూడా ఎంతో లాభదాయకం. ప్రయాణికులకు కూడాశబ్దంలేని ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేసే అవకాశం లభించింది. ఎలక్ట్రిక్ వాహనాలకు ఆశాజనకమైన భవిష్యత్తు ఉంది. రానున్న రోజుల్లో ఆర్టీసీ మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడపడానికి ముందుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## దురాశ దుఃఖానికి చేటు

సభలు, సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజల దృష్టితమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. వీరిరువురు కలిసి కె.సి.ఆర్‌పై నిప్పులు చెరుగుతున్నారు. టి.ఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ ఇంకా మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు. కె.సి.ఆర్‌ను గద్దెదించాలనే ఏకైకలక్ష్యంతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎత్తుగడలు వేస్తున్నారు. కెసిఆర్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పదవులు, అధికారం కోసం దిగజారిపోతున్నారు. రానున్న ఎన్నికలలో ఈ పార్టీల వారికి ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పకమానరు.

-మిథునం, హైదరాబాద్

## ధూమపానానికి దూరంగా ఉండాలి

భూమిలో పండే పొగాకు భూమిని కలుషితం చేయడంతోపాటు ప్రజలఆరోగ్యాన్ని కూడాదెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తుల వినియోగమేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరేట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వృద్ధులు సుదీర్ఘ అనుభవాలకు ఆనవాళ్లు



సుంకవల్లి సత్తిరాజు

బుడిబుడి నడకల ప్రాయం దాటి, వడివడి అడుగులు వేసి అక్షరాల బాటపట్టిన బాల్యంలో అమాయకత్వం ఉట్టిపడుతుంది. ఆటపాటలతో అలరించే బాల్యం కొన్నేళ్లు కొనసాగి, అదృశ్యమై యవ్వన దశ ప్రాప్తిస్తుంది. యవ్వనం మానసిక భావోద్వేగాలతో కూడుకున్న అత్యంత విలువైన దశ. ఉన్నత విద్యలు, ఉపాధి కోసం పోరాటాలు, ప్రేమలు, పెళ్లిళ్లు, ఆతర్వాత పిల్లలతో యవ్వన దశ ముగుస్తుంది. పిల్లలను పెంచి విద్యాబుద్ధులు నేర్పి, వారికి పెళ్లిళ్లు చేసి, కుటుంబ బాధ్యలతో జుట్టు నెరసి మధ్య వయస్కులుగా మారి అనేక కష్టనష్టాల కోర్చి, అన్ని బాధ్యతలు నెరవేర్చి, విశ్రాంతి తీసుకునే తరుణం ఆసన్నమవుతుంది. అదే 'వృద్ధాప్యం'. అదే జీవిత చరమాంకం. సాఫీగా, ప్రశాంతంగా సాగవలసిన వృద్ధాప్యం కూడా నేడు అనేక అలజడులకు, ఆటుపోట్లకు గురవుతున్న నేపథ్యాన్ని విశ్లేషించాలి. కుటుంబంలో విలువలు క్షీణించడం, సంబంధాలు విచ్ఛిన్నం కావడం, మానవత్వం లోపించడం వంటి ఆధునిక నాగరికతా విశృంఖల ప్రవాహంలో వృద్ధులను గౌరవించే వ్యవస్థ ఛిద్రమైపోతున్నది. ప్రేమానురాగాలు పెంపకాలతో, పంపకాలతో అంతరించిపోతున్నాయి. బంధాలమధ్య అనేక అవరోధాలు ఏర్పడుతున్నాయి. అనారోగ్యంతో ఒకవైపు, ఆర్థిక సమస్యలతో మరోవైపు, ఎవరూ పట్టించుకునే వారు లేక దిక్కూమొక్కూ లేని పరిస్థితుల మధ్య వృద్ధాప్యం ఒకశాపంగా పరిణమిస్తున్నది. అన్నీ తామై ఆలనా పాలనా చూసి, విద్యాబుద్ధులు నేర్పి, ప్రయోజకులను చేసి, తమ కాలిలో ముల్లు దిగితే, తమకంట్లో దూలం దిగబడినట్లు కన్నీరు కార్చిన కళ్లల్లో కఠిన, కర్కశ హృదయాల నిర్దాక్షిణ్యం వలన వృద్ధాప్యంలో రక్తధారలు ప్రవహిస్తున్నాయి. ఎంతో మంది అవసానదశలో అగచాట్లు పడుతున్నారు. స్వేదం చిందించిన శరీరం ఛిద్రమైపోతున్నది. భద్రత కల్పించిన చేతులు భగవంతుడిని వేడుకుంటున్నాయి. ఆపన్నహస్తాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఎవరో వస్తారని, ఏదోఉద్ధరిస్తారని ఎదురు చూసిన కళ్లు కాయలు కాస్తున్నాయి. అవసాన దశలో ఆప్యాయతలు కరవై, అంతిమ ఘడియల కోసం ఎదురుచూస్తున్న వారెందరో చివరికి అనాథలుగా బతుకు చాలిస్తున్నారు. దహన సంస్కారాలు చేసేవారు లేక కుళ్లిన శవాలై ఎక్కడో తేలియాడుతున్నాయి. గతకాలంలో చేసిన త్యాగాలు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. కేవలం జ్ఞాపకంగా మిగిలి బాధిస్తున్నాయి. బరువెక్కిన హృదయాల్నీ మౌనంగా రోదిస్తున్నాయి. బతుకంతా త్యాగాలు చేసి, అవసాన దశలో అగచాట్లు పడుతున్న వారెందరో మానసిక క్షోభతో మరణిస్తున్నారు. ఏమిటీ దురవస్థ? ఎందుకీ వివక్ష? చిందించిన చెమటకు, శ్రమించిన కాయానికి, ప్రేమను పంచిన హృదయాలకు ఎందుకీ శిక్ష? వృద్ధాప్యం ఎందుకిలా విషమ సమస్యగా మారింది. ఏమిటీ కర్మ? ఎవరు చేసిన పాపానికి ఎందుకీ శిక్ష? ఎందుకు వార్ధక్యం విలపిస్తున్నది? ఎందుకు వృద్ధాప్యం అనాథ శరణాలయాల చుట్టూ పరిభ్రమిస్తున్నది? నిజాయితీ, నిలకడ, విలువలు, వివేకం లోపించిన సమాజంలో జరుగుతున్న ఈ దుర్మార్గపు సంస్కృతికి అంతం లేదా?



అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

వయసుడిగిన దశలో అనాథలుగా, రోడ్లపైకి విసిరి వేయబడుతున్న వారెందో నిత్యం మనకు తారసపడుతున్నారు. వెలుగు నింపిన జీవితాలు ఎందుకిలా చీకటి పాలవుతున్నాయి? భిక్షాటన చేస్తూ, జీవించవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? వార్ధక్య దశలో అనాథలుగా బతుకీడ్చడంలో కుటుంబాల పాత్ర ఎంత? సమాజం పాత్ర ఎంత? ఇంటా బయటా అన్యాయంగా బలైనవారు స్థాయి అనే పేరుతో ఈ సమాజం చేత తిరస్కరింపబడి, దూరంగా ఆవలికి గెంటి వేయబడుతున్న వారి విలాపం ఎవరికి శాపంలా మారుతున్నది? దీనికి శిక్షఏమిటి? ఎన్నో కారణాలు జీవిత అవసాన దశను అస్తవ్యస్తంచేస్తున్నాయి. ఉన్నత చదువుల పేరుతోనో, ఉద్యోగాల పేరుతోనో, వేరు కాపురాల పేరుతోనో కని పెంచిన పిల్లలు అవసానదశలో తల్లిదండ్రులను దూరం పెట్టడం, వృద్ధాశ్రమాల్లో చేర్పించడం జరుగుతున్నది. మరికొంత మంది తమ స్థాయికి తగరన్నట్టుగా వృద్ధాప్యమని చూడకుండా నిర్దాక్షిణ్యంగా వదిలేయడం అమానుషత్వానికి పరాకాష్ఠ. వృద్ధాప్యం అంటే శాపం కారాదు. వృద్ధాప్యమంటే సుదీర్ఘ జీవితకాల అనుభవాల సారాంశం. తాతలు, తండ్రులు, కొడుకులు, కూతుళ్ల మనవలు, మనవరాళ్లు, ఇలా తమ జీవితాన్నే కాకుండా కడదాకా బతికుంటే నాలుగైదు తరాల జీవిత అనుభవాలను స్పృశించగలరు. తరాల మధ్య అంతరాలను, ఆ తరాల అంతరంగాన్ని మదించి, జీవిత సారాంశాన్ని ఒడిసిపట్టి రాబోవు తరాలకు తమ అనుభవాలను అందించే నిజమైనకుటుంబ వారసత్వ సంపదకు నిదర్శనం 'వృద్ధతరం'. అలాంటి వృద్ధతరం పలు కారణాలవలన అనేక అవమానాలకు గురి కావలసివస్తున్నది. ధనిక, పేద, అనే తారతమ్యం లేదు. కులం, మతం అనే బేధంలేదు. అందరిదీ ఒకటే ఆవేదన. అదే వృద్ధాప్యం కలిగించిన వైపరీత్యం. కోట్లు గడించినా అవసాన దశలో ఆదరించేవారు కరవై, అనారోగ్యంతో అవయవాలు చెడి, మంచంపై నరకయాతన పడుతూ, కనికరించమని చావును బతిమాలాడుతూ, కన్నీరు మున్నీరై విలపిస్తూ, అందరూ ఉన్నా అనాథల్లా జీవశ్చవాల్లా బతుకీడుస్తున్న వృద్ధుల కష్టాలు వర్ణింపనలవికాదు. వయోభారం వలన సంభవిస్తున్న అనారోగ్య కారణాలతో చికిత్సకు నోచుకోక మరణిస్తున్న వారు కొందరైతే, కనిపెంచిన వారిమమకారానికి నోచుకోక, ఈసడింపులకు, నిర్లక్ష్యానికి, అమానుషత్వానికి ఆవేదనతో ఆగిపోతున్న గుండెలెన్నో! వృద్ధుల మనోగతం అవగతం చేసుకోలేకపోతున్నాం. కొన్నాళ్లకు మనదీ అదే గతి అని అవగాహన చేసుకోలేక, వ్యక్తిత్వం, సంస్కారం నశించి, మానవత్వం కోల్పోయి, మానసికంగా పతనమై వృద్ధుల ఆవేదనకు, మానసిక క్షోభకు కారణం కావడం అత్యంత హేయం. మానసికంగా కుమిలిపోతూ, నిరాశానిస్పృహలతో, శూన్యంలోకి చూస్తూ అంతిమ క్షణాలను అతి దుర్భరంగా గడుపుతూ అనాథలుగా మరణిస్తున్న వృద్ధుల జీవిత కథలను లోతుగా విశ్లేషణ చేయాలి. వృద్ధులకు ఎదురవుతున్న పరిస్థితులను ఎలా అధిగమించాలి? వృద్ధులను ఎలా సంరక్షించాలి అనే ఆలోచన చేయాలి. ఇలాంటి ఆలోచనల నుండి ఉద్భవించినదే 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం'. వృద్ధుల సంక్షేమంకోసం, వారు ఎదుర్కొంటున్న సాధకబాధకాల గురించి ఐక్యరాజ్యసమితి అనేక తీర్మానాలు ఆమోదించి ప్రపంచ దేశాలకు పంపించింది. వృద్ధులకు సంబంధించిన అంతర్జాతీయ సమావేశం 1984లో ఆస్ట్రియా రాజధాని వియన్నాలో జరిగింది. తర్వాత జరిగిన అనేక సమావేశాల అనంతరం వృద్ధులను గౌరవించాలనే సదుద్దేశ్యంతో ప్రతీయేటాఅక్టోబర్ 1వ తేదీన 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం' జరుపుతున్నారు. అంతర్జాతీయ సమాజం వృద్ధులసంరక్షణ కోసం విశేషకృషి చేయాలి. ప్రభుత్వాలు వృద్ధులకు అన్నివిధాలా అండగా నిలవాలి. ప్రభుత్వాలే వృద్ధాశ్రమాలను నిర్మించి, అనాథలుగా మారి విలపిస్తున్న వృద్ధులకు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కల్పించాలి.

01-10Pg5exHMNWJQE:Layout 1 10/1/22 12:44 AM Page 1



# సిడిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌చౌహాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** రక్షణరంగంలో అత్యున్నత పదవి సిడిఎస్ కొత్త అధిపతిగా లెఫ్టినెంట్‌జనరల్ అనిల్‌చౌహాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తొలిసిడిఎస్‌గా బాధ్యతలుచేపట్టిన బిపిన్‌రావత్ అకాలమరణం తర్వాత తొమ్మిదినెలలుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టును జనరల్‌చౌహాన్‌తో భర్తీచేసారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత త్రీస్టార్ లెఫ్టినెంట్‌జనరల్ ర్యాంకు అధికారి ఒకరు ఫోర్‌స్టార్ జనరల్ ర్యాంకు



పోస్టులో బాధ్యతలు స్వీకరించడం ఇదే ప్రథమం. జాతీయ యుద్ధవీరుల స్మారకం వద్ద జనరల్ చౌహాన్ నివాళులర్పించారు. సౌత్‌బ్లాక్‌లాన్స్‌లో గౌరవ వందనం స్వీకరించిన తర్వాత బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఆయన కార్యాలయంలోనే కలిసారు. జనరల్‌చౌహాన్ తన బాధ్యతలతోపాటే సాయుధదళాలపునర్‌వ్యవస్థీకరణ బాధ్యతలు పర్యవేక్షిస్తారు. 11 గోర్ఖారైఫిల్స్‌లో 1981లో మొదటిసారి సర్వీసులో చేరిన చౌహాన్ మిలిటరీ కార్యకలాపాల డైరెక్టర్ జనరల్‌గా కూడా వ్యవహరించారు. జనరల్‌చౌహాన్ తూర్పుకమాండ్ విభాగానికి కమాండింగ్ ఇన్‌ఛీఫ్ గా కూడా వ్యవహరించారు. 2021 మే 31వ తేదీ పదవీ విరమణచేసేంతవరకూ అదే పదవిలోకొనసాగారు. సర్వీస్‌చీఫ్‌తో సమానంగా సిడిఎస్ ఫోర్‌స్టార్ ర్యాంకు పోస్టు. త్రివిధ దళాధిపతులకున్న ప్రమాణాలే ఆయనకు వర్తిస్తాయి. సిడిఎస్ మిలిటరీ వ్యవహారాల విభాగం పర్యవేక్షిస్తారు. ఆ తర్వాత రక్షణరంగ కార్యదర్శిగా కూడా ఉంటారు. రక్షణ మంత్రికి ప్రిన్సిపల్ మిలిటరీ సలహాదారుగా ఉంటారు. సిఒఎస్‌సికి శాశ్వత ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.



# అంబులెన్స్ వెళ్లడం కోసం ఆగిపోయిన ప్రధాని కాన్వాయ్

**అహ్మదాబాద్, సెప్టెంబరు 30:** త్వరలో గుజరాత్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో పలు ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన బిజెపి సర్కార్ పూర్తిచేసి ప్రారంభోత్సవాలు నిర్వహిస్తోంది. అంబులెన్స్‌కు దారి ఇవ్వడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ తన కాన్వాయ్‌ను కొద్దిసేపు నిలిపివేశారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి గాంధీనగర్‌కు మోడీ వెళుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వీడియోను గుజరాత్ బిజెపి మీడియా విభాగం ట్విటర్‌లో షేర్ చేసింది. అహ్మదాబాద్, గాంధీనగర్ మార్గంలో ప్రధాని కాన్వాయ్‌లోని ఎస్‌యువిలు నెమ్మదిగా ఎడమవైపునకు వెళ్లి అంబులెన్స్‌కు దారి ఇస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రధాని మోడీ గురువారం నుంచి గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని దూరదర్శన్ కేంద్రం వద్ద నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని పాల్గొని గాంధీనగర్‌లో రాజ్‌భవన్‌కు తిరిగి వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. అహ్మదాబాద్ నుంచి గాంధీనగర్‌కు వెళుతున్న సమయంలో అంబులెన్స్‌కు దారి ఇవ్వడానికి ప్రధాని నరేంద్రమోడీ కాన్వాయ్ నిలిచిపోయింది అని గుజరాత్ బిజెపి ఓ ప్రకటన విడుదల చేసింది. రెండో రోజు శుక్రవారం ప్రధాని గుజరాత్‌లో పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్ట్ తొలి దశతో పాటు గాంధీనగర్, ముంబయి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు పచ్చజెండా ఊపారు. ఈ రోజు సాయంత్రం బనస్కాంత జిల్లాలో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. అలాగే, అక్కడ ప్రముఖ అంబాజీ ఆలయంలో హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గాంధీనగర్, ముంబయి మధ్య వందేభారత్ హైస్పీడ్ రైలు ప్రారంభించిన అనంతరం కాసేపు అందులో ప్రధాని ప్రయాణించారు. రైలులో ఏర్పాట్లను పరిశీలించారు. ఇక ఈ రైలు అక్టోబరు 1 నుండి అందుబాటులోకి రానుంది. ఆదివారం మినహా వారంలో ఆరు రోజులు నడవనుంది. ఈ మార్గంలో టికెట్ కనిష్ట ధర రూ.1385, గరిష్ట ధర రూ.2505గా ఉంది. కాగా దేశంలో ఇది మూడో వందే భారత్ రైలు. 2019లో తొలి వందే భారత్ రైలు దేశంలో అందుబాటులోకి వచ్చింది. న్యూఢిల్లీ, వారణాసి మార్గంలో హైస్పీడ్ రైలు ప్రారంభించగా.. న్యూఢిల్లీ, శ్రీ మాతా వైష్ణోదేవి మార్గంలో రెండో రైలును ప్రవేశపెట్టారు.

# రవాణా సౌకర్యాలు పరిమితం కావచ్చు, వెంటనే బయల్దేరాలి

### రష్యాలోని అమెరికన్లను వచ్చేయమంటూ ప్రకటించిన అమెరికన్ ఎంబసి

**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** ఉక్రెయిన్‌పై దాడులను తీవ్రతరం చేసేందుకు మూడు లక్షల మందితో పాక్షిక సైనిక సమీకరణకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మాస్కోలోని అమెరికా రాయబార కార్యాలయం రష్యాలో నివసిస్తోన్న అమెరికన్లను వెంటనే దేశం విడిచి వెళ్లాలంటూ అమెరికా హెచ్చరించింది. రష్యా విషయంలో అనేక అంశాలు ఇప్పటికే సవాలుగా మారాయని తాజాగా పేర్కొంది. రష్యా నుంచి బయటకు వెళ్లనీయకుండా అడ్డుకుని సైనిక సేవల కోసం నిర్బంధించవచ్చు. ఈ నేపథ్యంలో ఇక్కడ నివసిస్తున్న పర్యటిస్తున్న అమెరికన్లను వెంటనే బయల్దేరాలి. రవాణా సౌకర్యాలు పరిమితంగా మారే అవకాశం ఉంది అని అమెరికన్ ఎంబసీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇదిలా ఉండగా పుతిన్ జారీ చేసిన సైనిక సమీకరణ ఉత్తర్వులతో స్థానిక కుటుంబాలు కలవరం చెందుతున్నాయి. దీన్ని తప్పించుకునేందుకు భారీ సంఖ్యలో ప్రజలు దేశం విడిచి వెళ్లేందుకు యత్నిస్తున్నారు. దీంతో రష్యా నుంచి వెళ్లే విమానాలు ప్రయాణికులతో నిండిపోతున్నాయి. జార్జియా, ఫిన్లాండ్‌తో పాటు వీసా అవసరంలేని ఆర్మేనియా, వంటి దేశాలకు క్యూ కడుతున్నారు.



# కాబూల్‌లోని ఓ విద్యా కేంద్రం వద్ద ఆత్మాహుతి దాడి

## 23 మంది మృతి, 100మందికి గాయాలు

**కాబూల్, సెప్టెంబరు 30:** అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లో శుక్రవారం ఓ విద్యా కేంద్రం వద్ద ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో 23 మంది చనిపోగా, 100 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఓవైపు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతుండగా ఈ పేలుడు ఘటన జరిగింది. కాబూల్‌కు సమీపంలో మైనార్టీ కమ్యూనిటీకి చెందిన హజారా ప్రజలు అధికంగా ఉండే దశ్త్ ఇ బార్చి ప్రాంతంలో ఈ దాడి జరిగింది. కాజ్ హయ్యర్ ఎడ్యుకేషనల్ సెంటర్ వద్ద ఈ దాడి జరిగింది. ఆ విద్యాకేంద్రంలో యువకులు, యువతులైన విద్యార్థులు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షల కోసం సిద్ధమవుతుండగా ఈ దాడి జరిగింది. ఈ దాడిని ఆ దేశ హోంశాఖ తీవ్రంగా ఖండించింది. అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా బలగాలు వెళ్లిపోయిన తర్వాత అక్కడి తాలిబన్లు అధికారం చేపట్టారు. అప్పటి నుంచి ఆ దేశంలో షియా వర్గానికి చెందిన హజారా కమ్యూనిటీ ప్రజలపై దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల వెనుక ఐసిస్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఓవైపు తాలిబన్ల ప్రభుత్వం బాలికలు, యువతుల విద్యపై పలు ఆంక్షలు విధించగా, మరోవైపు ఇతర ఉగ్రసంస్థలు సున్నీయేతర మైనార్టీ ముస్లింలపై దాడులు జరుపుతున్నాయి. తాలిబన్లతోపాటు దాడులు జరుపుతున్న ఇతర ఉగ్ర సంస్థలకు చెందినవారు సున్నీలు అన్నది గమనార్హం.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3938, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,87,307

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3938 కేసులు నమోదయ్యాయి. 9 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,87,307కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,19,095 మంది కోలుకోగా 39,583 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,629కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.73 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,20,954కి చేరగా, 79,69,340 మంది వరకు కోలుకున్నారు.





# ఉక్రెయిన్‌కు చెందిన 4 ప్రాంతాలు రష్యాలో విలీనం

### 15 శాతం భూభాగాన్ని కలిపేసుకున్న రష్యా

**మాస్కో, సెప్టెంబరు30:** ఉక్రెయిన్ నుంచి నాలుగు ప్రాంతాలను విలీనం చేసుకునేందుకు రష్యా వేసిన పథకం ఫలించింది. ఎనిమిదేళ్ల క్రితం క్రిమియాను ఆక్రమించిన తరహాలోనే ఉక్రెయిన్‌కు చెందిన 4 కీలక ప్రాంతాలను రష్యా కలిపేసుకున్నది. జపోరిజియా, ఖేర్సన్, లుహాన్స్క్, డొనెట్స్క్ ప్రాంతాలను తమ దేశంలో విలీనం చేస్తున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ 4 ప్రాంతాలు స్వతంత్ర ప్రాంతాలని పుతిన్ పేర్కొన్నారు. దీంతో, ఉక్రెయిన్‌లోని 15 శాతం భూభాగాన్ని రష్యా కలిపేసుకున్నట్లైంది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు దేనికైనా సిద్ధమని పుతిన్ స్పష్టం చేశారు. అయితే, పుతిన్ ప్రకటనను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తోసిపుచ్చారు.

# ఇరాన్ చమురు కొనుగోళ్లపై అమెరికా సీరియస్

## భారత్ కంపెనీపై మొదటిసారి యుఎస్ ట్రెజరీ ఆంక్షలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** అమెరికా ఆర్థిక శాఖ మొట్టమొదటిసారి భారత్‌కంపెనీపై ఆంక్షలు ప్రకటించింది. ఇరాన్‌నుంచి రహస్యంగా చమురు కొనుగోలుచేసిందని, ముంబయి కేంద్రంగా ఉన్న పెట్రోకెమికల్ కంపెనీ ఇరాన్‌చమురుకొనుగోలుచేసి చైనాకు పంపించిందని అమెరికా ఆరోపిస్తోంది. ముంబయిలోని కంపెనీ తిబాలాజీ ఈ కొనుగోళ్లు జరిపిందని, మొట్టమొదటి భారతీయ కంపెనీ అమెరికా ఆంక్షలకు లోను కావడం ఇదే మొదటిసారి అని భారత్ చెపుతోంది. అయితే భారత్ అమెరికా ఏకపక్షంగా ప్రకటించిన ఆంక్షలను తిరస్కరించింది. మోడీ ప్రభుత్వం ఇందుకుగాను 2019నుంచి ఇరాన్‌నుంచి చమురు దిగుమతులను నిలిపివేసింది. ఈ మొత్తం భారత్ అవసరాల్లో 11శాతంగా ఉంది. ఆంక్షలను ఎదుర్కొనకుండా ఉండేందుకు భారత్ ఇరాన్‌చమురును నిలిపివేసింది. అమెరికా ఆర్థికశాఖపరిధిలోని విదేశీ ఆస్తుల నియంత్రణ విభాగం ఇందుకు సంబంధించి ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ కంపెనీలపై ఆంక్షలువిధిసస్తున్నట్లుప్రకటించింది. ఈ కంపెనీలు వందల మిలియన్ల డాలర్ల విక్రయానికి అక్రమదారుల్లో పాలుపంచుకున్నాయని, ఇరాన్ పెట్రోకెమిల్ ఉత్పత్తులను ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలకు విక్రయించి డాలర్లరూపంలో కరెన్సీని సేకరించినట్లు ఆరోపించింది. తాజా ఆంక్షలన్నీ కూడా యుఎఇ,



హాంకాంగ్, భారత్‌లలో ఉన్న అనేక ఇరాన్ బ్రోకింగ్‌కంపెనీలు, ఇతర అనుబంధ కంపెనీలపై చర్యలు తీసుకోడానికే విధించినట్లు తెలుస్తోంది. ఇరాన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను ఇతర దేశాలకు పంపించేందుకుగానుఈ దేశాలు వెసులుబాటు కల్పించాయని భారత్‌ను కూడా అమెరికా అనుమానించింది. కొన్ని మిలియన్ డాలర్ల విలువైన ట్రిలియన్స్ బ్రోకరేజి పెట్రోకెమికల్ ఉత్పత్తులను కొనుగోలుచేసింద,ఇ, మెథనాల్ బేస్ ఆయిల్ వంటివి కొనుగోలుచేసి చైనాకు పంపించాయని అమెరికా అనుమానించింది. ఈ కంపెనీలకు అమెరికాలో ఉన్న ఆస్తులన్నింటినీ స్తంభింపచేస్తామని ఆర్తికశాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఇరాన్ కొనుగోళ్లు, ఎగుమతులకు సంబంధించి డీల్‌చేసే వ్యక్తులపై చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. అమెరికా కథనం ప్రకారం ట్రిలయన్స్ అనే పెట్రోకెమికల్‌బ్రోకరేజి సంస్థ ఇరాన్‌లోని కెమికల్ ఇండస్ట్రీస్ ఇన్వెస్ట్‌మెంట్‌కంపెనీ, మిడిల్‌ఈస్ట్ కిమియా పార్స్ కో కంపెనీలనుంచి చమురు కొనుగోళ్లుచేసి వాటిని భారత్‌కు ఎగుమతిచేసిందని ఆరోపించింది. అయితే ఇందుకు సంబంధించి భారత విదేశాంగశాఖ కానీ, తిబాలజీ పెట్రోకెమికల్స్ కానీ ఎలాంటిప్రకటనచేయలేదు. భారత విదేశాంగమంత్రి జైశంకర్ తన అమెరికా పర్యటనను ముగించుకున్న తర్వాతనే అమెరికా ఈ నిర్ణయం ప్రకటించడం ఆవ్చర్యానికి గురిచేసింది.

ఇరాన్ అణు ఒప్పందాలకు సంబంధించి జెసిపిఒఎ ఒప్పందానికి అనుగుణంగా మళ్లీ వచ్చిచేరితే ఆంక్షలు తొలగి స్తామని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

# 62.25 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

## 65.47 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 30:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. కొత్తకేసులు కొంతమేర తగ్గినప్పటికీ పూర్తిస్థాయిలో వ్యాప్తిని కట్టడిచేయలేదు. ప్రపంచవ్యాప్తంగా 62.25 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 65.47 లక్షలమంది చనిపోయారు. మరో 39,676 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.20 లక్షలమంది చనిపోయారు. మరో 9324మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 22.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.63కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 8174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.12 కోట్లకుపైగానమోదుకాగా మరో 36.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.97 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.80 లక్షలమంది వైరస్‌తో బాధపడుతున్నారు. మరో 10,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.41 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.29 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,630 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉంటే 4,01,460 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



# మనది పేద ప్రజలున్న ధనిక దేశం

## సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి గడ్కరీ

**నాగ్‌పూర్, సెప్టెంబరు 30:** ప్రపంచంలో భారతదేశం అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ధనిక దేశంగా నిలిచినప్పటికీ ప్రజలు మాత్రం పేదలుగానే ఉన్నారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వారంతా ఆకలి, నిరుద్యోగం, కులతత్వం, అంటరానితనం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు. నాగ్‌పూర్‌లో గడ్కరీ భారత్ వికాస్ పరిషత్ అనే సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు. దేశంలో ధనిక, పేదల మధ్య అంతరం పెరుగుతోందని దీనికి అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే. పేద జనాభా ఉన్న ధనిక దేశం. మనదేశం సంపన్నదేశమే, కానీ ప్రజలు ఆకలి, నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం, కులతత్వం, అంటరానితనం వంటి అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ఇది సమాజ పురోగమనానికి మంచిదికాదు అన్నారు. భారత సమాజంలో సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో రెండు వర్గాల మధ్య అంతరం పెరిగిపోయిందన్న గడ్కరీ సామాజిక అసమానతల్లాగే ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు విద్య, ఆరోగ్యం, సేవా రంగాల్లో కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలోని సామాజికంగానూ, విద్య, ఆరోగ్య రంగాల్లో వెనుకబడిన 124 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ఐక్యంగా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలు అభివృద్ధికి తార్కాణాలుగా నిలుస్తుండగా గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాలు, అవకాశాలు తగినంతగా లేకపోవడంతో అక్కడి జనం భారీగా నగరాలకు వలస వెళుతున్నారన్నారు.

# రెండు రోజుల్లో 15 వజ్రాలు లభ్యం

### రూ.కోటి ధర పలికే డైమండ్స్

**పన్నా, సెప్టెంబరు30:** మధ్యప్రదేశ్‌లోని బుందేల్ ఖండ్ ప్రాంతం పన్నాలో 15 వజ్రాలు దొరికాయి. రెండురోజుల వ్యవధిలోనే అక్కడి కూలీలు, స్థానికులకు ఈ వజ్రాలు దొరికాయని గనులశాఖ అధికారులు తెలిపారు. ఇవన్నీ వేర్వేరు గనుల్లో దొరికాయని తెలిపారు. వీటి మొత్తం బరువు 35.86 క్యారెట్లు. వీటిని వేలంలో అమ్మితే దాదాపు రూ.కోటి వరకూ రావొచ్చని అంచనా. ప్రకాశ్ మజుందార్ అనే కూలీకి 3.64 క్యారెట్ల వజ్రం దొరికింది.



కృష్ణకల్యాణ్‌పూర్ పాటి గనుల్లో కల్లు సోంకార్‌కు 6.81 క్యారెట్ల వజ్రం, రాజేశ్‌జెన్‌కు 2.28 క్యారెట్లు, రాహుల్ అగర్వాల్‌కు 4.35 క్యారెట్లు, రాజాబాయ్ రైక్వార్‌కు 1.77 క్యారెట్ల వజ్రాలు దొరికాయని అధికారులు తెలిపారు.

గురువారం కృష్ణకల్యాణ్‌పూర్‌పాటిలోని గనుల నుంచి పలు బరువులు కలిగిన 10 వజ్రాలను అక్కడి స్థానికులు వెలికితీశారు. 2.46 క్యారెట్ల బరువున్న ఆరు వజ్రాలు డుక్‌మన్ అహిర్వాల్ అనే వ్యక్తికి దొరికాయి. అశోక్ ఖరేకు 6.37 క్యారెట్ల బరువున్న రెండు వజ్రాలు దొరికాయి. జగన్‌జాడియాకు 4.74 క్యారెట్లు, లఖన్‌కేవత్‌కు 3.47 క్యారెట్ల వజ్రాలు లభించాయి. ఈ వజ్రాలను డైమండ్ కార్యాలయంలో డిపాజిట్ చేశారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## కల్పవృక్షంపై కలియుగ వైకుంఠవాసుడు

**తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉభయదేవేరులతో కలసి చేతిలో బంగారు చర్నాకోలు...మరోచేతిలో దండం ధరించి రాజమన్నార్ అలంకారంలో శ్రీమలయప్పస్వామి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. కలియుగవైకుంఠం తిరుమలలో కన్నులపండువగా ఏడుకొండల దేవునికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు శుక్రవారం ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయంనుంచి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని కల్పవృక్షవాహనంపై అర్చకులు అధిరోహింపజేసి, కర్పూరహారతులిచ్చారు. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. భూలోకంలో వృక్షాలు తాము కాసిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అంతటి ప్రత్యేకత వున్న కల్పవృక్షవాహనాన్ని అధిరోహించి తిరుమాఢవీధుల్లో వైకుంఠవాసుడు కరుణించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## గరుడసేవకు చేరిన చెన్నై గొడుగులు

### తొమ్మిది గొడుగులు అందించిన హిందూ ధర్మార్థసమితి

**తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** సాంప్రదాయాన్ని పాటిస్తూ తమిళనాడు చెన్నైలోని హిందూధర్మార్థసమితి నిర్వాహకులు ఏడుకొండల వేంకటేశ్వరునికి గరుడసేవకు అలంకరించేందుకు తొమ్మిదిగొడుగులు ఊరేగింపుగా తీసుకువచ్చి తిరుమల ఆలయానికి అందించారు. కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడు కొండల శ్రీవేంక టేశ్వరునికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజు శనివారం రాత్రి గరుడవాహనసేవకు అలంకరించే నూతన గొడుగులు చెన్నై హిందూ ధర్మార్థ సమితి ట్రస్టీ ఆర్‌ఆర్ గోపాల్‌జీ ,సమితి వ్యవస్థాపకుడు వేదాంతం, భక్త బృందంతో కలసి ఈనెల 25న గొడుగులు ఊరే



గింపుగా బయలుదేరారు. ఈ గొడుగులతో కాలినడకన శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకునే ముందు తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారిని దర్శించుకుని ఆలయానికి 2గొడుగులు సమర్పించారు. గత 17 సంవత్సరాలుగా వెంకన్నపై భక్తివిశ్వాసాలతో ఈ గొడుగులు సమర్పిస్తున్నామని గోపాల్‌జీ తెలిపారు.

శుక్రవారం ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠం వద్దకు చేరుకున్న చెన్నై గొడుగులకు టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ ,పూజలు చేసి స్వీకరించారు. బేడిఆంజనేయస్వామి ఆలయంవద్దనుంచి ఈ గొడుగులను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి, ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. అనంతరం ఆలయమాఢవీధుల్లో ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రి జరిగే గరుడసేవలో ఈ గొడుగులు అలంకరిస్తారు.



## గోవిందుని గరుడసేవకు గోదాదేవి మాలలు

**తిరుమల,సెప్టెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియభక్తురాలు...తమిళనాడు విల్లిపుత్తూరులో కొలువైన గోదాదేవి స్వయంగా ధరించిన పూలమాలలను తిరుమలేశుని గరుడసేవలో అలంకరిస్తారు. ఈ ఆనవాయితీని పాటిస్తూ భక్తితో విల్లిపుత్తూరు ఆలయం నుంచి శుక్రవారం మధ్యాహ్నం ఈ పూలమాలలను, చిలుకలను బుట్టలో పెట్టుకుని తిరుమలకు చేరారు. తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ సెల్లదొరై, విల్లిపుత్తూరు ఆలయ ఛైర్మన్ రవిచంద్రన్ ,ఆలయ ఇఒ ముత్తురాజ, ఆలయ స్థానాచార్యులు రమేష్‌స్వామి, సుదర్శన్ మంగళవాయిద్యాల నడుమ ఊరేగంపుగా తిరుమల బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు చేర్చారు. ఇక్కడ పూలమాలలకు పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా మాఢవీధుల మీదుగా ఆలయంలోనికి చేర్చారు. నేటి రాత్రికి జరిగే గరుడవాహనసేవలో విల్లిపుత్తూరు గోదాదేవి పూలమాలలు అలంకరిస్తారు. పెరటాసి మాసంలో గోదాదేవి ధరించిన పూలమాలలను గరుడసేవలో వినియోగించడం సంప్రదాయం. విల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామి ఆలయినికి గోదాదేవి తండ్రి పెరియాళ్వార్ పుణ్యకైంకర్యాంచేసేవారని, రంగనాథునిపై భక్తికలిగిన గోదాదేవి పూలమాలలను మొదట తానుధరించిన తరువాత స్వామివారికి పంపేదని పురాణాల్లో వుంది.

# ఉక్రెయిన్‌లో మానవతా కాన్వాయ్‌పై దాడి

## 23 మంది చనిపోగా, మరో 28 మందికి గాయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జపోరిజియా నగరంలోని ఓ వాహన కాన్వాయ్‌పై దాడి చేయగా 23 మంది పౌరులు మరణించారు. మరో 28 మంది గాయపడ్డారు. ఈ విషయాన్ని జపోరిజియా ప్రాంతాయ గవర్నర్ ఒలెక్సాండర్ స్టారూఖ్ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. రష్యా ఆక్రమిత భూభాగానికి వెళుతున్న మానవతా కాన్వాయ్‌ను రష్యా బలగాలు లక్ష్యంగా చేసుకుని ఈ దాడికి పాల్పడ్డాయని తెలిపారు. దాడిలో ధ్వంసమైన వాహనాలు, రోడ్డుపై పడి ఉన్న మృతదేహాల చిత్రాలను సోషల్‌మీడియాలో పోస్ట్‌చేశారు. రష్యా ఆక్రమిత భూభాగం నుంచి తమ బంధువులను తీసుకువచ్చేందుకు పౌరులు వెళుతున్న సమయంలో ఈ దాడి జరిగిందని స్టారుఖ్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను రష్యాలో విలీనం చేయడానికి సిద్ధమవుతున్న తరుణంలో ఈదాడులు జరగడం గమనార్హం. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఉక్రెయిన్‌లోని నాలుగు ప్రాంతాలను తాము విలీనం చేసుకుంటున్నట్లు రష్యా అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. జపోరిజియా, ఖేర్సన్, లుహాన్స్క్, దొనెట్స్క్ ప్రాంతాలు రష్యాలో విలీనానికి అంగీకారం తెలిపాయని పుతిన్ సర్కారు ప్రకటించిన విషయం తెలిసిందే.

# 1.20కోట్ల ఉపాధిహామీ పనిదినాల కల్పనే లక్ష్యం

## అల్లూరి జిల్లా డ్వామా పిడి ఎన్.రమేష్ రామన్



రాజవొమ్మంగిలో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతున్న అల్లూరి జిల్లా డ్వామా పిడి.రమేష్‌రామన్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లాలో 23.. 24సం.లో అన్ని గ్రామాల్లో 1కోటి 20 లక్షలు ఉపాధి హామీ పనిదినాలను వేతన దారులకు కల్పించే లక్ష్యంగా పనిచేస్తున్నామని అల్లూరి జిల్లా డ్వామా పిడి ఎన్. రమేష్‌రామన్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రానికి వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 1కోటి 20 లక్షలు పనిదినాలకు రూ.318 కోట్లు వ్యయం కాగా వాటిలో రూ.127 కోట్లు మెటీరియల్ ఖర్చులకు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2లక్షల 19వేల జాబ్‌కార్డులు ఉండగా వాటిలో 1 లక్షా 75 వేల 333 జాబ్‌కార్డుదారులు పనికి వస్తున్నారన్నారు. ప్రతీ వేతనదారునికి దినసరి వేతనంగా రూ.250లుగా పనిని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఏడాది పనుల్లో 84 లక్షల పనిదినాలకు 75 లక్షల 13వేల 445 పనిదినాలను పూర్తి అయ్యాయన్నారు. జిల్లాలో సచివాలయాలు, రైతు బరోసా కేంద్రాలు అన్నీ కలిపి 349 ఉండగా, వాటిలో 62 పూర్తయినట్లు పి.డి. వెల్లడించారు. ఉపాధిహామీ ద్వారా భవనాల నిర్మాణాలకు రూ.10 కోట్లు బిల్లులు ఇవ్వడం జరిగిందని, మరో రూ.9.45 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. సెప్టెంబరు నెల 18 తేదీ వరకూ ఉపాధిహామీ వేతనదారులకు సొమ్ములను వారి ఖాతాలో జమచేయడం జరిగిందని, బకాయిలు లేవన్నారు. జిల్లాలో 4 లక్షల 25వేల 74 మంది రోజువారీ వేతనదారులు ఉపాధిహామీ పనులకు వస్తున్నారన్నారు. పోడు సాగు రైతులకు 150 పనిదినాలను ఉపాదిని . కల్పించడం జరుగుతుందన్నారు. అడ్డతీగల, కొయ్యూరు, గూడెం కొత్తవీధి, రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ ఏపిఓ పోస్టులు భర్తీ కావాల్సి ఉందన్నారు. జిల్లాలో 35 కి.మీ. రహదారులకు ఇరుప్రక్కల ఎవిన్యూ ప్లాంటేషన్ పెంచడం జరుగుతుందని వెల్లడించారు. గూడెం కొత్తవీధి, కొయ్యూరు, ముంచింగపుట్ట, జి.మాడుగులు మండలాల్లో పోలీసులు సమాచారం మేరకు అక్కడ గంజాయి సాగు వైపు వెళ్ళకుండా ఉపాధిహామీ పథకంలో 1,500 ఎకరాల్లో ఆరంజ్, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి సాగు చేయడానికి ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అమృత సరోవర్ అనే కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా 89 చెర్వులను గుర్తిస్తే వాటిలో 15 చెర్వుల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని వివరించారు.

అనంతరం ఉపాధిహామీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో పిడి మాట్లా డుతూ అక్టోబరు రెండో తేదీన అన్ని గ్రామపంచాయతీ కేంద్రాల్లో గ్రామసభలను నిర్వహించాలని, తదుపరి ప్రతీ గ్రామసభలను నిర్వహించి రాబోయే సంవత్సరానికి పనులను గుర్తించాలని ఉపాధిహామీ సిబ్బంది, పం చాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు, సర్వేయర్లకు సూచించారు. లబ్బర్తి పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో 800 మీటర్లు విస్తీర్ణంలో నాలుగు సిసి రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ మిరియాల సత్యవతి, వైకాపానేత నీలి అంజిబాబు జిల్లా పిడికి అర్జీని ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర, డిబిటి మేనేజర్ రాజానరేష్, ఇంజ నీరింగ్ కన్సల్టెంట్ వి.రఘు, ఉదయ్ మోషియా, ఏపిఓ నాగ రాజు, జెఇ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఓర్పు,అంకితభావంతో గరుడసేవలో భక్తులకు సేవలందించండి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో ఏడుకొండలదేవుడికి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు (నేటిరాత్రి)గరుడసేవుక తరలివచ్చే అశేషసంఖ్య భక్తులకు టిటిడి ఉద్యోగులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు ఓర్పు, అంకితభావంతో సేవలందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఉత్తమంగా భక్తులకు సేవలందించామనే అంశంపై తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవం మొత్తం ఆధారపడుతుందన్నారు. బ్రహ్మోత్సవ సమావేశం మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం గరుడసేవ ఏర్పాట్లు, భక్తులు పెరిగితే అందించాల్సిన సేవలు, విధులు నిర్వహిస్తున్న అధికారులు భక్తులతో మెలగాల్సిన తీరు,ప్రతి భక్తునికి అన్నప్రసాదాలు, తాగునీరు అందించేలా చూడాలన్నారు.సమస్య లేకుండా భక్తులుక సేవలందించినపుడే అందరూ ఆనందపడతారన్నారు.గ్యాలరీల్లో ఉన్న భక్తులకు ఉదయం నుంచి నిరం తరాయంగా శనివారం అర్థరాత్రివరకు భక్తులకు సాంబారు అన్నం, పెరుగన్నం, బిస్మిల్లా బాత్,సాయంత్రం అన్నప్రసాదాలు,తాగునీరు,మజ్జిగ అందించాలన్నారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు ,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారని, భకులకు కావలసిన ఏర్పాట్లు చేసేందుకు ఉద్యోగులు అందుబాటులో వుం చామని ఇఓ తెలిపారు.తిరుమలలో 12వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశాలకు పంపుతామన్నారు. భక్తులకు సంతృప్తికరంగా మూలవర్ల దర్శనం,గరుడసేవవాహన వీక్షణకల్పిస్తామన్నారు. వాహనమండపం వద్ద భక్తు లకు, ప్రముఖులకు దర్శనం కల్పించడంపై పరిశీలించారు.తనిఖీల్లో టిటిడి సివి ఎస్ఓ నరసింహాకిశోర్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వర రావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి,కేటరింగ్అధికారిశాస్త్రి,డిప్యూటేషన్ అధికారులు పాల్గొన్నారు.

# సర్వభూపాలునిపై సర్వాంతర్యామి

**తిరుమల,సెప్టెంబర్ 30 ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటాద్రిపై అంగరంగవైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో నాల్గవరోజు శుక్రవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై మలయప్పస్వామి భక్తులను కటాక్షించాడు. రాజులకు రాజు వేంకటేశ్వరుడు. సర్వభూపాలుని వాహనంగా చేసుకుని ఊరేగారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ప్రారంభమైన ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు



బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

## మొదటి రోజు ఉత్కంఠభరిత పోటీలు క్రీడాకారులతో మార్చ్‌ఫాస్ట్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో శుక్రవారం ఓ వైపు వర్షం కురుస్తున్నా లెక్కచేయక యువ క్రీడాకారులో క్రీడా మార్చ్' ను నిర్వహించారు. ఇక్కడ ఇంటర్‌డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఉత్కంఠభరితంగా పోటీలు జరిగాయి. ఉదయం వర్షం కురుస్తున్నా నిర్వాహాకులు క్రీడా మార్చ్‌ను ఏర్పాటు చేసారు. స్వతహాగా క్రీడాకారుడు అయిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలి ప్రారంభించారు. ర్యాలితో పాటు ఆయన వెంటరాగా కన్నుల పండువగా 13 జిల్లాలకు చెందిన సుమారు 500 మంది క్రీడాకారులు, నాయకులు వెంటరాగా నాలుగుమాడావీధుల మీదుగా ఆర్‌పిబియస్ జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానానికి చేరింది. అక్కడ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిధులుగా పోటీలను ప్రారంభించి శ్రీకారం చుట్టారు. మూడు రోజుల పాటు ఇక్కడ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు వివరించారు.

**13జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు:** సుమారు 13 సంవత్సరాల తరువాత శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి 'ఇంటర్‌డిస్ట్రిక్ పోటీల' అవకాశం వచ్చింది. దాంతో ఇక్కడ పోటీలను జిల్లా అసోసియేషన్ ప్రతిష్టా త్మకంగా తీసుకున్నారు.వారి కృషికి యువకుడైె శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రోత్సాహం లబించటంతో భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. 13 జిల్లాల నుంచి సుమారు 500 మంది, బాలురు,బాలికలు హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలకు రాష్ట్ర స్థాయి పరిశీలకులు వచ్చారు.ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ బాల్‌బ్యాడ్మింటన్ ఇంటర్ డిస్ట్రిక్ పోటీలు నిర్వహణ శ్రీకాళహస్తికి దక్కటం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. క్రీడాకారులు చైతన్యవంతులు కావటానికి వారిలోని ప్రతిభ చాటుకోవటానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పోటీల నిర్వహణకు శ్రీకాళహస్తికి అవకాశం కల్పించిన రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటికి ధన్యవాదాలు తెలిపారు.ఇక్కడ హాజరైన క్రీడాకారులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు. కమిటి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన చర్చలు,పరిశీలనల్లో శ్రీకాళహస్తిని ఎంపిక చేసిన విషయం తాము శాసనసభ్యుని దృష్టికి తెచ్చినపుడు ఆయన స్పందన తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.అవసరమైతే ముఖ్యమంత్రి నుంచి కూడా సహాయం అందిస్తామనటం క్రీడల పట్ల ఆయనకు గల శ్రద్దకు నిదర్శనం అన్నారు. పోటీల నిర్వహణకు ఏర్పాట్లకు అయన అందిస్తున్న సహకారంతోనే ఇక్కడ పోటీలు నిర్వహించగల్గుతున్నామన్నారు. అనంతరం జగనన్న స్పోర్ట్స్ క్లబ్‌లోగోను ఆవిష్క రించారు.

**మొదటి రోజు ఫలితాలు:** సీనియర్ పురుషుల పోటీల్లో ప్రకాశం జిల్లాపై కడప క్రీడాకారులు 35-28,30-35, 35-25 తో గెలిచారు.కాగా విశాఖ జిల్లాకు చెందిన క్రీడాకారులు శ్రీకాకుళంపై 35-22,35-17తో గెలిచారు.చిత్తూరుజిల్లాకు చెందిన క్రీడాకారులు గుంటూరు జిల్లాపై 35-29,37-39,35-33తో గెలిచారు. కర్నూల్‌జిల్లా క్రీడాకారులు పశ్చిమ గోదావరి జిల్లాపై 35-22,35-19తో గెలిచారు. అయితే మొదటి రోజూ జరిగిన పోటీల్లో చిత్తూరు,గుంటూరుజిల్లాల మధ్య జరిగిన పోటీ ఉత్కంఠత రేపింది.ప్రేక్షకులు కూడా అనందించారు.

**మహిళల పోటీలు:** మొదటి రోజు జరిగిన మహిళ పోటీల్లో పది జిల్లాల వారు పాల్గొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ జిల్లాకు చెందిన క్రీడాకారిణి శ్రీకాకుళం జిల్లాపై 35-15,35-14తో గెలిచారు. గుంటూరుకు చెందిన క్రీడాకారిణిలు కడపజిల్లాపై 35-32,35-25తో సునాయాసంగా గెలుపొందారు.కృష్ణాజిల్లాకు చెందిన క్రీడాకారిణి చిత్తూరుజిల్లా క్రీడాకారిణిలుపై35-27, 35-32తో గెలిచారు.నెల్లూరుజిల్లాకు చెందిన క్రీడాకారిణలు,కర్నూలు జిల్లా క్రీడాకారిణిలపై 35-23, 35-18తో గెలిచారు.తూర్పు గోదావరి జిల్లాకు చెందిన క్రీడాకారిణిలు అనంతపురం జిల్లా క్రీడాకారిణిలుపై 35-24,35-28తో గెలుపొందినట్లు నిర్వాహాకులు వివరించారు.

# స్కందమాత దేవి అలంకారంలో ఏడుగంగమ్మల అమ్మవారు

## భవానీ భక్తులతో కిట కిట



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలు చు స్థలంలోని శీతలాంబ అలయం, వాసవి కన్యకారపరమేశ్వరి ఆల యాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది.శుక్రవారం ఓ వైపు వర్షం కురుస్తున్నా లెక్క చేయక మహిళా భక్తులు భవాని మాల ధరించి పూజలకు హాజరయ్యారు.ముత్యాలమ్మగుడివీధిలోని ముత్యా లమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత ఆలంకా రం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళ కళ లాడింది. ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆల యంలోనికి భక్తులు ఉదయం నుంచి వస్తుంటారు కాబట్టి మహిళా భక్తులు ప్రధాన ఆలయంలో దర్శనం చేసుకుంటున్నారు. శుక్రవారం అమ్మవారికి బంగారు చీర అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మ వారికి అలంకారాన్ని ఆలయ అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారువీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మి అలంకారం నిర్వహించారు. ఉత్సవమూర్తులకు శివకామసుందరి దేవి సమేత నటరాజ స్వామి అలంకారంలో దర్శనం ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు శుక్రవారం లలిత త్రిపుర సుందరిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది. ప్రతిరోజూ పట్టణంలోనూ, చుట్టుపక్కల ఉన్న కళాకారులతో సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# తూర్పురాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చంద్రశేఖర్‌రెడ్డి

**నెల్లూరు,సెప్టెంబరు30 ప్రభాతవార్త-విద్య** వైకాపా పార్టీ తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుకు చెందిన కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేత, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేశారు. ఈమేరకు ఆపార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటనను విడుదల చేసింది. కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేతగా ఆయన వందలమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అంధించి వారి అభివృద్ధికి బాటలు వేశారు.అలాగే రెడ్ క్రాస్‌ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి వందల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ సేవా తర్పరునిగా ఖ్యాతి గాంచారు. కరోనా సమయంలో లాక్‌డౌన్‌లో చిక్కుకున్న వందలమంది నిర్వా సితులకు బోజనవసతి కల్పించటం, కోరోనా బాధి తులకు చికిత్సకోసం ఆక్సిజన్ పరికరాలు ఉచితంగా సమకూర్చటం, వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ చేయించటం, క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా బాధితులకు వైద్యాన్ని తక్కువ దరలకు అందిచటంతోపాటూ మరెన్నో గుప్త దానాలు చేసి మన్ననలకు అందు కున్నారు. విద్యావంతుడు, సామాజిక,సేవా కార్య క్రమాల్లో చురుగ్గా పాల్గొనే చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్ధిగా ప్రకటించటం పట్ల పలువురు పుర ప్రముఖులు, ఉపాద్యాయసంఘాల నాయు కలు, విద్యార్థిసంఘ నాయకులు, వైకాపా పార్టీ నాయ కులు,

# మాదక ద్రవ్యాల రవాణాలో ఎపి ఫస్ట్

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** వైద్యం దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు మాదక ద్రవ్యాలలో ఒక మత్తు పధార్ధం అయిన గంజాయిని రవాణ చేయడంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి వెల్లడించారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పసుపు మీడియా, చంద్రబాబునాయుడులు సంస్థలు కాదని, సాక్షాత్తు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో ఆయన కింద పనిచేసే కేంద్ర నార్కోటిక్ సంస్థ ఆంధ్రా నుంచి గంజాయి రవాణా అవుతోందని వెల్లడించిందని ఇది టీడీపీ చేసిన వ్యాఖ్యలు కావన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 7లక్షల 49వేల 761కేజీలు ఏపీకి చెందిన గంజాయిని సీజ్ చేశారని ఆ సంస్థ ప్రకటించిందన్నారు. ఇందులో సీఎం జగన్‌కి మొదటి ర్యాంకు వచ్చిందని ఆనం హేళన చేశారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మన రాష్ట్రం నుంచి రవాణా జరుగుతుంటే ముఖ్యమంత్రికి ఇది తెలియకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన కేసీఆర్ కూడా మన రాష్ట్రానికి ఈ గంజాయి విషయంలో పోటీకి రాలేకపోయాడన్నారు. తెలంగాణలో కేవలం 35 వేల కేజీలు మాత్రమేనన్నారు. జగన్ 2లక్షల కేజీల గంజాయిని పట్టుకున్నాడన్నారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ముంబయి థానేలలో పట్టుకున్న గంజాయి, హెరాయిన్ కూడా ఏపీ నుంచే తరలివచ్చిందని ఆ రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో వెల్లడించిందన్నారు. దేశం మొత్తం మీద 26శాతం ఆంధ్రాలో గంజాయి పట్టుకున్నారు. దానిని పట్టుకున్న పోలీసులు సూపర్ అని కొంతమంది వైకాపా నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అక్రమ రవాణా బంగారు. సిల్వర్, బియ్యం కాని పట్టుకున్నా రైడ్ సమయంలో పట్టుకునేది కేవలం 5శాతం మాత్రమేనన్నారు. 95శాతం యధావిధిగా దొంగ వ్యాపారాలు జరుగుతున్నాయని అర్ధం చేసుకోవచ్చన్నారు. 2లక్షల కేజీలు పోలీసులు పట్టుకున్నారంటే, 40లక్షల కేజీల రవాణా జరిగిందని వెంకటరమణారెడ్డి ఆరోపించారు. ఏపీ నుంచి కాశ్మీర్ టూ కన్యాకుమారి, ముంబయి టూ మేఘాలయ యావత్ భారతదేశానికి గంజాయిని రవాణా చేశారంటే సీఎం తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక కేజీ గంజాయి విలువ రూ.60వేలన్నారు. 40లక్షల గంజాయి విలువ మన రాష్ట్ర బడ్జెట్ కంటే ఎక్కువని దాని విలువ రూ.3లక్షల కోట్లని ఆనం వివరించారు. మూడు రాజధానులు కావాలని అన్నాడని మూడు రాజధానులు ఏర్పాటు చేస్తె తద్వారా గంజాయి వ్యాపారం ఇతర రాష్ట్రాలకు రవాణా సౌకర్యం బాగుంటుందనే ఆలోచనతోనే అనే విషయాన్ని టీడీపీ కూడా గుర్తించలేకపోయిందని అందుకు కారణం తమ పార్టీ, తమ పార్టీ నాయకులు అమాయకులు కావడమేనన్నారు. విశాఖలో లిక్కర్, ఇసుక, రిషికొండ అని అనుకున్నాం, కాని మాకు ఇప్పుడు అర్ధం ఏమిటంటే పొట్టి రెడ్డి విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో ఏకధాటిగా కోట్లాది రూపాయలు గంజాయి 3లక్షల కోట్లు వ్యాపారం జరుగుతోందని తెలియకపోవడమేనన్నారు. 2లక్షల కేజీలు పట్టుకుని కాలర్ ఎగరేడం దారుణమన్నారు. రాష్ట్రంలో గ్రామ, మండల, పట్టణ, నగరాల్లో ఎక్కడా చూసినా గంజాయిని చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు మత్తుకు బానిసలు అయిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డల తల్లిదండ్రులారా గంజాయి వాడితే కళ్ళు ఎట్టి బడతాయని దానిని గుర్తుంచుకుని తమ తమ బిడ్డలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. అందుకే మేము మాపార్టీ నాయకులు అమాయకులమన్నారు. ఏడాది క్రితం చంద్రబాబునాయుడు డిల్లీకి వెళ్ళి మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌కి కూడా మాదక ద్రవ్యాల బారి నుంచి తమ రాష్ట్రాన్ని కాపాడమని కోరడం జరిగిందని తెలిపారు. నేడు మీరు జేబులు నింపుకునేందుకు ఇంత పెద్ద మొత్తంలో గంజాయి సరఫరా జరుగుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. వైఎస్.జగన్ కనుసన్నల్లో గంజాయి రవాణా జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఆయన పర్మిషన్‌తోనే ఇదంతా నడుస్తోందన్నారు. విశాఖలో విజయసాయిరెడ్డికి ఇదే పనని, ఆయన ఆధ్వర్యంలో జరుగుతుందని రాజకీయ నాయకుల అండదండలు లేకుండా ఇదంతా జరిగదని ఆనం వెల్లడించారు. రోజక్కా మొన్న ఒక ప్రెస్‌మీట్‌లో జుగన్' ఉన్నాడని చెప్పిందని, దానిని రోజక్క రివర్స్‌లో గన్'జ అని చదివితే గంజాయి అనే అర్ధం వస్తుందని ఏద్దేవా చేశారు. జగన్ కాదని ఆయన గంజాయితో ధనాన్ని సంపాదిస్తున్నాడన్నారు.

# ఉచిత విద్యుత్‌ను నీరుగార్చేందుకే మోటార్లకు మీటర్లు

## రైతులకు అండగా ఉండి మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

## మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహాన్‌రెడ్డి ధ్వజం



**నెల్లూరు సెప్టెంబర్30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే మార్చి 31 నాటికి 18లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఏట్టి పరిస్థితుల్లో మీటర్లు బిగించి తీరుతామని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి.రామచంద్రారెడ్డి చెప్పడం సిగ్గుచేటని, ఇది పూర్తిగా సన్న, చిన్న కారు రైతులను మోసం చేయడమేనని వ్యవసాయశాఖా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ 4,500కోట్లు వెచ్చించి ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఉన్న 18లక్షల ఉచిత విద్యుత్ పంపుసెట్లను ఆఘుమేఘూలపై రానున్న 6నెలల్లో మీటర్లు బిగిస్తాననడం ఈ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తూ మోసం చేస్తోందన్నారు. కేవలం ప్రభుత్వ పెద్దలు మీటర్ల కొనుగోళ్ళలో వెయ్యి కోట్లుకుపైగా దోచుకుతినేందుకే హాడావిడిగా మీటర్ల కొనుగోలుకు తెలతీసిందన్నారు. విమర్శించారు. తమ దోపిడీ కోసం వారు ఏంతకైనా తెగిస్తారని సోమిరెడ్డి ఆరోపించారు. రైతులకు ఉచిత విద్యుత్‌కు మీటర్లు బిగించాలని పార్లమెంటులో పాస్ చేసిన జీవోని కేంద్రం వెనిక్కి తీసుకున్నా తరువాత కూడా జగన్ మీటర్లు పెడతాననడం కేవలం కేంద్రం నుంచి మరోమూడు వేల కోట్లు అప్పులు తెచ్చుకోవడానికే అని, మీటర్ల కొనుగోలులో వెయ్యికోట్లకు పైగా దోపిడీ చెయ్యడానికి తప్ప రాష్ట్రానికి మేలు చేయడానికి కాదని ఆయన దుయ్యబట్టారు. పక్కనున్న తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటుంటే, గత ఎన్నికలకు ముందు రైతులకు 12గంట నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తానని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న జగన్ అధికారంలోకి వచ్చాక రైతులపై కక్ష కట్టాడన్నారు. రైతుల పొలాల్లో సబ్‌మెరిస్‌బుల్ మోటార్లు వచ్చిన తరువాత ఎక్కడా పంపుషెడ్లు లేవని, ఇప్పుడు మీటర్లు ఎక్కడ బిగిస్తారని ప్రశ్నించాడు. ఆరు బయట బిగించే మీటర్లు ఎక్కువ కాలం పనిచేయవని, అవి చెడిపోతే ఆ తప్పును కూడా రైతుల నెత్తిన వేసి పెనాల్టీల రూపంలో వసూలు చేస్తారనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులు అకౌంట్‌లను ప్రారంభించాలని మీటర్ల ద్వారా వచ్చిన విద్యుత్ బిల్లులను ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లలోకి జమ చేస్తుందని, దానిని వారు విద్యుత్ శాఖకు చెల్లించాలని, రైతులపై మీటర్లు పెట్టినా ఏలాంటి భారం మోపమని ప్రభుత్వం చెప్పే మాయ మాటలను నమ్మి రైతన్నలు మరోసారి మోస పోవద్దని సోమి రెడ్డి సూచించారు. బలవంతంగా రైతులతో బ్యాంక్ ఖాతాలను ఏలా పెట్టిస్తారో, మీటర్లు ఏలా పెడతారో తామూ చూస్తామని, రైతన్నలు కదిలి ముందుకు వస్తే ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు టీడీపీ రైతన్నలకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రయోగాత్మకంగా ఉచిత విద్యుత్‌కు మోటార్లు బిగించిన తరువాత 31శాతం విద్యుత్ ఆదా అయిందని మంత్రి పెద్దిరెడ్డి చెప్పడం హాస్యాస్పదంగాఉందన్నారు. 12గంటలు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పిన జగన్ కేవలం 7గంటలే ఇస్తున్నాడన్నారు.



# టాటా టీ చక్ర గోల్డ్ ఆధ్వర్యంలో.. వేడుకగా కొండపల్లి బొమ్మల ఉత్సవం!

**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా టాటా టీ చక్ర గోల్డ్ ఆధ్వర్యంలో కొండపల్లి బొమ్మల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు పునీత్ దాస్ తెలిపారు.రెండు తులుగు రాష్ట్రాలలో 400 సంవత్సరాలకు పైగా వారసత్వం గల గ్రామీణ జీవితం జానపద కళలు జంతువులకు ఈ కళ జీవం పోస్తుందన్నారు.కొండపల్లి బొమ్మలకు తగిన ప్రాచుర్యం కల్పించడంతో పాటు,ఈ కళను పునరుద్ధరించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన లేపాక్షిని భాగస్వామ్యం చేసుకుని ఈ ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు.కొండపల్లి బొమ్మలను ఈకామ్ సైట్‌లో అందుబాటులో ఉంచడంతో పాటు,వాటిని కొనుగోలు చేసే విధంగా ప్రజలను ప్రోత్సహిస్తున్నామన్నారు.ప్రజలు కొనుగోలు చేసే ప్రతి కొండపల్లి బొమ్మకు టాటా టీ చక్ర గోల్డ్ ద్వారా 100 రూ॥లు కళాకారులకు అంద చేస్తున్నామన్నారు.

దీంతో పాటు నవరాత్రి పండుగ ప్యాకే జీలను సైతం అందిస్తున్నామన్నారు.కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఐహెచ్‌పి.రావు,తదితరులు పాల్గొన్నారు.



## కరెన్సీ నోట్ల అలంకరణలో కన్యకాపరమేశ్వరి

**-6కేజీల బంగారు ఆభరణాలు**
**-3కేజీల వెండి వస్తువులు**
**-మహాలక్ష్మీ రూపంలో శ్రీ మహాలక్ష్మి**

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఐదవ రోజు శుక్రవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మీ రూపంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. స్వర్ణవస్త్ర సహిత సకలాభరణములు, 108స్వర్ణ పుష్పములతో నివేదన గావించారు. ఈసందర్భంగా మిగతా11లో

## సంతాన లక్ష్మీగా కనకమహాలక్ష్మీ అమ్మవారు



అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

నగరంలోని శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ సంతానలక్ష్మీ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి కలువపూలు పూజ నిర్వహించుట జరిగినది. తదుపరి శ్రీచక్రనవవర్ణార్చన లక్ష్మీహోమము జరిగినది. నేటి అలంకరణ దాతలు సుంకర రామరవీంద్ర అమ్మవారిని అలంకరించినట్లు పట్టు చీరులుదాతలు లక్కిషాపింగ్‌మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమర్పించారు. శనివారం మిగతా11లో

'టాప్ ఇంపాక్ట్ క్రియేటర్'

## అవార్డును స్వీకరించిన 'గ్రేటర్'

**కేంద్ర మంత్రి చేతుల మీదుగా అందుకున్న జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు**



విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్వచ్ఛతా లీగ్(ఐఎస్‌ఎల్) కేటగిరిలో 'టాప్ ఇంపాక్ట్ క్రియేటర్' అవార్డును జీవీఎంసీ దక్కించుకుంది. దేశవ్యాప్తంగా వున్న 1850 నగరాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విశాఖ నగరానికి మొదటి స్థానం లభించింది. ఈ అవార్డును శుక్రవారం ఢిల్లీలోని తాల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర పట్టాణాభివృద్ధి, గృహ నిర్మాణ సంస్థ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి నుంచి జీవీఎంసీ మిగతా11లో



## మహిళల సంక్షేమ జగన్మోహ్మరెడ్డి లక్ష్యం

**మాజీ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు**

వార్త 11లో



## విశాఖలో ఐటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్**

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖలో ఐటీ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. శుక్రవారం మంత్రి జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్‌లతో, ఇన్ఫోసిస్ ప్రతినిధులతో కలిసి సిరిపురం ప్రభుత్వ అతిధిగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ మాట్లాడుతూ రుషికొండ ఐటి హిల్స్ వరకూ ఉద్యోగుల సౌకర్యార్థం ఎసి బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉద్యోగుల భద్రత నిమిత్తం రోడ్లలో లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, పోలీస్ పెట్రోలింగ్, టాక్సీలకు జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శానిటేషన్ నిర్వహణకై జివిఎంసీ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళా ఉద్యోగినుల భద్రతకై తగు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రవాణా, సెక్యూరిటీ, హెల్త్‌కేర్ సదుపాయాలు, సిసి కెమెరాలు, ఏర్పాటు శానిటేషన్ ఇంకా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఐటి హిల్స్‌కు దగ్గర్లో వెల్‌నెస్ సెంటర్లు ఉన్నాయని, గీతం వైద్య కళాశాల ఆరిలోవ హెల్త్ సిటీ దగ్గర్లో ఉన్నాయన్నారు. ఇన్ఫోసిస్ అధ్యక్షుడు రఘు బొడ్డుపల్లి మాట్లాడుతూ విశాకలో డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి ఇక్కడి ఇంజనీరింగ్ విద్యార్థులకు సంస్థకు అసవరమైన రీతిలో శిక్షణ ఇచ్చి తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఇన్ఫోసిస్ ప్రతినిధులు బి. శ్రీనివాస్ సెక్యూరిటీ హెడ్, ఎ.కులకర్ణి, రీజనల్ హెడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వెంకటేష్ సంగం రీజనల్ హెడ్ ఫెసిలిటీస్, ఎన్. సురేష్ డెలివరీ హెడ్, గణేష్ రిజనరల్ మేనేజర్ సెక్యూరిటీ , ఎస్‌డిసి రంగయ్య, జనరల్ మేనేజర్ డిఐసి రామ లింగరాజు, రీజనల్ ఆర్డీసీ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధిలో ఏపీదే అగ్రస్థానం

**ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

సీఎం జగన్ సమగ్ర అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపారని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అనా న్నరు. పలు అంశాలపై సోషల్ మీడియా వేదికగా శుక్రవారం స్పందించారు. పరిశ్రమలకు ప్రభుత్వం అని న్న విధాలా సహకరిస్తుండటంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మూడేళ్లుగా ఏపీ మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. అలాగే పెట్టుబడుల ఆకర్షణలో మన రాష్ట్రానిదే ఆగ్రస్థానం నిలిచిందని చెప్పారు. ఇక జీడీపీ వృద్ధిలోనూ ఏపీనే నెంబర్ వన్ అన్న ఆయన ఇవన్నీ సీఎం జగన్ పాలనా దక్షతకు నిదర్శనాలు అన్నారు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం ఆయా సచివాలయాల్లో ప్రాధాన్యత పనులు నెలరోజుల్లో ప్రారంభం కావాలని సీఎం జగన్ యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. అలాగే ఈ క్రాప్ జాబితాలను అక్టోబర్ 25కి సచివాలయాల్లో ప్రదర్శించాలని, డిసెంబర్ 21 నాటికి అయిదు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్దేశించారన్నారు. యువ సామ్రాట్ నాగార్జున చిత్రం ది ఘోస్ట్ ప్రీరిలీజ్ ఈవెంట్ కర్నూలులో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆ సినియా యూనిట్‌కు ఈ సందర్భంగా మిగతా11లో

## గృహ, వ్యవసాయ రుణాల మంజూరులో బ్యాంకర్లు సహకరించాలి

**మారుమూల గ్రామల్లో ఆర్బీకే సెంటర్స్‌లో ఏటీఎం ఏర్పాటు**

**జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రభుత్వం అత్య ంత ప్రాధాన్యతనిస్తున్న హౌసింగ్, వ్యవసాయ ఎస్‌హెచ్‌జి బా ్యంక్ లింకేజీ, జగనన్న తోడు తదితర రంగాలకు లక్ష్యం మేరకు రుణాలందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన వారందరికీ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని, లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు మంజూరుచేయడంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో లక్ష ఇళ్ళు జివిఎంసీ పరిధిలో మంజూరు అయ్యాయన్నారు. అదే విధంగా ఏపీ టిడ్కో ఇళ్ళకు పూర్తి సహకారం అందించాలని కోరారు. జగనన్న తోడు వంటి పథకాల కింద చిరు వ్యాపారులకు ఆర్థిక సహకారాన్ని తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్, నాబార్డు స్కీంల కింద వ్యవసాయ దారులకు, మత్స్యకారులు, పాడి రైతులకు పథకాల మంజూరులో ఎదురయ్యే సమస్యలను బ్యాంకర్లు అధికారులతో చర్చించి వాటిని నివృత్తి చేసుకుని లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలన్నారు. బ్యాంకింగ్ సేవలకు దూరంగా వున్న గ్రామాల్లో రైతు భరోసా కేంద్రంలో ఏటిఎంలు ఏర్పాటు చేయాలని ఎల్‌డిఎంకు సూచించారు. గ్రామాల్లో రైతుల కోసం రుణ మేళాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



వ్యవసాయ యాంత్రీకరణకు రైతులకు రుణాలు అందించాలని అన్నారు. ఎంఎస్‌ఎంఇ ముద్రలోన్స్, స్టాండ్‌అప్, ఇండియా, పీఎం స్వనిధి, పీఎంఈజీపీ తదితర కార్యక్రమాల కింద రుణాల మంజూరుపై బ్యాంకర్లతో సమీక్ష జరిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్, ఎల్‌డిఎం విఎస్ శర్మ, ఆర్‌బిఐ, ఎల్‌డిఓ, పీఎం పూర్ణిమ, డిఆర్డిఏ పిడి శోభారాణి, జివిఎంసీ, యుసీడి పాపినాయుడు, జెడి పశుసంవర్ధక శాఖ డాక్టర రామకృష్ణ, జెడి మత్స్యశాఖ సుమలత, పలువురు జిల్లా అధికారులు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## బాధ్యతలేని అధికారం అనే దుగ్మతే నేటి కాంగ్రెస్ పార్టీకి శాపం

**ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికలకు నామినేషన్ వేయడానికి గడువు శుక్రవారంతో ముగిసిందని, కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో సమర్థులు, జనాధరణ ఉన్న సీఎంలను పార్టీ అధ్యక్షులుగా ఢిల్లీకి రప్పించడంలో తొలి ప్రధాని కాలం నుంచీ ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. అదే బాటన ప్రస్తుత తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ నడుస్తున్నారన్నారు. అయితే , ఎక్కడ తమకు సవాలుగా మారతోననే అనుమానంతో అనేక దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన కామరాజ్ నాడార్, నిజలింగప్ప, నీలం సంజీవరెడ్డి దామోదరం సంజీయ్య తదితర దిగ్గజ నేతలను , వారి పదవులకు రాజీనామా చేయించి మిగతా11లో



11లో

## ఆగని వరకట్న వేధింపులు

**భర్త అత్త వేధింపులు-భర్త అత్త వేధిపుంలు తాళలేక మరో ఆడకూతరు బలి ఏడాది వయస్సు పాపకూ విషం**
**తలింల బిడ్లలు మృతి కోలుకొంటున్న మరో బిడ్డ**



## సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అభివృద్ధిని పరిగెత్తించడంలో జగనన్న అగ్రగామి

అల్లిపురం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి పథకాలను పరిగెత్తించడంలో జగనన్న ప్రభుత్వం అగ్రగామి అని ఇది కేవలం జగనన్న పాలనకే సాధ్యం అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం 52వ వార్డులో జరిగిన కార్యరకమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో గౌరీనగర్ పార్కు నందు 7.6లక్షల రూపాయలు విలువైన అభివృద్ధి పనుల కొరకు ఆనంద్‌కుమార్ శంఖుస్థాపన మిగతా11లో



## మంత్రి బొత్సగారూ.. చేసిన అభివృద్ధి చూపించరూ..!

**విశాఖలో భూ కబ్జాలు తప్ప అభివృద్ధి శూన్యం -రుషికొండ రిసార్టు రహస్యం ఏమిటి ?-పడకేసిన పర్యాటకం : రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు**



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని రాష్ట్ర మంత్రి బొత్స చేసిన వాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని, మూడేళ్ళ కాలంలో రాష్ట్రప్రభుత్వం ఏం అభివృద్ధి చేసిందో మంత్రి బొత్స ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాట ుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల కబ్జాల్లో వైసీపీ ముఖ్యనేతల హస్తముందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల పనితీరు వల్ల విశాఖలో పర్యాటకం పడకేసిందని ఎద్దేవా చేశారు. రుషికొండ రిసార్టు రహస్యం ఏమిటో బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు చెందిన ఆస్తులను 22ఎ నిషే ధిత జాబితాలో పొందుపరిచి క్రయ విక్రయాలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దండుబజారులో 40ఏళ్ళుగా నివాసముంటున్న బడుగు, బలహీనవర్గాల వారిని వక్ఫ్ పేరిట అనుమతులు నిరాకరిస్తునా న్నరని ఆందోళన వ్యక్తంచేశారు. దాదాపు జిల్లాలో 30వేల మందిని ఇదే సమస యతో వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. అయితే సామాన్యులను 22ఎ పేరిట మిగతా11లో

## మహిళా సాధికారత ఆర్థిక అభివృద్ధి జగనన్న ధ్యేయం

**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**



అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

వైయస్సార్ చేయూత వారోత్సవాలు భాగంగా గోపాలపట్నం హైస్కూల్ గ్రౌండ్ నందు భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ నేటి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మహిళా సాధికారత ఆర్థిక అభివృద్ధి జగనన్న ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి గుడివాడ అమర్నాధ్, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ మేయర్ జీవీఎంసీ జియ్యాని శ్రీధర్, కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, పివి సురేష్, స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, కోణతాల సుదా, బల్ల లక్ష్మణరావు వార్డు ఇన్‌చార్జిలు పుర్రె సురేష్, ఆడారి శ్రీనివాసరావు చుక్కా ప్రసాదరెడ్డి, దొడ్డి కిరణ్, సామాదుల సురేష్, నమ్మి శ్రీను, మహిళా సాధికారత ఆర్థిక అభివృద్ధి కొరకు వైయస్సార్ చేయూత పథకం ప్రారంభించబడింది. 175కు 175స్థానాలు గెలుపే మన ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపే విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి బాట అని అన్నారు. వైయస్సార్ చేయూత పథకం 8,746మంది మహిళలకు సుమారు 16కోట్లు రూపాయలు సొమ్ము మంజూరైంది, సభలో వక్తలు మాట్లాడుతూ ఆనంద్‌కుమార్ సేవ భావాన్ని ఆయన చేస్తున్న సేవలను మిగతా11లో





## 86వ వార్డులో పంచమి పూజా హోమంలో పాల్గొన్న దామా దంపతులు



అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

శుభకృత్ నామసంవత్సర దసరా మహోత్సవాలలో భాగంగా శుక్రవారం కుర్మన్నపాలెం 86వ వార్డులో శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయంలో నిర్వహించిన పంచమి పూజ హోమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు దంపతులు ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు.



## సీజనల్ జ్వరాలపై గ్రామాలలో అవగాహన

**పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి 10సచివాలయాలలో శుకృవారం ఫ్రైడే డ్రైడే సంధర్భంగా అవగాహనా శిబిరాలు యాంటీలార్వాఆఫరేషన్లు నిర్వహించామని వైద్యాధికారిణి పికావ్య తెలియచేసారు. మలేరియాసబ్‌యూనిట్ ఆఫీసర్ పిఎంఆర్‌పి నాయుడు సూచనల మేరకు హెల్తుసూఫర్‌వైజర్ డిసూర్యనారాయణ, హెల్తువిజిటర్ ఎస్‌రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పాల్తేరు అంకంపేట గ్రామాలలో యాంటీ లార్వాఆఫరేషన్ నిర్వహించామని తెలిపారు. అనంతరం రామాలయం వద్ద సీజనల్ జ్వరాలపైఅవగాహనా శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్‌పిఎన్‌విఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇంటిపరిసరాలు పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు. నీటినిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఫ్రిడ్జివెనుక తొట్టెలు,కొమ్మరిబొండాలు, ఫ్లవర్‌వాజ్‌లు, ఎయిర్‌కూలర్లు, రుబ్బుకోళ్ళు, టైర్లు, సిమెంటు గోళాలు,పూలకుండీలలో నీరునిల్వలు ఉండరాదన్నారు. డెంగీ, చెకెన్ గున్యా, మలేరియా,ఫైలేరియా మెదడు వ్యాపు జ్వరాలు రాకుండా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనిఈతరహా జాగ్రత్తలు అంతా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో పాల్తేరు 2 సచివాలయంసిహెచ్‌ఒ కెగ్లోరి, హెల్తుసెక్రటరీ సిహెచ్‌వి ఉమామహేశ్వరి, ఆశాకార్యకర్తలు, గ్రామపెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగిస్తే ఉద్యమిస్తాం

**పాయకరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



ఆరోగ్యవిశ్వవిద్యాయానికి ఉన్న దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరును తొలగించి వైఎ స్సార్ పేరుపెట్టడం పట్ల నిరసిస్తూ రాష్ట్రతెలు గుదేశం పార్టీ ఆదేశాలమేరకు ప్రతినియోజక వర్గాలలోరిలే నిరాహారదీక్షలు చేపడుతున్నారని అక్టోబర్ 1వతేదీన పాయకరావుపేటలోకూడా రాష్ట్ర టిడిపిమహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈదీక్షలు చేపడుతున్నట్లు టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు. శుకృవారం దీక్షలు చేపట్టనున్న స్థలాన్ని పార్టీనాయకులుకార్యకర్తల సమక్షంలో పరిశీలించి టెంట్లువేసే కార్యక్రమాలు చేపట్టారు. ఈసంధర్భంగాపెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడుతూ రిలేనిరాహారదీక్షకు టిడిపి శ్రేణులంతా తరలిరావలసింది గాపిలుపుఇచ్చారు. ఎన్టీఆర్‌పేరును యధావిదిగా ఉంచాలని తొలగిస్తే ఉద్యమాలు చేపడతామనిప్రభుత్వచర్యలు ఎండగట్టారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, యాళ్ళవరహాలబాబు, లెక్కలగోవిందు, చింతకాయలరాంబాబు, కాశీవిశ్వనాధం, గారాకృష్ణప్రసాద్, వంకారమణ,జూరెడ్డిప్రసాద్, చిక్కాలశ్రీను, వేములపూడిఅప్పారావు, కట్టాశ్రీను, పద్దు, ఆది, రావాడగోవిందరెడ్డితదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయసంస్థ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది

### చైర్‌పర్సన్ కొండా రమాదేవి

**పాయకరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



ప్రభుత్వం గ్రంధాలయాల అభివృద్ధికి పెద్దపీటవేసిందని త్వరలో 65లక్షల నిదులతోపుస్తకాలను కొనుగో లుచేసి గ్రంధాలయాలకు సరఫరా చేయడం జరుగుతుందనిఆసంస్థ చైర్‌పర్సన్ కొండారమాదేవి అన్నారు. శిదిలావస్థలో ఉన్న గ్రంధాలయాలకు నూతనభవనాలమంజూరు, మరమ్మత్తులు వంటివి చేపట్టడం జరుగుతుం దన్నారు. శుకృవారం పాయకరావుపేటలో గ్రంధాలయాధికారిగా విదులు నిర్వహించిన ఆచాళ్ళ వీరవెం కటసత్యసూర్యనారాయణమూర్తి స్వచ్ఛందపదవీవిరమణ పొందిన సంధర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆమె పాల్గొన్నారు. అంకితభావమే ఉద్యోగుల పనితీరుకు కొలమానంగా చెప్పారు. ఈకార్యక్రమంలో వైస్సార్‌పార్టీ రాష్ట్రఅధికారప్రతినిది కొండారాజీవ్, జిల్లాగ్రంధాల యసంస్థ మాజీచైర్మన్, బీజేపీరాష్ట్రకార్యవర్గసభ్యులు తోటనగేష్, జిల్లాగ్రంధాలయసంస్థ కార్యదర్శి వెంకటరావు, జెడ్పీటీసి లంకసూరిబాబు, ఎంపిపి ఇసరపుపార్వతి, వైస్‌ఎంపిపి ధనిశెట్టిమాధవి, మార్కెట్‌యార్డుకమిటీ ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాసరావు, వైకాపా మండల పార్టీఅధ్యక్షుడు ధనిశెట్టిబాబూరావు, పట్టణపార్టీ అధ్యక్షులుదగ్గు పల్లిసాయిబాబా, కాంగ్రెస్‌పార్టీరాష్ట్రఅధికారప్రతినిది జగతాశ్రీనివాస్, టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, నారపురెడ్డిపద్మావతి, గ్రంధాలయశాఖ ఇంచార్జి వామాలలక్ష్మణరావు,యజ్ఞవల్కశర్మ, ఎన్‌విఎస్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉషూ బాక్సింగ్‌లో అదరగొట్టిన గురు శిష్యులు

**చోడవరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



ఈ నెల 28వ తేదీన గుంటూరు నల్లపాడులో నిర్వహించిన ఎనిమిదవ రాష్ట్రస్థాయి సీనియర్ ఉషూ బాక్సింగ్ పోటీలలో చోడవరానికి చెందిన పుల్లేటి గణేష్, గౌరీపట్నానికి చెందిన సాయిలక్ష్మీ బంగారు పతకాలు సాధించి వచ్చేనెల జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్‌లో జరిగే నేషనల్ ఛాంపియన్‌షిప్‌కి ఎంపిక అయ్యారని రాష్ట్ర ఉషూ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మోహన్ ముత్యాలరావు, తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ బాపిరాజు, వైస్ ప్రెసిడెంట్ నరసింహరావు, బాక్సింగ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, నేషనల్ రిఫరీ నోముల వెంకటేష్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. చోడవరానికి చెందిన క్రీడాకారులు నేషనల్ ఛాంపియన్‌షిప్‌కి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో కనకదుర్గమ్మ

**చోడవరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా చోడవరంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ విజయ కనకదుర్గమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రి 6వ రోజు సందర్భంగా శుక్రవారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుంచి అమ్మవారికి పంచామృతాలు, సహస్ర నిమ్మకాయలు తోను శ్రీ సూక్త పూర్వకముగా కుంకుమ అభిషేకాలు, అనంతరం వేద పండితుల చే హోమం నిర్వహించినట్టు దేవస్థానం ప్రధాన అర్చకులు పి.శివకుమార్ శర్మ తెలిపారు. నవరాత్రుల్లో దుర్గాదేవి ఆరవ రోజు అవతారమైన శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి ఆరోగ్యానికి మనోభీష్టానికి, ధైర్యానికి అఖండ తేజస్సుకు ప్రతీక అని ఆలయ అర్చకులు తెలియజేశారు. మోటారు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 75ఏళ్లకు పైబడి పాత బస్టాండ్ ఆవరణలో స్థాపించిన శ్రీ విజయ కనకదుర్గాదేవి ఆలయంలో నిర్వహించే ఆధ్యాత్మిక దైవిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చోడవరం, మాడుగుల, చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి భక్తులు అక్కడకు విచ్చేస్తారని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## వ్యవసాయ మంత్రిని కలిసిన బెన్నవోలు సర్పంచ్ మూడెడ్ల

**చోడవరం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని సాలువ, పుష్పగుచ్ఛంతో అనకాపల్లి జిల్లా చోడవరం మండలం బెన్నవోలు సర్పంచ్ మూడెడ్ల శంకరరావు సన్మానించారు.

## దస్తావేజ్ లేఖరుల పెన్‌డౌన్

**నర్సీపట్నం, సెప్టెంబరు 30, ప్రభాతవార్త**

నర్సీపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని దస్తావేజ్ లేఖరులు పెన్‌డౌన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏపీ ప్రభుత్వం 2022 అక్టోబరు 2వ తేదీ నుంచి ఎంపిక చేసిన సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించనుంది. ఇందుకు నిరసనగా దస్తావేజ్ లేఖరులు పెన్‌డౌన్ కు పూనుకున్నారు. సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేయడం వలన విలువైన కోట్లాది ఆస్తులకు సంబంధించిన దస్తావేజులు తప్పుగా నమోదు జరిగినట్లయితే ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం వుంది. అలాగే దస్తావేజ్ లేఖరుల వృత్తి కనుమరుగయ్యే అవకాశం వుంది. దస్తావేజ్ లేఖరులు మనుగడకు జీవన భృతికి ఇబ్బందులు వచ్చే అవకాశం వున్నందున రిజిస్ట్రేషన్లను దస్తావేజ్ లేఖరులే రాసి ఇచ్చే పద్ధతిని అమలు జరుపుతాము కోరుతున్నట్టు నర్సీపట్నం దస్తావేజ్ సంఘం ఒక ప్రకటనలో తెలియజేసింది. దస్తావేజుల సంఘం రాష్ట్ర నాయకులు పిలుపుమేరకు ఒకరోజు పెన్‌డౌన్ అక్టోబరు 1వ తేదీ శనివారం నిర్వహించనున్నామన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వీరంగా ప్రత్యేకంగా తమకు సహకరించాలని కోరారు.

## నాడు-నేడు పనులు పరిశీలించిన కార్పొరేటర్ పి.వి.

**సింహాచలం, ప్రభాతవార్త**



98వార్డు కార్పొరేటర్ గత రెండురోజులుగా వార్డులో పాఠశాలదివిపరం, విజినిగిరిపాలెం పాఠశాల నాడు-నేడు పనులను పరిశీలించారు. పాఠశాల నాడు-నేడు పనులను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులకు పనులు నాణ్యత లోపించకుండా చూడాలి అని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ పి.వి. నరసింహం మాట్లాడుతూ పాఠశాల జరుగు కార్యక్రమాలను యూనిఫామ్ బుక్ చేస్తున్న స్కూల్ కమిటీ సభ్యులకు వివరించాలి అని తెలిపారు. నాడు-నేడు పనులలో విజినిగిరిపాలెం నాణ్యత లోపించింది అని స్థానికులు ఆరోపణతో పరిశీలించడం జరిగింది అన్నారు. నాడు-నేడు పనులలో ఇటువంటి అవకతవకలు జరిగిన సహించను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,కమిటీ చైర్మన్ ,సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌ఏసిపి రాష్ట్ర ఏజెన్సీ కమిటీ అధ్యక్షురాలు కృష్ణకుమారికి ఘన సన్మానం

**అరకులోయ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా లో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర ఏజెన్సీ కమిటీ అధ్యక్షురాలు కె కృష్ణకుమారికి ఘన సన్మానం జరిగింది. శుక్రవారం స్థానిక ఏబిసి చర్చి లో మానవ హక్కులకు సంబందించిన సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న హెచ్‌ఆర్‌ఏసిపి చైర్మన్ రాకేష్ నాయక్, అల్లూరి జిల్లా అధ్యక్షులుగా పి ధర్మ ను నియమించగా, సంఘం సభ్యునిగా ఉన్న డి మహేష్ కు ఐడి కార్డును అందజేసారు. అంతకు ముందు మన్యంలో విశేష సేవలు అందిస్తున్న రా ష్ట్ర ఏజెన్సీ కమిటీ అధ్యక్షురాలును చర్చిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మానవ హక్కుల నేర నిరోధక సంఘం తరుపున ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేసారు. కాగా సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన పి ధర్మను ఆమె ఇతర నాయకులు, ప్రతినిధులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఏసిపి రాష్ట్ర ఏజెన్సీ కమిటీ కన్వీనర్ కె రవీంద్ర, సభ్యులు పి సింహాచలం పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

**గొలుగొండ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



పర్యావర్ణ సమతుల్యతను కాపాడేందకు చెట్లు ఏందో దోహదపడతాయని జెడ్పిటీసీ సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. అటవీ శాఖ అధ్వర్యంలో మెక్కల నాటే కార్యక్రమంను అయన ప్రారంభించారు. నర్సీపట్నం సోషల్ ఫారెస్టు అధ్వర్యంలో చీడిగుమ్మల నుండి అరిల్లోవ అటవీ ప్రాంతం వరకు రోడ్డుకు ఇరువైపులా మెక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మెక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించి పెంచి పెద్దవి చేయాలని అటవీ శాఖ సిబ్బందికి జెడ్పిటీసీ సూచించారు. అలాగే ఇప్పటికే వాతావర్ణంలో వస్తున్న మార్పులకు పంటలు పకాంలో వేయలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. పర్యావర్ణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మెక్కలు నాటి సంరక్షణ చేసేలా ప్రోత్సహించాలన్నారు. అలాగే వర్షాలు అఖరి దశలో నాటుతున్న మెక్కలకు సంరక్షణ,నీటి సదుపాయం,రక్షణ ఏర్పాటు భాద్యత అటవీ శాఖ చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ఓ భాగ్యలక్ష్మి,సర్పంచ్ చిన్నబ్బాయి,ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు,వైస్ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ,చీడిగుమ్మల పిఎసిఎస్ అధ్యక్షులు రామకృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షులు గండి శ్రీను,కామిరెడ్డి వరహాలబాబు,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద కేంద్రాలు వినియోగంలోకి తేవాలి..

### పారిశుద్యం మెరుగుపడాలి : డిఎల్‌పిఓ మూర్తి

**గొలుగొండ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



పంచాయితీల అధీనంతో చెత్త నుండి సంపద కేంద్రాలను నియెగంలోకి తీసుకు రావాలని డివిజినల్ పంచాయి తీరాజ్ అధికారి మూర్తి కార్యదర్సులను అదేశించారు. ఎఎల్ పురం సంపద కేంద్రాన్ని అయన శుక్రవారం అకస్మిక తనిఖీ చేసారు. కేంద్రాలు వినయెగంపై నిర్లక్ష్యం తగదన్నారు. అలాగే పారిశుద్యం మరింత మెరుగు పడాలని మేజర్ పంచాయితీలో ఇలా అరాకోర పనులు చేయవద్దన్నారు. ఇప్పటికే కురుస్తున్న వర్షాలకు ఇబ్బందులు ఏదురవుతున్నాయని వాటిని అధికమించేందకు పారిశుద్యం మెరుగుపడాలని సూచింంచరు. సంపదకేంద్రాలు పరిస్థితిపై అరాతీసారు. ఇఓపిఆర్‌డి రఘురాంలో మాట్లాడి పంచాయితీల్లో పారిశుద్యం పనులు నిర్వహణ సిబ్బంది పనితీరు అరాతీసారు. ఈకార్యక్రమంలో కార్యదర్సి శ్రీనివాసరావు,ఎంపిటీసి బుల్లిప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

## ఎఎల్ పురంలో పౌరహక్కుల దినోత్సవం

**గొలుగొండ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



ప్రతీ పౌరుడుకు రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కులను సద్వినియెంగం చేసుకోవాలని సర్పంచ్ లోచుల సుజాత అన్నారు. స్ధానిక దళిత వాడలో ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతీ పౌరుడు తమ హక్కులు భాద్యలు సమానంగా స్వీకరించాలన్నారు. ఏదుట వారికి ఏటువంటి బంగంకల్గ కుండా చూడాల్సిన భాద్యత తోటి పౌరుడిగా ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అనతరం ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతీ నెల 30తేదీన పౌరహక్కుల దిన్సోవం నిర్వహించి అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. అన్ని శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగా కల్పించ బడిన హక్కులను వివరించి వాటిలో లోపాలను సరిచేయడం జరుగుతుందన్నారు. అలాగే కాలనీల్లో నివాసం ఉండేవారు ప్రతీ ఒక్కరు తోటివారి పట్ల సమన్యంగా మెలగాలని సూచించారు. స్ధానికంగా కల్పిస్తున మౌలిక వసతులపై కాలనీ ప్రజలతో మాట్లాడారు. తాగునీరు వసతి సరఫరా గేర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎం అప్పారావు,అర్ఐ నాగరాజు,ఎఎస్ఐ,కార్యదర్సి శ్రీనివాసరావు,విఅర్ఓ పద్మా,కాలనీ పెద్దలు కాకర రమేష్,శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖలో బదిలీ సిబ్బందికి వీడ్కోలు సమావేశం

**గొలుగొండ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



కృష్ణాదేవిపేట అటవీ రేంజ్ పరిదిలో కోయ్యూరు సెక్షన్‌లో పనిచేసి బదిలీపై వెళుతున్న సిబ్బందిని రేంజ్ కార్యాలయంలో ఘంగా విడోక్కలు పలికారు. బదిలీపై వెళుతున్న సెక్షన్ అధికారి కె సింహద్రి,బంగారుపేట ఇన్‌చార్జు గార్డుగా పనిచేసిన అర్ రాకేష్‌కుమార్‌లను రేంజర్ సుంకర వెంకటరావు సిబ్బందితో కలసి సత్కరించారు. విధి నిర్వహనలో అకింత బావంతో పనిచేసారని కోనియాడారు. తోటి సిబ్బందితో సమన్యంగా విధులు నిర్వహించి అటవీ సంద రక్షణలో తమ వంతు కృషిచేసారన్నారు. అలాగే ఇక్కడ నుండి బదిలీపై వెళ్ళే చింతపల్లి డివిజన్‌లో చేరి అక్కడ శక్తివంచ లేకుండా పాలుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరువురిని సత్కరించారు. సమావేశంలో తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌లో వైభవంగా ముగిసిన హిందీ మాస వేడుకలు

### హిందీని విశేషంగా అమలు చేయడంలో స్టీల్ కుటుంబాన్ని ప్రశంసించిన సీఎండీ అతుల్ భట్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



సెప్టెంబర్ ఒకటవ తేది నుంచి 30 వరకు ఆర్‌ఐఎన్‌ఎల్ లో హిందీ మాసాన్ని జరుపుకున్నారు. ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు కో సం ఈ నెలలో పలు పోటీలు నిర్వహించారు. అవుట్ స్టేషన్ కార్యాలయాల కోసం , హిందీ దినోత్సవ వేడుకలు సందర్భంగా 14 సెప్టెంబర్ ఆన్‌లైన్ హిందీ వర్క్‌షాపు , ప్రశ్నోత్తరాల పోటీ నిర్వహించారు. సీఓసీసీపి , ఎఫ్ఎంఎస్-1 , సింటర్ ప్లాంట్ , ఇన్‌స్ట్రుమేంటేషన్ డిపార్టుమెంట్‌లో హిందీ ఇంప్లిమేంటేషన్ డే నెల రోజుల పాటు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు , సీఎండీ అతుల్‌భట్ సర్టిఫికేట్లు , జ్ఞాపికలను అందించారు. అవార్డు గ్రహీతలందరినీ ఆయన అభినందించారు. సంస్థలో అధికార భాషను సమర్థవంతంగా అమలుచేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు. అధికారిక పనిలో హిందీని ప్రగతిశీలగా ఉపయోగించుకునే ప్రయత్నాలు కొనసాగాలని, ఏడాది పొడువునా ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో వరుసగా అనేక సంవత్సరాలు మొదటి బహుమతిని అందుకున్నందుకు విశాఖ ఉక్కు కర్మాగార సిబ్బందిని ఆయన ప్రశంసించారు. గత 12 ఏళ్లలో పది సార్లు హిందీ అమలు కోసం జాతీయ స్థాయిలో రాజభాష కీర్తి పురస్కారం ప్రతిష్టాత్మక ఒకటవ బహుమతి , గత సంవత్సరాల్లో ఏడు సార్లు రాజభాషా కీర్తి పురస్కారం ఒకటవ బహుమతిని జాతీయ స్థాయిలో పొందడంలో ఆర్‌ఐఎన్‌ఎల్ సిబ్బంది , అవిశ్రాంతి ప్రయత్నాలను అతుల్ భట్ ప్రశంసించారు. జాతీయ స్థాయిలో అంతర్గత పత్రిక సుగంధ్ కోసం దాని గృహ పత్రిక వర్గం కోసం. గౌరవ అతిథిగా పాల్గొన్న హిందీ టీచింగ్ స్కీం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎం భాషా మాట్లాడుతూ హిందీ అమలు కోసం జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి రాజభాష కర్తి పురస్కారం అలాగే గృహ పత్రిక విభాగంలో ఇన్‌హౌస్ మ్యాగజైన్ సుగంధ్‌కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి రాజభాష కీర్తి పురస్కారం వచ్చినందుకు అందుకున్నందకు ఉద్యోగులను, అధికారిక భాషా అమలు కమిటీకు రెండవ బహుమతి రాజ్‌భాషా కర్తి పుర స్కారం జాతీయ స్థాయిలో అభినందించారు. వివిధ హిందీ కార్యక్రమాలు ఉద్యోగులు, విద్యార్థులు తమ రోజువారీ పనిలో హిందీని స్వీకరించడంలో ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడ్మిన్ జీఎం లలన్ కుమార్ మాట్లాడుతూ రాజ్‌భాషా విభాగం నిర్వహించిన పలు కార్య క్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం హెచ్ ఆర్ , సీఎస్ జి.గాంధీ తో పాటు అనేకమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు లంకెలపాలెంలో జగనన్న చేయూత చెక్కుల పంపిణీ

**పరవాడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త**

మండలంలో జగనన్న 3వ విడత చేయూత లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంను శనివారం లంకెలపాలెంలో నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి అద్యక్షులు బొద్దపు చిన్నారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంకు ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పాల్గొని లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చేయూత లబ్దిదారులు పాల్గొనాలని కోరుతున్నానని అన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో భవాని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ

**పరవాడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త**



అన్ని ధానాల్లో కన్న అన్నదానం మిన్న అని మాజి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద గ్రామ తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో భవాని మాల ధరించిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బండారు అప్పలనాయుడులు పాల్గొని అన్న దాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాసవరపు అప్పలనాయుడు, పైల జగన్నాధరావు, అట్టా సన్యాసి అప్పారావు, వియ్యపు చిన్నా, కార్యక్రమ నిర్వాహకులు స్థానిక తెలుగు యువత నాయకులు పైల పైడంనాయుడు (బుజ్జి), పైల కృష్ణ, గండి మహేష్, వర్రి చంద్రశేఖర్, పోతల గోపి, గణపర్తి ఈశ్వరరావు, తేలు చలపతిరావు, చుక్క వెంకటరావు, పైల సత్తిబాబు , పలువురు భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి సన్మానం





**నక్కపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపంలో శుకృవారం శ్రీపాదప్రణవ్‌రాంను అప్పారావుదంపతులు భవానీదీక్షారుల సమక్షంలో రాష్ట్రకార్పోరేషన్ డైరెక్టర్ వీసంరామకృషఘనంగా సన్మానించారు. గురువారం భవానీదీక్షాపరులు 300మందికి ఉచితభికపఏర్పాటుచేసారు. ముందుగా అమ్మవారికి భవానీలు పూజా కార్యక్రమాలు నిర్వహించారుఅనంతరం దుశ్వాలువాతో భిక్షదాతలను రాష్ట్రకార్పోరేషన్ డైరెక్టర్ వీసంరా మకృష్ణ, వీసంశ్రీను తదితరులు సత్కరించారు.

## 79వ వార్డులో దోమల నివారణకు ఫాగింగ్

**లంకెలపాలెం, సెప్టెంబర్30, ప్రభాతవార్త**



జీవీఎంసీ 79వ వార్డులో లంకెలపాలెంలో ఏరియాలో దోమల నివారణకు ఆ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ దగ్గరుండి ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల డెంగూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## 2వ స్త్రీమూర్తులందరికి పసుపు కొమ్ముల వాయినం

**గాజువాక, సెప్టెంబర్30, ప్రభాతవార్త.**



శ్రీశ్రీశ్రీ బాలత్రిపుర సుందరి దుర్గ పంచప్రాణేశ్వర మహాశక్తి పీఠము నందు విజయదశమి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం బాలాత్రిపుర సుందరిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ప్రతీ రోజు అమ్మవారికి దివ్యమైన అలంకరణతో 10రోజులు పది దేవతామూర్తులుగా అలంకరించి కుంకుమార్చనలు, అభిషేకాలు, వేద పారాయణాలు నిర్వహిస్తున్నారు. జూన్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరుకు జరిగిన లలిత అమ్మవారి వెయ్యి నామాలతో ఒక్కొక్క నామానికి పసుపు కొమ్ముతో వెయ్యి నామాలతో వెయ్యి పసుపు కొమ్ములు అమ్మవారికి పూజిస్తూ 108రోజులు జరిగిన లక్ష ఎనిమిది వేల పసుపు కొమ్ములు అమ్మవారికి పూజించి అక్టోబర్ 2వ తేదీ మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి అవతారం రోజున ఉద్యాపన చేసి స్త్రీమూర్తులకు, కన్యలకు(5సంవత్సరాలు పైబడిన వారు ఎవరైనా) పూజించిన పసుపు కొమ్ములు, స్టీల్‌పళ్లెము, తాంబూలం, పసుపు, కుంకుమ, పండ్లు వాయినముగా ఇవ్వడం జరుగుతుందని కావున భక్తులందరూ వాయినము తీసుకొని అన్నముతో అమ్మవారికి అభిషేకించిన ప్రసాదమును భోజనం చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఐశ్వర్యంలో ఉండాలని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బాలత్రిపురేంద్రస్వామి కోరారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఇప్పటి వరుకు ఇటువంటి పూజ ఎక్కడ జరగలేదని అందుచేత భక్తులందరూ వచ్చి వాయనం తీసుకోవల్సిందిగా ప్రార్దిస్తున్నామని ఎందుకంటే ఈ పూజ వైదిక పద్దతిలో జరుగుతంది కాబట్టి అక్టోబర్ 2వ తేదీ 10గంటల నుంచి 10.30నిల వరుకు మాత్రమే వాయినం అందజేయడం జరుగుతందని అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేసామని చెప్పారు

## ప్రత్యేక అలంకరణలో దుర్గమ్మ

**గాజువాక, సెప్టెంబర్30, ప్రభాతవార్త.**



నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కణితి గవరవీధిలో ఉన్న శ్రీకనకదుర్గ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని కాయగూరలతో శాకాంబరిగా ఎంతో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ బొండా జగన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజన్‌రాజు, సత్తిబాబు, రాంబాబు, సూరిబాబు, రాజేంద్ర, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు చోట్ల బీజేపీ ప్రజాపోరు సభ





**గాజువాక, సెప్టెంబర్30, ప్రభాతవార్త.**

గాజువాక జీవీఎంసీ 86వ వార్డు కూర్మన్నపాలెం ముస్తఫా సెంటర్ మార్కెట్ దగ్గర బీజెపి ప్రజాపోరు సభ జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రజా వ్యతిరేకపాలనకు స్వస్తిపలికి బీజెపికి పట్టం కడితే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, 86వ వార్డు అధ్యక్షులు రమణారావు, కార్యదర్శి కృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు వెంకటరావు, గీతాసింగ్, నాయకులు నీవేణి, వాసు తదితరులు పాల్గొన్నారు. గాజువాక 70వ వార్డు వాజ్‌పయ్‌నగర్‌లో సీనియర్ నాయకులు బాటా శ్రీను ఆధ్వర్యంలో బీజెపి ప్రజాపోరు సభ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, విజయబాబు పాల్గొన్నారు. అతిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక, దుర్మార్గపాలన సాగుతుందని ప్రజలకు సుపరిపాలన కేవలం బీజెపి వలనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, గూటూరు శంకర్‌రావు, పావని, పుష్పలత, పల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.



**విశాఖ విచ్చేసిన వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి మర్యాదపూర్వకంగా కలిశారు. -గాజువాక, ప్రభాతవార్త**

## ధనలక్ష్మీ అమ్మవారి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

### అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్‌నాథ్

**గాజువాక, సెప్టెంబర్30, ప్రభాతవార్త.**





గాజువాక ఆర్యవైశ్య సంఘం, కన్యకాపారమేశ్వరి ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యలక్ష్మీ పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు మంత్రిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి అర్చకులచే ఆశీర్వచనం చేయించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఈ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, కార్పొరేటర్లు బొద్దు నర్సింహపాత్రుడు, ఉరుకూటి చందు, మహ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

**వెండి చీరలో రాజరాజేశ్వరిదేవీ అలంకరణలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు. -గాజువాక, ప్రభాతవార్త**



## అయోధ్య శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్





అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఎంతో పవిత్రమైన పణ్యక్షేత్రం శ్రీరాముని జన్మ స్థలం అయోధ్యలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూకజ అనంతరం వేద పండితలు ఆశీర్వదించి తీర్థప్రసాదములు అందజేశారు. అదేవిధంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హనుమాన్ గుడి ఆలయం సందర్శించి తదనంతరం ఆలయ పీఠాశిపతి కళ్యాణ్‌దాస్ మహారాజ్ ఆశీస్సులను పొందారు. కళ్యాణదాస్ మహారాజు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌కి సాలువా వేసి స్వామి వారి ప్రతిమను బహుక రించారు. ఎమ్మెల్సీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషాలతో ఆయారారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీదుర్గాదేవి నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్న కెకె రాజు

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



శ్రీ దుర్గాదేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకర్గంలోపలు ఆలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని అన్నసమారాధన కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. 24వ వార్డు రేసపువాని పాలెంలో శ్రీ భూలోకమాత అమ్మవారు ఆలయం వద్ద గ్రామకమిటి ఆధ్వర్యంలో సమారాదన కార్యక్రమం జరిగింది. 51వ వార్డు వుడాకోలనీలో శ్రీకనకమహాలక్ష్మీ ఆటో స్టాండ ఆధ్వర్యంలో అన్నసమారాదన జరిగింది, ఈకార్యక్రమం లో మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, రెయ్యి వెంకటరమణ, బిపిన్ జైన్, సీనియర్ నాయకులు పైడి శ్రీను, రాజంరాజు, విశ్వనాధరాజు, అంబటి శైలాష్, మహేశ్వరరెడ్డి, గురుమూర్తి రెడ్డి, మురళిక్రిష్ణ రెడ్డి, వినోద్, శ్యామ్, గణేష్, శ్రీ భూలోకమాత అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ కనకమహాలక్ష్మీ ఆటో స్టాండ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 'గ్రేటర్' స్థాయి సంఘంలో 14 అంశాలు ఆమోదం

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మేయర్, స్థాయీ సంఘం ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన శుక్రవారం జీవీఎంసీలో స్థాయి సంఘం సమావేశమందిరంలో 'స్థాయీ సంఘం' సమావేశం జరిగింది. 13 అంశాలు, రెండు అంశాలు టేబుల్ అజెండాతో జరిగిన సమావేశంలో ఒక అంశాన్ని మాత్రం వాయిదా వేశారు. మొత్తం 14 అంశాలను కూడా ఆమోదించారు. ఈ అంశంలో అత్యధికంగా అంశాలు నామినేటెడ్ పనులకు సంబంధించినవి అంశాలే కావడం విశేషం. ఈ అంశాలన్నింటినీ స్థాయీ సంఘం సభ్యులు ఆమోదించారు. ప్రధాన అజెండాలో మూడో అంశంగా పొందుపరిచిన నిరాశ్రయుల వసతి గృహములు అంశాన్ని మాత్రం వాయిదా వేసినట్లు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వివరించారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు జీవీఎంసీ కార్యదర్శి నల్లనయ్య, ఎగ్జామినరల్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, జోనల్ కమిషనర్లు ఆర్జీవి కృష్ణ, ఎంఏహెచ్ఓ డాక్టర్ కిషోర్, ఎసీపీ మహాపాత్రో, ఈఈలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కాదు... సేవ చేసే మమకారమే..

### నిరూపించిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ కొండా రమాదేవి

విశాఖపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



ఛైర్‌పర్సన్ అంటే అధికారం కాదు... సేవ చేసే మమకారం అని నిరూపించారు కొండా రమాదేవి. ఆమె ఎవరో కాదు... జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ కొండా రమాదేవి. హోదా దర్పమనేది లేకుండానే.. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరితోనూ సాధారణ వ్యక్తి మాదిరిగానే మమేకమవుతూ వుంటారు. జిల్లా మొత్తం ప్రోటోకాల్, నిత్యం సమీక్షలు, తీర్మానాలు నిర్ణయాలు చేస్తూ గ్రంథాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నారు కొండా రమాదేవి. అయితే... శుక్రవారం పాయకరావుపేట ప్రాంతంలో జరిగిన ఓ కార్యక్రమంలో అందర్నీ ఆశ్చర్యపరిచే సంఘటన చోటుచేసు కొంది. జిల్లా గ్రంథాలయ సంస్థలో 35 ఏళ్ళు పాటు పనిచేసిన లైబ్రేరియన్ మూర్తి స్వచ్ఛంద పదవి విరమణ పొందిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో... మూర్తి దంపతుల పాదాలకు సాష్టాంగ ఆ సంస్థ ఛైర్‌పర్సన్ కొండా రమాదేవి నమస్కరించడంతో అందర్నీ ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. ఆ వృద్ధ దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు. మనసారా ఛైర్‌పర్సన్ కొండా రమాదేవిని మనసారా ఆశీర్వదించారు. ఛైర్‌పర్సన్ అంటే పెత్తనం అనుకునే ఈ రోజుల్లో... సాధారణ ఉద్యోగి పాదాలకు నమస్కరించడం కొండా రామాదేవిలోని ఎంత ఎదిగిన ఒదిగి ఉండే తత్వం నిలువెత్తు నిదర్శనమని ప్రజలు కొనియాడడం విశేషం.

## అన్నపూర్ణ అలంకరణలో దుర్గాదేవి అమ్మవారు

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



దుర్గగుడిలో ఘనంగా కుంకుమార్చనలు విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో 47వ వార్డు మధుసూదన నగర్‌లో వేంచేసి వున్న శ్రీ లక్ష్మీ గణపతి శ్రీకనకదుర్గా అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు అన్నపూర్ణ అవంతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చాన నిర్వహించారు. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టులు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం అర్చకులు నరేంద్ర శర్మ పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం లో మధుసూదన నగర్ గ్రామ అధ్యక్షులు కలిమిరెడ్డి అప్పారావు, ఆలయం చైర్మన్ శీరంశెట్టి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### 43వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వంలో కెకె రాజు

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు వెంకటరాజునగర్ సచివాలయం అక్కయ్యపాలెం జగన్నాధపురం, సంఘం, ఆఫీసు ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీతో కలిసి పర్యటించారు. ఈక్యార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చివరి లబ్ధిదారులని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం మొత్తం 175నియోజకవర్గాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా ప్రజలు సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధులు తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందని తద్వారా ఆయా సమస్యలను పరిస్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, కోఆప్షన్ మెంబ్ సేనాపతి అప్పారావు, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు పైడి రమణ,నీలిరవి, కెవపి రత్నాకర్ డైరెక్టర్ రాయుడు శ్రీను, నూకరాజు, 43వ వార్డు నాయకులు జక్కంపూడి సత్యనారాయణ, మళ్ళా శివ ఖాదర్ నాయుడు, యం గోపి, ఎన్ పి యస్ నాయుడు, సీనియర్ నాయకులు గంగా మహేష్, చిరంజీవి హరిపట్నాయక్ షేఖ్‌బాబ్జి, రామలక్ష్మీ, చిన్నా రాఘవులు, కృపా, సునీల్, సుజాత, నేపాల్, శ్రీను, నాయుడు, దుర్గా సచివాలయం సిబ్బంది వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 'దర్పం' దరిచేరనియ్యని తండ్రి, తనయ!

### ప్రజల కష్టాల్లో మేమున్నామంటూ అభయం -'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో బూడి, ఆయన తనయ అనురాధకు ప్రజల బ్రహ్మరథం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)




ఆయన నిజాయతీకి నిలువుటద్దం.. తనవద్దకు ఎవరొచ్చినా నేనున్నానంటా రు. కష్టాల్లో భాగస్వామ్యమవుతుం టారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో వున్నా.. 'దర్పం' దరిచేరనివ్వరాయన. ఆయనే బూడి ముత్యాలనాయుడు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుతో పాటు ఆయన తనయ కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ అంటే.. వి.మాడుగుల నియోజకవర్గం ప్రజలకు ఎంతో అభిమానం. పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత వాళ్ళదే. తండ్రి ఉపముఖ్య మంత్రి హోదాలో ఉన్నప్పటికీ... ఆయన కుమార్తె ఈర్లె అనురాధ కూడా 'గర్వాన్ని' దరిచేరనివ్వదు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంపైనే ఆమె దృష్టంతా. ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమ్యలొచ్చినా.. నేనున్నానంటారు అనురాధ. నగరంలోని కెజిహెచ్, విమ్స్ తదితర ప్రాంతాలకు చికిత్స నిమిత్తం వచ్చిన ఆ నియోజకవర్గం ప్రజలే కాదు... జిల్లాలోని వివిధ నియోజకవర్గం ప్రజలకు కూడా అభిమివ్వడమే కాదు... అక్కడికక్కడే వైద్యులతో మాట్లాడుతూ, వారి ఆరోగ్య సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుంటారు ఈర్లె అనురాధ. ఇక ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో.. ఆ నియోజవకర్గంలో విశేష స్పందన వస్తోంది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఆయన తనయ ఈర్లె అనురాధకు 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రతి ఒక్కర్నీ పేరు పెట్టి పలకరిస్తూ... వారందరితో మమేకమవుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ... వైసీపీ బలోపేతం చేపట్టేం దుకు విశేషంగా కృషిచేస్తున్నారు బూడి ముత్యాలనాయుడుతో పాటు ఆయన తనయ ఈర్లె అనురాధ కూడా. ఏ గ్రామానికి వెళ్లినా సరే... ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం కనిపిస్తోంది.




## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు





యలమంచిలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండల తిమ్మరాజపేట సచివాలయం తిమ్మరాజపేట గ్రామంలో శాసన సభ్యులు యు వి రమణమూర్తి (కన్నబాబు) మాజీ డిసిసిబి ఛైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగన్న మూడేళ్ళ పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిస్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమం అనంతరం వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో వాటర ప్రూఫ్ బాగ్ స్ను యువ నాయకులు తేజ చేతులమీదుగా వాలంటీర్లకు అందించడమైనది. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యే కి తేజ కి శాలువాతో సత్కరించి చిరు జ్ఞాపికను అందజేయడం అయింది. ఈ కార్యక్రమంలో యలమంచలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దాన్ ఫౌండేషన్ క్లస్టర్ వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న కెకె రాజు

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు ధర్మా నగర్ లోఒ దాన్ ఫౌండేషన్ మహిళా గ్రూపుల ఆధ్వర్యంలో జరిగిన దాన్ ఫౌండేషన్ క్లస్టర వార్షికోత్స వం వేడుకల్లో ముఖ్య అతిధిగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 55వ వార్డు కార్పొరేటర్ కెవియన్ శశికళ, దుప్పలపూడి శ్రీనివాస్, కెపి రత్నాకర్, వై సిందార్ధ, గంగా మహేష్, వై శ్రీనివాస్, కరుణ, నాగలక్ష్మీ, దాన్ ఫౌండేషన్ అ ధ్యక్షురాలు శైలజ, ధర్మానగర్ క్లస్టర్ మణి నీలవేణి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయలకు 4బి పెన్సిల్ ముల్లుపై పేరు చెక్కి ఆయనకు బహుకరణ

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి అని పుట్టిన రోజు సందర్భంగా 4బి పెన్సిల్ ముల్లును కాయల వెంకటరెడ్డి అని చెక్కి శుక్రవారం ఉదయం ఆయనకు బహుమతిగా గట్టం వెంకటేష్ ఇంజనీరింగ్ ఆర్కిటెక్చర్ చదువుకున్న బహుమతిగా అందజేశారు. నక్కపల్లి మండలం చిన్నదొడ్గిల్లులో నివసిస్తున్నారు. ఆయన 2014లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సు 2017లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు రాష్ట్రీయ గౌరవ అవార్డు 2018రాష్ట్రపతి చేతుల మీదుగా ఉగాది పురస్కారా అవార్డు ఏపీ గవర్నమెంట్ నుంచి తీసుకోవడం జరిగింది. శుక్రవారం సీతమ్మధార వెంకటరెడ్డి కార్యాలయం వద్ద కలిసి బహుకరించారు. నేను మీలానే సామాన్య రైతు కుటుంబ నుంచి వచ్చాను, మీరు నాకు ఇన్స్పిషన్, నేను తెలియదు కాని నేను మీకు వీరాభిమానిని అని తెలిపారు. ఈనేపథ్యంలో కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది ఏది లేదు అన్నది నా ఉద్దేశ్యం వెంకటేశ్ నువ్వు ఇంకా కష్టపడి మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించి మీ తల్లిదండ్రులకు మన రాష్ట్రానికి దేశానికి కూడా మంచి పేరు తేవాలని కోరారు.



## గీతం ఎన్ఎస్ఎస్ సేవలకు గుర్తింపు.. రెండు రాష్ట్ర అవార్డులు కైవసం

రుషికొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సేవలను గుర్తిస్తూ రాష్ట్ర స్థాయిలో రెండు అవార్డులను రాష్ట్ర ఎన్ఎస్ఎస్ విభాగం అందజేసిందని గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర అవార్డులకు ఎంపికైన ఉత్తరమ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు డాక్టర్ కె ఎమ్ చిస్టి, ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలంటీర్ భవ్యేష్ కుమార్‌లను శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం సమక్షంలో అభినందించారు. విద్యార్థులను సమాజసేవా కార్యక్రమంలో ప్రోత్సహిస్తున్న ఎన్ఎస్ఎస్ ద్వారా గ్రామాలను దత్తత స్వీకరించి మరిన్ని కార్యక్రమాలతో గీతం పేరు తేవాలని వైకస్ ఛాన్స్‌లర్ సూచించారు. కార్యక్రమంలో గీతం ప్రో వైస్ ఛాన్స్‌లర్ (కేంపస్ లైఫ్) ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## గీతం బిజినెస్ స్కూల్ సాంస్కృతిక ఉత్సవం

రుషికొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ కోర్సుల అభ్యసిస్తున్న విద్యార్థులు శుక్రవారం సాంస్కృతిక ఉత్సవాన్ని అట్టహసంగా నిర్వహించారు. భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే వస్త్రధారణతో రొంగోలి ముఖ చిత్రకళ, వాణిజ్య క్రీడలు, ట్రెజర్‌హంట్ వంటి పోటీలతో ఆకట్టుకోవడంతో పాటు బాలయోగి కళాప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సంప్రదాయ నృత్యగానాలతో అలరించారు. కార్యక్రమంలో గీతం ప్రోవైస్ ఛాన్స్‌లర్ (కేంపస్ లైఫ్) ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, బిజినెస్ స్కూల్ డీన్ అమిత్‌భద్ర, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రకాల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.



మండలంలోని గునిపూడిలో ఎస్సీ, ఎస్టీ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్న దృశ్యం. (నక్కపల్లి-ప్రభాతవార్త)

## చిన్న పరిశ్రమల ద్వారా ఎక్కువ ఉపాధి

### చిన్న పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది -అక్టోబర్ 9న కోడూరులో ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన -పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లి , ప్రభాతవార్త



చిన్న మధ్య తరమా కంపెనీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహన్ని అందిస్తున్న దని పరిశ్రమల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పెంటకోట కన్వెన్షన్స్‌లో ఏర్పాటు చేసిన సూక్ష చిన్న మధ్య తరహా పరిశ్రమల వాణిజ్యాభివృద్ధి ఉత్పత్తి ఆవిష్కరణ సాంకేతిక అభివృద్ధి ఉత్పత్తి ఆవిష్కరణ సాంకేతిక అభివృద్ధి వర్క్‌షాప్‌ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న పరిశ్రమల ఏర్పాటు తక్కువ ఖర్చుతో కూడుకొని ఎక్కువ మందికి ఉపాధి లభిస్తాయన్నారు. అంతేకాకుండా అనేక అనుబంధ పరిశ్రమలకు అవకాశం లభిస్తుందన్నారు. ప్రభుత్వఇప్పటి వరకు రెండు విడతలుగా రాయితీలను విడుదల చేసిందని మూడో విడతలుగా రాయితీలను విడుదల చేసిందని మూడో విడతగా రూ. 1300 కోట్లను పూర్తిగా చిన్న పరిశ్రమల కే రాయితీగా ఇస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 9వ తేదీన అనకాపల్లి పక్కన గల కోడూరు గ్రామంలో 75 ఎకరాల్లో ఎంఎస ఎంఈ పార్క్ ఆటోనగర్ కు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విశాఖ కేంద్రంగా ఐటీ డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నామని ముందుగా ప్రముఖ సంస్థ ఇన్ఫోసిస్ శనివారం నుండి వేయి మందితో పనిచేయడం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అనకాపల్లి ఎంపీ ఎంఎస్ఎం ఈ కేంద్ర సంఘ సభ్యురాలు డా.బి వెంకటసత్యవతి మాట్లాడుతూ స్వామివివేకానంద చెప్పిన ప్రకారం యువత వారి కాళ్ళపై వాళ్ళు నిలబడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. విదేశాలపై అన్నీ మనమే తయారు చేసుకోవాని ఉద్దేశ్యంతోనే ప్రధాని ఆత్మనిర్భర్ భారత్‌కు పిలుపునిచ్చారన్నారు. యువత ఎక్కువగా గల మనదేశంలో వారి శక్తి సామర్థ్యాలను దేశాభివృద్ధి కి ఉపయోగించుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిన్న పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అనకాపల్లి బెల్లానికి భౌగోళిక గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి మాట్లాడుతూ వర్క్‌షాప్ కు హాజరైన పరిశ్రామికవేత్తలు సలహాలు సూచనలుతో పాటు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి తెలియజేయాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా అభివృద్ధి సమావేశాలలో వాటిని ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో ఎంఎస ఎం సెక్టార్ లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని వెల్లడించారు. జిల్లాలో మానవ వనరులకు కొరత లేదని పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగాలకు సంబందించిన శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఎంఎస ఎంఈ అదనపు అభివృద్ధి కమిషనర్ డి చంద్రశేఖర్ మాట్లాడుతూ సూక్ష్మ మధ్యతరహా పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు రాయితీలు గురించి వివరంగా తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పారిశ్రావికవేత్తల సందేహాలను తెలుసుకొని వాటి పరిష్కార్కానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సమావేశంలో ఎంఎస్ఎంఈ విశాఖపట్నం సహాయ సంచాలకులు జి వి ఆర్ నాయుడు, ప్రెసిడెంట్ ఏ కె బాలాజీ అనకాపల్లి జిల్లాకు చెందిన పారి శ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మాగాంధీ జయంతి వేడుకలకు అన్ని పంచాయితీలు సిద్ధం చేయాలి

### విగ్రహాలకు రంగులు వేయాలి.. పారిశుద్ధ్య కార్యక్రమాలు

పాడేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఈనెల 2వ తేదీన మహాత్మగాంధీ జయంతి సందర్భంగా పాడేరు డివిజన్ గాందీజి జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం 1994 ప్రకారం అలాగే పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు మేరకు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పంచాయితీ కార్యదర్శులను, విస్తరణాధికారులను పాడేరు డివిజన్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆదేశించారు. పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయితీలో నూ గ్రామ శివారు పంచాయితీలో ఏర్పాటు చేసిన గాంధీజి విగ్రహాలకు శుభ్రం చేయడం, రంగులు వేయడం, గాంధీ జీ విగ్రహాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యాక్రమాలు నిర్వాహాణకు తక్షణ చర్యలు చేపట్టాలని డివిల్‌పిఓ కుమార్ స్పష్టం చేసారు.


ప్రభాత వార్త

# రిపోర్టర్లు కావలెను

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

**రిపోర్టర్లు కావలెను**

విశాఖపట్నం సిటీ, పెందుర్తి, హుకుంపేట రిపోర్టర్లు కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-10-2022 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312

## తెదేపా ఆధ్వర్యంలో నిరాహార దీక్ష శిబిరం

**పద్మనాభం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష పద్మనాభం జంక్షన్లో చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరు మార్చే దుశ్చర్యను ఖండిస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూని వర్సిటీ పేరును కొనసాగించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నిర్వహిస్తామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కేదాము మాజీ ఎంపీపీ కే లీలావతి, తెలుగు యువత అధ్యక్షులు కేవీ సత్యనారాయణ పద్మనాభం ఎంపిటీసీ కే లక్ష్మి నియోజకవర్గ లోకేష్ ఫౌండేషన్ కార్యదర్శి కే రాంబాబు యూత్ సెక్రటరీ నల్లి గణేష్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్యం రహదారి సమస్యలపై మంత్రికి వినతి పత్రం: బొబ్బిలి లక్ష్మణ్

**గూడెంకొత్తవీధి(నర్సీపట్నం) సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలో అంతరాష్ట్ర ప్రధాన రహదారిగా పేరొందిన ఆర్‌వి నగర్ నుండి పాలగడ్డ వరకు 74 కి.మీ. రహదారి నిర్మాణ సమస్యపై స్పందించి వేగంగా రహదారి పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారుల, భవనముల శాఖ మంత్రి దాడిశెట్టి రాజకు గూడెంకొత్తవీధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్ వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మన్యం నుండి ఇతర రాష్ట్రాలకు సులభంగా ప్రయాణం చేయుటకు వీలైనటువంటి రహదారి నిర్మాణ పనులు చేయకపోవడం వల్ల కొన్ని వందల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రహదారి సరిగ్గా లేని కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మంత్రికి వివరించారు. మన్యం ప్రాంత సమస్యలపై మంత్రులు దృష్టి సారించి గిరిజన ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## కొడవటిపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం

**కోటవురట్ల(నర్సీపట్నం), సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



కోటవురట్ల మండలంలో కొడవటిపూడి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో అందజేసిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరించారు. నవరత్నాల పథకాలతో పేద ప్రజలందరికి లబ్ది చేకూరిందన్నారు. తొలుత కోటవురట్లలో గ్రీన్ అంబాసిడర్లకు చెత్త తరలించే రిక్షాలు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ చంద్ర శేఖర్, వైస్ ఎంపిపి దత్తుడుబాబు, గ్రామ సర్పంచ్ కోసురు అప్పారావు, సిద్దా బత్తుల సత్తిబాబు, వైకాపా నాయకులు త్రిమూర్తులు, శెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మాత అన్నపూర్ణగా దుర్గాదేవి



**మాధవధార, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాధవధార సీతన్న గార్డెన్స్ శ్రీ కనక మహాలక్ష్మి గాయత్రి దేవి కనక దుర్గ దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు జగన్మాత అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. కుంకుమార్చనలు, పూజలు, అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో జరిగాయి. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ధర్మకర్త సనపల కీర్తి తెలిపారు. ఆలయంలో శ్రీ చంద్రమాన శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధపాడ్యమి సోమవారం 26 సెప్టెంబర్ నుండి ఆశ్వీజ శుద్ధ దశమి 5 అక్టోబర్ బుధవారం వరకు శ్రీ కనకదుర్గా శరన్ నవరాత్రి మహోత్సవములు జరగనున్నాయి. సోమవారం మొదటి రోజున ఉదయం 6:45ని.లకు ఉత్తర నక్షత్రయుత కన్యా లగ్నమందు శ్రీ విఘ్నేశ్వర పుణ్యాహవాచనం, రక్షాబంధనం, సర్వ దేవతా మండప ఆవాహన, శ్రీ దుర్గాదేవి ప్రధాన పూర్ణ కలశ స్థాపన, శ్రీ చండీ సప్తశతి హోమము, మహన్యాస పూర్వక రుద్రాభిషేకము వేదపండితుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పర్వదినములలో శ్రీ కనకదుర్గాదేవి (అమ్మవారు) విశేష అలంకరణముంతో భక్తులకు దర్శనమిస్తున్నారు. 26 సెప్టెంబర్ నుండి 5 అక్టోబర్ వరకు ప్రతీ రోజు ఉదయం 9గం.కు అమ్మవార్లకు క్షీరాభిషేకం, అష్టోత్తర శత కలశాలతో (108) వివిధ నదిజలాలతో, హరిద్రలేపన, సుగంధారి ద్రవ్యములతో అభిషేకములు, భక్తులు స్వహస్తాలతో జరుగును. తదుపరి అమ్మవారి అలంకరణ, స్త్రీలందరితో సాముహిక సహస్ర కుంకుమార్చన జరిపించబడును. ఉదయం 9:30ని. నుండి గణపతి హోమం, శ్రీ చండీ సప్త శతిహోమం, ఏకాదశ రుద్రం, వేదపండితుల ఆధ్వర్యములో జరుగునున్నది. రాత్రి 7గం.ల నుండి అమ్మవారి తిరువీధి మహోత్సవం, దర్బారుసేవ నీరాజనం, మంత్ర పుష్ప వేదస్వస్తి జరుగును. ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీ గాయత్రీ దేవి అమ్మవారికి (మూలవిరాట్) ఉదయం 8.30గం.ల నుండి క్షీరాభిషేకం భక్తుల స్వహస్తాలతో జరుగును. 3 సెప్టెంబర్ సోమవారం మధ్యాహ్నం 12గం.ల నుండి అన్న సమారాధన (నారాయణ సేవ)లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## సీతమ్‌లో విద్యాలయాలలో విద్యార్థినుల సాధికారత

**మాధవధార, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



విద్యార్థినుల సాధికారత ద్వారా అన్ని రంగాల్లోనూ సామాజిక సాంస్కృతిక పురోభివృద్ధి సాధ్యమని తుందని ప్రొ.నాగరాజు ఉద్ఘాటించారు. స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయం యొక్క ఉపకులపతి ప్రొ.ఎన్.నాగరాజు సందర్శించారు. ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ విద్యార్థులలో ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులలో ఆత్మన్యూనతా భావన వలన ఎన్నో అవకాశాలను చేజారుకుంటున్నారని ప్రసంగించారు. ముఖ్యంగా విద్యార్థినులలో ఆత్మ విశ్వాసం పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఈ దిశలో సీతమ్ కళాశాల చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతమైనవని ఆయన ప్రశంసించారు. విద్యార్థులు ఆసక్తికరంగా అడిగిన సందేహాలు అతి చతురతో సమాధానాలిచ్చి ఆకట్టుకున్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల అన్ని రకాల సదుపాయాలను చేకూర్చడానికి ముందుంటుందని విద్యార్థులు ఈ అవకాశాలను అంది పుచ్చుకోవాలని కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు పేర్కొన్నారు. ఈ సభలో సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి రామమూర్తి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తమ్మ ఆలయంలో ఘనంగా లలితా సహస్రనామ పారాయణం

**తగరపువలస,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



తగరపువలస, సంతపేట కొత్తమ్మ దుర్గాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం నల్లి హరిలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక గాయత్రి లలిత సహస్రనామ పారాయణం చేశారు. సాగర్ నగర్ శ్రీ సాయి మహిళా కోలాట బృందం అధ్యక్షురాలు అనుపోజు మాధురి కళాకారులు అధ్యాత్మిక గీతాలకు లయబద్దంగా చేసిన కోలాటం భక్తులను కదిలించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు నందిక రమణ, చెట్ల గురుమూర్తి రెడ్డి, పట్నాల రాము, చెట్ల త్రినాథ్ రెడ్డి, పిట్ట వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసిని రక్షించుకోవాలి : ఏఐటియుసి



**యలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రపంచంలో అగ్రగామి అయిన ఎల్ఐసిని అందరం రక్షించుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు అన్నారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి, ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎల్ఐసి ఆవరణలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాలసీదారుల్లో జీఎస్టి పూర్తిగా తొలగించాలని బోనస్‌రేట్లు పెంచాలని పాలసీదారులు అప్పులపై వడ్డీ రేటును తగ్గించి 9.5% వడ్డీ రేటును ఐదు శాతం లోపు తగ్గించాలని పాలసీదారుల్లో బాండ్లను పాత పద్ధతిని గ్రాంట్ చేసి ఇవ్వాలని ఏజెంట్ ఏజెంట్స్ గ్రాట్ డ్యూటీ 20% పెంచాలని మెడికల్ క్లాస్ పెంచాలని పిల్లలు ఎడ్యుకేషన్ సదుపాయం పెంచాలని కోరారు. డివిజన్ ఏఐటియుసి ఉపాధ్యక్షులు సామ సత్యనారాయణ, రాయి దేవుళ్ళు లాలం శీను ఎస్.ఈశ్వరరావు ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## హుకుంపేట మండలం సర్పంచ్‌ల రిలే నిరాహార దీక్ష తాత్కాలిక వాయిదా

**పాడేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ ప్రతినిధులు వై.వినోద్ రాజు, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు సమక్షంలో నిరాహార దీక్ష తాత్కాలిక వాయిదా శుక్రవారం నుంచి వాయిదావేశారు. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం అందజేసి వినోద్‌రాజు బొర్రా నాగరాజు విరమింపజేశారు. 14,15వ ఆర్థికసంఘం నిధులు తిరిగి పంచాయితీ ఖాతాలో జమ చేసేవరకు పోరాటం ఆగదని, కోర్ట్‌ను కూడా ఆశ్రయించడం జరిగిం దని ఢిల్లీ పెద్దలతో కలిసి ఉద్యమ బాటలో నిధులు, విధులు బాధ్యతలు గురించి పోరాటం చేస్తా మని, జరిగిన అన్యాయాన్ని వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, రంజిత్‌కుమార్, రమేష్, వెంకటరమణ రాజు, సత్యనారాయణ, బొజ్జన్న, సత్యవతి, శాంతి కుమారి, అచ్చులమ్మ సరోజ, రమా, పాండురంగస్వామి, నాయకులు శెట్టి లక్ష్మణుడు సుబ్బారావు, సూర్యకాంతం, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పంచరాత్ర మహోత్సవాలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఆశ్వయుజ శుక్ల పంచమి శుక్రవారం 30 సెప్టెంబర్ నుండి బుధవారం 5 అక్టోబర్ వరకు దసరా పంచరాత్ర మహోత్సవాలు ప్రేమసదన్ మందిరంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. పూజలో భక్తులు, సంస్థాగత కన్వీనర్లు, గ్రూపు లీడర్లు, భజన మండలాల పదాధికారులు, యువత, బాల వికాస్ గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచమి శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకారం ఉదయం 9 గం. నుండి ఎం.వి.పి. కాలనీ మందిర ప్రాంగణంలో 108 కలశముల పూజ, ఊరేగింపు, విఘ్నేశ్వర పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, కలశస్థాపన, శ్రీ లలితా సహస్ర నామ పారాయణలు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బాలా త్రిపురసుందరి, పిఆర్ఎస్ ఎన్ నాయుడు, జిల్లా అధ్యక్షులు శ్రీ సత్య సాయి సేవా సంస్థలు విశాఖ జిల్లా దంపతులు సీతారామరాజు, శ్రీ సత్యసాయి సిటి సేవా సమితి దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరిదేవిగా శ్రీ దుర్గాలమ్మ



**పి.ఎం.పాలెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఐదవ రోజు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరిదేవిగా అలంకరించడం జరిగింది. అనంతరం సూర్య నమస్కారాలు, ప్రత్యేకంగా లక్షకుంకుమార్చనలు జరిపించి అనంతరం హోమం జరిపించడం జరిగింది. నీరాజన మంత్ర పుష్పం, ప్రసాద వితరణ చేయడం జరిగింది. చంద్రంపాలెం వాస్తవ్యులు కీ.శే.మాకిన శ్రీనివాసరావు మేనల్లుడు పిళ్లా అచ్యుతరావు, బెంగుళూరు వాసులు జి.రవి కుమార్, స్వాతి దంపతులు ఆర్థిక సహాయంతో అమ్మవారికి కొబ్బరి అన్నం పులిహోర నైవేద్యం ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా సాయంత్రం కూడా లక్ష కుంకుమార్చనలు నీరాజన మంత్ర పుష్పం, పురాణ ఇతిహాసలను తదితర కార్యక్రమాలు జరిపించడం జరిగింది. పూజా కార్యక్రమాలు కోవిడ్ నిబంధనలు పాటించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణం నాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీసమణి, కమిటీ సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, పోతిన శివ, దుర్గాశి శోభన్‌బాబు, ఎస్.ఆర్.బాబు, గూడేల రాజు, కేనవకుర్తి అప్పారావు, బైపిల్లి సురేష్, పిళ్లా శ్రీను, గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు పీస రామారావు, జగుపిల్లి నాని, పిళ్లా సత్యన్నా రాయణ, ముఖ్య సభ్యులు జగుపిల్లి అప్పారావు, పోతిన వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పిళ్లా వెంకటరమణ, ఎం.వెంకటరావు, ఆలయ అర్చకులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## పాడేరులో కొనసాగుతున్న టీడీపీ దీక్షలు

**పాడేరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త**



ఎన్‌టిఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైసిపి ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌ఏ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కూడా కొన సాగాయి. ఈ దీక్షలో రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, టిడిపి జి.కె.వీధి మండల నాయకులు నాయకులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న అరకు ఎంపీ మాధవి



**పాడేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని అరకు ఎంపి గొట్టేటి మాధవి శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెతో పాటు పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ అమ్మవారిని దర్శించుకోవడాని రాగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. అనంతరం వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ మాధవికి, సబ్ కలెక్టర్ అభిషేక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్ళి రామారావు, వుప్పల వెంకట రత్నం, పాలసీ బలాన్న మాస్టర్, దేసిది బాబురావు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన దారేలా సర్పంచ్

**పాడేరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త**



ప్రజల కోసం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన భయపడేది లేదని న్యాయమే గెలుస్తుందని కోర్టుకు హాజరైన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా 2019వ సంలో హుకుంపేట మండలం రంగసిల పంచాయితీ ఒంటి పాక గ్రామానికి చెందిన గుజ్జేలి బొంజుబాబు కుమార్తె గుజ్జేలి కనకరత్నంపై హత్యాయత్నం జరిగి మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామిపై కేసు నమోదు చేశారు. దీంతో శుక్రవారం కోర్టుకు దారేలా సర్పంచ్ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మహిళలకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని కోరినందుకు నా పై వైసిపి నాయకులు అక్రమ కేసులు బనాయించారని నేను ఎప్పుడూ భయపడేది లేదనీ మహిళలు అన్యాయం జరిగినప్పుడు న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఉద్యమమే శరణ్యమనిఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని కోర్టులో న్యాయమే గెలుస్తుందన్నారు. అక్రమ కేసుల వల్ల ఎవరికి ఏమి ఒరిగేది లేదనీ చేతనైతే ఆ అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయండని వైసిపి నాయకులకు సర్పంచ్ పాండురంగ స్వామి హితవు పలికారు.

## తడి, పొడి చెత్త వేరు చెయ్యాలి : ఈవోపీ



**జి.మాడుగుల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

జి.మాడుగుల మండల కేంద్రంలో ఉన్న చెత్త సంపద కేంద్రంలో తడి, పొడి చెత్తను వేరు చేశారు. మండలంలో పంచాయితీలో ఉన్న చెత్త సంపద కేంద్రాల్లో చెత్తను వేరు చెయ్యాలని తెలిపారు. సర్పంచ్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ మత్స్యకొండం నాయుడు, పంచాయితీ కార్య దర్శులు ప్రసాద్, నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ తరుణ్ కుమార్, గ్రామ వాలంటీర్లు మూర్తి, హేమంత్, వెంకటేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మాతోట స్వచ్ఛంద సంస్థ మహాసభ సమావేశం

**చింతపల్లి(నర్సీపట్నం) సెప్టెంబరు 30, ప్రభాతవార్త**



గత ఏడాది మాతోట స్వచ్ఛంద సంస్థ (జికె వీధి) ద్వారా జరిగిన వ్యాపార లావాదేవీలు సభ్యులందరికీ తెలియ చేయడం జరిగిందని ఆ సంస్థ చైర్మన్ పూజారి ఈశ్వరమ్మ అన్నారు. జికె వీధి మాతోట ట్రైబల్ ఫార్మింగ్, మార్కెటింగ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ 5వ మహాసభ సమావేశం స్థానిక గిరిజన భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఎఫ్ఆర్ఓ తరపు నుండి డివిడెంట్ రైతులకు చెల్లించడం లేదన్నారు. గత ఏడాది అద్దె యంత్రాల ద్వారా ప్రాసెసింగ్ చేయటం వలన అధికంగా అద్దె చెల్లించ వలసి వచ్చిందన్నారు. ఈ ఏడాది సొంతంగా మిషనరీలు, ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం బోర్డు ఆఫ్ డైరెక్టర్ ఇంతువ రామారావు మాట్లాడుతూ మా తోట ఎఫ్పిఓతో పాటుగా ప్రభుత్వం ఈ ప్రాంతంలో మరి కొన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఎఫ్‌పిడిలు, గిరిజన రైతులతోనే ఏర్పాటు చేస్తున్నామన్నరు. ఈ కార్యక్రమంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్స్, సభ్యులు పాల్గోన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం

**అరకులోయ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



అరకులోయలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం స్థానిక భవాని పీఠం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా అభిషేకం జరిగింది. ఈ మేరకు చందు గురుభవాని నేతృత్వంలో రామారావు స్వామి, రాము స్వామి, భవానీలు సంజు, సాయిపాత్రో, కార్య తదితరులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా అభిషేకం చేశారు. కాగా అమ్మవారి ఆలయం వద్ద దసరా నవరాత్రులు సందర్భంగా మాలధారణ చేసిన భవానీలు, అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములకు ఉదయం పూట వడి, మధ్యాహ్నం సమయంలో భిక్ష, రాత్రికి వడిని భవానిపేట ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసినట్లు చందు గురుభవాని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే నేడు అమ్మవారి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అవంతి

**పద్మనాభం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



పద్మనాభం మండలం విలాస్‌ఖాన్‌పాలెంలో అంబేద్కర్ కాలనీ, బిసి కోలనీ జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని 393 ఇళ్ళు తిరిగి జగనన్న పరిపాలనలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. పద్మనాభం మండలం సంతకం పట్టు వీధిలో త్రాగునీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని, కళ్యాణ్ మంటపం నిర్మాణం చేపట్టాలని ఎస్సి కోలనీ 4 డ్రైనేజీ వ్యవస్థలు నిర్మాణం చేపట్టాలని, నాగవంశం బిసి కాలనీలో (అయ్యప్ప గుడి) దగ్గర చేతి బోరు వేయాలని, సమస్యలు విని పరిష్కారం అయ్యేలా చేస్తానని సంపూర్ణ హామీ ఇచ్చిన అవంతికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. మూడు మండలాల ఎంపిపిలు వైస్ ఎంపిపిలు జెడ్పిటీసిలు సర్పంచ్‌లు ఎంపిటిసిలు ఆయా పదవుల్లో ఉన్న వారు మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదాలువ్వాసింగిలో పోషణ మహోత్సవాలు

**జి.మాడుగుల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం పెదాలువ్వాసింగి పంచాయితీలో పాడేరు శాసనసభ్యురాలు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషణ మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మండలంలో ఉన్నటువంటి అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు, బాలింతలకు ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలకు అన్ని విధాలుగా పౌష్టిహారం అందేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ జి.సన్యాసి దొర, జి.మాడుగుల సర్పంచ్ కె.రాంబాబు పిఏసిఎస్ చైర్మన్ ఎన్.మత్యకొండం నాయుడు, ఎఎంసి ట్రైడర్ ఎ.బాబురావు, ఎఎంసి డైరెక్టర్ కె.కొండ బాబు, యువజన నాయకులు వి.సూర్యప్రకాష్ నాయుడు, జి.అబ్బాయి నాయుడు సిడి పిఓ సువర్ణమ్మ సూపర్‌వైజర్ ఎస్.విజయలక్ష్మి ఎస్.సత్యవతి ఎం.లక్ష్మి కె.అన్నపూర్ణ వి.సత్యాసుజాత డి.పద్మావతి అంగన్వాడి టీచర్స్ ఆయాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రిజిష్ట్రీలో నమోదు కాని ఆర్ట్ సరోగసి కేంద్రాల సీజ్‌కు ఆదేశాలు

**మధురవాడ రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

ఈ నెల 30 సెప్టెంబర్‌న నేషనల్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోనటువంటి ఆర్ట్ సరోగసి కేంద్రాలను సీజ్ చేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి తెలిపారు. నిర్దేశించబడిన రుసుము చెల్లించని దరఖాస్తులు అంగీకరించబడవని వారి సర్వీసులు తక్షణమే ఆపివేయాలని లేని యెడల దానిని చట్ట విరుద్ధంగా భావించి సీజ్ చెయ్యబడునని నేషనల్ రిజిస్ట్రీ నుండి డౌన్లోడ్ చేసుకున్న దరఖాస్తులు 10 అక్టోబర్ లోగా సమర్పించని ఎడల అట్టి వానిని చట్ట విరుద్ధంగా భావించి సీజ్ చెయ్య బడునని గతంలో పిసిపిఎన్‌డిటి యాక్ట్ క్రింద రిజిస్టర్ అయ్యి ఇప్పుడు దరఖాస్తు చెయ్యని ఆర్ట్ సెంటర్స్‌ని సీజ్ చెయ్యడం జరుగునని అటువంటి సెంటర్స్‌కి నోటీస్ ఇచ్చి వారి సేవలను ఆపి పిసిపిఎన్‌డిటి క్రింద మరల జారీ చెయ్యబడునని రిజిష్టర్ చేసుకోని ఆర్ట్ కేంద్రాలను డిస్ట్రిక్ట్ అప్రోప్రియేట్ అథారిటీ వారు సీజ్ చేస్తారని ఆర్ట్ కేంద్రము వారు రద్దు చేయాలనుకుంటే జిల్లా అథారిటీ వారి నుండి పర్మిషన్ తీసుకుని అదే సమయంలో రాష్ట్ర కార్యాలయానికి తెలియచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి తెలియచేశారు.



## ఎన్‌పిఎం షాప్ ప్రారంభం

**మాడుగుల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం, సాగరం పంచాయితీ సురవరం గ్రామంలో, ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం (ఎన్‌పిఎం షాప్) గుమ్మాలు మోహన్ కుమార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎన్‌పిఎం షాప్‌ని ఎంపిపి పెదబాబు, ఎంపిటిసి కాంతమ్మ జగన్నాధం, గ్రామ సర్పంచ్ కోట్ని సన్యాసి నాయుడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎంపీపీ పెద్ద బాబు మాట్లాడుతూ సురవరం గ్రామంలో ఉన్న రైతులు అందరూ ఈ షాప్‌లో ఉన్న కషాయాలు, ద్రావణాలు ఘనజీవామృతం, ద్రవ జీవామృతం తీసుకునే మీ పొలాలలో వేసుకోవాలని తెలియజేయడం, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన మనుషులకు పశుపక్ష్యాదులకు పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని, ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కె.కోటపాడు సర్పంచ్ గందర్ డి.గోటివాడ సర్పంచ్ అర్జునరావు అలాగే గ్రామ పెద్దలు వివిఎ, విఓఎ మహిళా సంఘాల సభ్యులు ఎంటి రమేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ, లక్క గరుడ వాహనాలపై వెంకన్న తిరువీధి సేవ

**నక్కపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వర స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం ఆంజనేయ వాహనంపైన సాయంత్రం లక్క గరుడ వాహనంపైన స్వామి వారి తిరువీధి సేవ నిర్వహించారు. శ్రీ సుదర్శన పెరుమాళ్‌ని చిన్నపల్లకిలో వేంచేపు చేసి ఆలయంలోనూ గ్రామంలోనూ గల అష్టదిక్పాలకులకు బలి హరణలు నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు, శాత్తుమొర్రై, తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం నిర్వహించారు. తరువాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ఆంజనేయ వాహనంలో వేంచేపు చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం నాలాయిర సేవా కాలములు, రాజభోగ నివేదన, తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం పూర్తి చేశారు. సుదర్శన పెరుమాళ్‌ని చిన్న పల్లకిలో వేంచేపు చేసి గ్రామ తిరువీధి సేవతో బలిహరణలు, గోదాదేవి సన్నిధిలో లక్ష్మి సహస్రనామ కుంకుమార్చన తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం పెద్దపల్లకీలో శ్రీ స్వామి వారి తిరువీధి సేవ నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, ధర్మ ప్రచార పరిషత్ వారి సంయుక్త ఆధ్వర్యం లో ఉదయం ప్రముఖ వేద పండితురాలు డా.గొట్టుముక్కల గాయత్రీ దేవిచే నారాయణీయంపై పురాణ ప్రవచనం నిర్వహించారు. అన్నమయ్య సంకీర్తనలు భజనలు జరిగాయి. స్వామి వారి తిరువీధి సేవలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులచే కోలాటాలు నిర్వహించారు. దేవస్థానం సిబ్బంది సందీప్, నవీన్, మహేష్, విజిలెన్స్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్స్ మహాజనసభ

### గోవాడ షుగర్స్ అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జిచే దర్యాప్తు జరిపిస్తాం : ఉపముఖ్యమంత్రి బూడి -ఎలాంటి విచారణకైనా సిద్ధం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ -షుగర్స్ నీ ఆదుకున్నది జగన్ మాత్రమే -పాలనలో ఎందుకు విచారణకు సిద్ధంగా లేరు దేశ నాయకులను ప్రశ్నించిన బూడి, కరణం -సుగర్స్‌లో ఇతనాలు ఫ్యాక్టరీ : జిల్లా కలెక్టర్

చోడవరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



రెండేళ్ల తర్వాత గోవాడ షుగర్స్ మహాజన సభ శుక్రవారం సాయంత్రం సుగర్స్ ఎండి వి.సన్యాసినాయుడు అధ్యక్షతన ఫ్యాక్టరీ ఆవరణలో నిర్వహించారు. పెద్ద ఎత్తున సభ్య రైతులు హాజరవుగా, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్పు స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, ఫ్యాక్టరీ పర్సన్ ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి, మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ఎస్ రాజు, గవిరెడ్డి రామానాయుడు, సుగర్స్ మాజీ చైర్మన్లు గూనూరు మల్లు నాయుడు, దొండ కన్నబాబు, దొండా రాంబాబు, తదితరులు నాయకులు పాల్గొన్నారు. సమావేశం ఆద్యాంతం ఆసక్తికరంగా నడిచింది, ప్రతిపక్షాల విమర్శల ను తిప్పుకొడుతూ అధి కార పార్టీ చెందిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభు త్వ విప్ కరణం ధర్మశ్రీ తొమ్మిదైన శైలిలో చేసిన ప్రసంగం సభ్య రైతులను ఆలోచింపజేసింది. సవాలకు ప్రతి సవాల్ విసిరుతూ విచారణ జరిపిస్తాం మీరు సిద్ధంగా ఉన్నారా ప్రతిపక్షాలను తిరిగి ప్రశ్నించారు. ఇందు సంబంధించి సభ వివరాలు పరిశీలిద్దాం. సభలో పలు రైతులు ప్రతి పక్ష నాయకులు ప్రసంగిం చిన తర్వాత వారి మాటలకు బదులిస్తూ ఉపముఖ్యమంత్రి బూడి ము త్యాల నాయుడు సుదీర్గ ప్రసంగం చేశారు. గోవాడ షుగర్స్ అవనితి అక్రమాలపై హైకోర్టు సిట్టిం గ్ జడ్జి చేత విచారణ జరిపించాలని జరిపించాలని చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చేసిన డిమాండ్‌కు స్పందించిన ఉప ముఖ్యమంత్రి మా ప్రభుత్వంలో ఎటువంటి అవినీతి అక్ర మాలకు తావులేదని, మీరు కోరినట్టుగా హైకోర్టు సిటింగ్ చేత విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అయితే గతంలో మీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నుంచి ఐదేళ్ల కాలంతోపాటు, ప్రస్తుతం పరిస్థితుల వరకు అన్ని విధాల విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. మీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టక ముందు ఉన్న పరిస్థితులు, మీరు వచ్చిన తర్వాత నెలకొన్న పరిస్థితులు, మీరు దిగిన తర్వాత ఉన్న పరిస్థితులపై విచారం జరిపిస్తామని స్పష్టం చేశారు. ఆనాడు మీ ప్రభుత్వంలో ఎందుకు అవనితి అక్రమాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ కోరలేదని ప్రశ్నించారు. ఆరోజే ఎంక్వయిరీ జరిపిస్తే నిజాలు బయటపడేవని చెప్పారు. మీ పాలకవర్గం పాలనలో మూడు రెట్లు ఖర్చులు పెం చారని, ప్రత్యేక పరిసరాలు కొనుగోలు, హొటల్ బిల్లులు వంటి వాటి పేరు తో అధిక ఖర్చులు చేయలేదా అనిపించారు. ఆనాడు 4000 టన్నుల మెగాసిస్‌ను రహస్యంగా ఎందుకు గోతిలో దాచారని ప్రశ్నించారు. ఆతతంగంలో మీ పాత్ర ఏంటంటు ప్రశ్నించారు. 2014 సమయంలో నెలకొన్న పరిస్థితులు గ్రీన్వెంట్ కంపెనీ పాత్ర ఏంటని నిలదీశారు. ఆనాడు మొలసిస్ టెండర్ను ఏకపక్షంగా తమకు కావలసిన వారికి కట్టబెట్టాలని ప్రయత్నిస్తే అడ్డుకొని మరల బహిరంగంగా టెండర్ వేయించామని తద్వారా ఏడు వేలకు కటబట్టాలన్న మొలాసిస్‌ను 11 వేలకు చేర్చడం ద్వారా ఫ్యాక్టరీకి రూ.6 కోట్ల ఆదాయం లభించిందని చెప్పారు. అలాగే మీ పాలకవర్గం వచ్చిన తర్వాత ఫ్యాక్టరీలో కావలసిన సిబ్బంది ఉన్నప్పటికీ తమ సోలాభాల కోసం 394మంది సిబ్బందిని ఎందుకు నియమించారు. ఈతతంగంలో ఎన్ని లక్షలు చేతులు మారా యో, ఎవరికి హస్త ఉం దో అన్ని విచారణలో తేలుతాయని స్పష్టం చేశారు. సామర్థ్యం కలిగిన ఒక రిద్దరు వ్యక్తులను నియమించుకుంటే ఫ్యాక్టరీ మనుగడ బాగుంటుందని అలా కాకుండా వందల సంఖ్యలో మనుషులను నియమించుకోవడం ద్వారా ఫ్యాక్టరీకి అదనపు భారం కాదా అంటూ ప్రసించారు. అయితే తాము మాత్రం రాజకీయ కోసం కాకుండా రైతుల కోసం పనిచేస్తున్నా మని, ఇంకా ఏం చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. ఫ్యాక్టరీ నష్టాల నుంచి బయట పడతది అని ఆలోచనలో తాము ఉన్నామని, ఫ్యాక్టరీ ఆవరణలో ఇతనాల్ కర్మాగారం ఏర్పాటు చేయా లని ప్రతిపాదన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళమని చెప్పారు. చిత్తశుద్ధితో పనిచేయాలనీ అంటే తప్ప స్వార్థ బుద్ధి పని చేయదని చెప్పారు. గతంలో ఫ్యాక్టరీ ఎండిగా పనిచేసిన రామయ్య లాంటి వ్యక్తి ఎంత అవసర మని మరల ఆ వ్యక్తిని ఫ్యాక్టరీకి రప్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఉప ముఖ్య మంత్రి కోరారు. ఫ్యాక్టరీ సామర్థ్యం తగ్గిందని చెబుతున్న ప్రతిక్షల వారు ఆనాడు మీ పాలనలోనే గానుగడ సామర్థ్యం తగ్గడం ప్రారంభించిందని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి సభ్య రైతు ఫ్యాక్టరీని కాపాడుకోవడానికి ముందుకు రావాలని ఈ నేపథ్యంలోనే నాణ్యమైన చెరకును సరఫరా చేయాలని కోరారు. మరోపక్క సిబ్బంది కూడా అంకితభావంతో పనిచేయాలని, ఈ ఫ్యాక్టరీ లేకపోతే మా పరిస్థితి ఏంటో మన ఆలోచన చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న వారు ఒక విషయం గుర్తించాలని ఇది ప్రజా ప్రభుత్వం అని ఈ ప్రభుత్వాన్ని దించే ధైర్యం దమ్ము ఎవరికి లేదన్నారు. తండ్రి బాటలోనే పయనిస్తూ ఆయన ఆశలు ఆశయాలకు అనుగుణంగా నిత్యం ప్రజా సంఖ్యామానికి రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కోరిన వెంటనే గోవాడ ఫ్యాక్టరీ నీ ఆదుకోనేందుకు ముందుకు వచ్చి 77 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఫ్యాక్టరీని నష్టాలు ఊబి నుంచి బయటి తెస్తుంటే నేను కూడా విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. అన్న మాట ప్రకారం మహాజన సభకు ముందే రైతులకు పేమెంట్ చేయడం జరిగిందని, వచ్చే సిజన్ నాటికి పరిస్థితులు అనుకూలంగా ఉంటే రైతులు కోరిన కోరికలు అన్ని నెరవేరగలమని ముత్యాల నాయుడు చెప్పారు. జన్మభూమి కమిటీల ద్వారా ఆనాడు దోపిడీ జరిగిందని కానీ నేడు ఆ పరిస్థితి లేదని దళారి వ్యవస్థకు స్వస్తి చెప్పి నేరుగా లబ్దిదారుల ఖాతాలోకి ఆర్థిక సాయం జమ చేస్తూ ఆదర్శ ప్రభుత్వంగా మన్ననలు పొందుతున్నామని చెబుతూ, ఫ్యాక్టరీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ ఏర్పాటు చేస్తామని మరోసారి ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ కూడా ప్రతిపక్షాల సవాలుకు ప్రతి సవాల్ విసురుతూ.. ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అవినీతి జరిగితే ప్రభుత్వం తమదని చెప్పారు. ఆనాడు ఆప్కాబ్ ద్వారా తెచ్చిన అప్పు 162 కోట్లు చేరుకోగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోవాడ సుగర్స్ పరిస్థితులను వివరించారు. స్పందించిన ఆయన మూడు విడతలుగా 77 కోట్ల 51 లక్షలు సహాయం అందజేశారని చెప్పారు. మరి ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో ఎందుకు ఫ్యాక్టరీని ఆదుకోలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఫ్యాక్టరీకి 52 కోట్లు మిగిలిందని దానిలో 30 కోట్ల వరకు పంచదార నిల్వలు ఉన్నాయని చెప్పారు పరిస్థితులు అనుకూలించి ఈ సీజన్‌కు అందరూ కష్టపడితే రాష్ట్రాన్ని మంచి రోజులున్నాయని ధర్మశ్రీ చెప్పారు. రైతులకు చెరుకు సరఫరా చేసిన 15 రోజుల్లో ఏమైనటికే కూడా కృషి చేస్తామని చెబుతూ, ఇంకా సభ్యులందరూ కష్ట పేమెంట్ చెల్లించాల్సిందని ఆ మొత్తం కూడా వచ్చే సెజనకు ముందే చెల్లిస్తామని స్పష్టం చేశారు. కాగా ఫ్యాక్టరీలో అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే కేవిఎస్ఎన్ రాజు చేసిన డిమాండ్‌కు ధర్మశ్రీ స్వాగతిస్తూ ఎలాంటి విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ అభివృద్ధి రైతాంగ సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఫ్యాక్టరీ ఎండి వీవీఎస్ నాయుడు నివేదిక సమర్పించగా, పర్సన్ ఇంచార్జి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి మాట్లాడుతూ ఫ్యాక్టరీ అభివృద్ధికి రైతులంతా తమ వంతు సహకారం అందించాలని కోరారు. రైతుకు కోరుతున్నట్లుగా వచ్చే సీజన్ టెండర్‌కి 26 రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. అలాగే ఫ్యాక్టరీ అభివృద్ధికి సభ్యులతో సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇతనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు సభ్యులు ఆమోదం తెలపాలని కోరారు. దీంతో గోవాడ సుగర్స్‌లో ఇతనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు, రామానాయుడు తదితరులు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సుగర్స్‌లో డిస్టలరీ ఏర్పాటు చేయాలని ఎందుకు ఉపముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇందుకు కావలసిన భూమి ఇచ్చేందుకు రైతు సిద్ధంగా ఉన్నారు అన్నారు. అలాగే గిట్టుబాటుతోపాటు, సకాలంలో పేమెంట్లు చేయాలని కోరారు. ఫ్యాక్టరీలో జరిగిన అవినీతి అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రామారావు గానుగ సామర్థ్యం తగ్గిపోతుందని వారు అన్నారు. టన్నుకి 4000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంకా సమావేశంలో మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు మాట్లాడుతూ, తమ పాలకవర్గ సమయంలో 24 కోట్లు నష్టం వచ్చిందని, కానీ గడిచిన మూడేళ్లలో 45 కోట్లు నష్టం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇంకా ఈ సభలో సభ్య రైతులు బంటు సింహాచలం మూడెడ్ల శంకర్రావు, టీడీపీ రాజు, వేగి అప్పల నాయుడు, దొర పిల్ల నూకనారాయణ, బూరె బాబూరావు తదితరులు ఫ్యాక్టరీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలంటూ డిమాండ్ చేశారు, అలాగే రైతుకి గిట్టుబాటు ధర ఇప్పించి సకాలంలో పేమెంట్లు చేయాలని కోరారు, అవినీతి అక్రమాలపై జరిగిన దర్యాప్తు నివేదిక ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మొత్తం మీద సభ అంతా చిన్న చిన్న ఘర్షణ మినహా ప్రశాంత వాతావరణంలో ముగిసింది అనే చెప్పాలి. అయితే ముందు జాగ్రత్తలు దృష్ట్యా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. చీకటి పడే వరకు సభ నిర్వహించడం జరిగింది.

## నాడు - నేడు పనులకు శంకుస్థాపన

నక్కపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక శివారు మనవానిపాలెం ఎలిమెంటరీ పాఠశాల ఆవరణ లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రెండవ విడతలో మంజూరైన నాడు నేడు పనులకు శుక్రవారం పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ,ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు శంకుస్థాపన చేశారు. గ్రామానికి వచ్చిన ఆయనకు వైకాపా నాయకులు, ఎంపీటీసీ మనబాల వెంకటలక్ష్మి, దేముళ్ళ, శీరం నర్సింహమూర్తి, ఉపమందలి తాతబాబుతో పాటు పలువురు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ, అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అనంతరం జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బాబూరావును పార్టీనేతలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డివిడి ప్రసాద్, హెచ్ఎం నాగేశ్వరరావు, సర్పంచ్ గొలగాని అప్పలనర్స, యువనాయకులు పాము గణేష్‌తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆగని వరకట్న వేధింపులు

### భర్త, అత్త వేధింపులు తాళలేక మరో ఆడకూతురు బలి -ఏడాది వయస్సున్న పాపకూ విషం -తల్లిబిడ్డలు మృతి.. కోలుకొంటున్న మరో బిడ్డ

*నా చావుకి కారణం మా అత్తగారు.. మా ఆయన.. లేనిపోని గొడవలు పెట్టి విడగొట్టిస్తుంది.. నా పిల్లల్ని కూడా నాతో పాటు తీసుకెళ్తున్నాను. ఎందుకంటే వాళ్ళను రోడ్డు మీద వదిలేస్తారు. ఈయనకి మళ్ళీ పెళ్లి చేస్తుంది.. మా అత్త చెత్తది.. మా ఆయన మనిషే కాదు.. సారె విషయంలో నన్ను ఎంతో బాధ పెట్టారంటూ ఓ ఆడకూతురు పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్.. భర్త, అత్త వేధింపులు తాళలేక ఓ గృహిణి ఓ అఘాయిత్యానికి ఒడిగట్టింది.. ఈ సంఘటన ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగుచూసింది.*

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా.. శిక్షలు అమలు చేసినా.. వారిపై దాడులు, అఘాయిత్యాలు మాత్రం ఆగడం లేదు. ఇవాల్టికి మహిళల విషయంలో అన్యాయం జరుగుతూనే ఉంది. ఇక వరకట్న వేధింపుల చట్టం సైతం తీసుకువచ్చినా.. నేటికి అదనపు కట్నానికి అబలలు బలైపోతునే ఉన్నారు. తాజాగా ఓ వివాహిత పిల్లలతో సహా అత్తింటి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె చేసిన ప్రయత్నంలో తల్లీకూతురు మృతిచెందగా మరో బిడ్డ మృత్యువు ఒడి నుండి బయటపడి కోలుకొంటుంది. పోలీసుల సమాచారం మేరకు రాజమండ్రి సమీప నామవరానికి చెందిన శైలజకు విశాఖలోని కృష్ణా కళాశాల సమీపంలో ఉంటున్న పి.మోహన కృష్ణ (ఇండస్ ఇండ్ బ్యాంకు)తో ఆగస్టు 5, 2017లో వివాహమైంది. వారికి యేడాది వయస్సున్నా అక్షిత, నాలుగేళ్ల తుషిత ఉన్నారు. పెళ్లి సమయంలో రూ.లక్షలు, 10 తులాల బంగారం ఇచ్చారు. కాగా మరో రూ.40 వేలు డిమాండ్ చేశారు. దీంతో కట్నం కోసం వేధింపులు మొదలు పెట్టారు. సారె కింద ఇస్తామన్న డబ్బులు ఇవ్వలేదని, అదనంగా కట్నం తేవాలని, మానసికంగా, శారీ రకంగా భర్త కృష్ణ శైలజను వేధిస్తూ వచ్చారు. అందుకు అత్త వేణి వేధింపులు కూడా తోడయ్యాయి. ఈ నేపథ్యంలో శైలజ ఆ ఒత్తిళ్ళని భరించలేక కన్నవారికి చెబుతూ వచ్చింది. కుటుంబం పరువు ఎక్కడ పోతుందో అని వారు ఎప్పటికప్పుడు సముదాయిస్తూ వచ్చారు. ఇదిలా ఉంటే ఈ నెల 28న సాయంత్రం 6గం.కు శైలు, తన ఏడాది వయసున్న కుమార్తెకి విషమిచ్చి, తానూ తీసుకుంది. స్పృహ తప్పి పోవడంతో స్థానికులు విషయం గుర్తించి వెంకోజీపాలెంలోని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. తొలుత పాప్ మృతి చెందగా, శైలజ శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందిందని వైద్యులు ధృవీకరించారు. రెండేళ్లుగా అత్తవారింటి వేధింపులు తట్టుకోలేకే శైలు ఇలా చేసిందని ఆమె కన్నవారింటి సభ్యులు ఆరోపించారు. ఎంవిపి సిఐ సిహెచ్ ప్రసాద్ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సూసైడ్ నాట్ రాసి సోదరికి వాట్సప్..

భర్త, అత్త వేధింపులు తాళలేక పిల్లలతో సహా ఆత్మహత్యకు పాల్పడిన గృహిణి శైలజ గురువారం సూసైడ్ నోట్‌ను తన సోదరికి వాట్సప్ ద్వారా పంపినట్టు దర్యాప్తులో తేలింది. తనను సారె కోసం భర్త, అత్తా వేదిస్తున్నారని నోట్ పేర్కొంది. వేధింపులు భరించలేకే పిల్లలతో ఆత్మహత్య చేసుకొంటున్నట్టు సూసైడ్ నోట్‌లో పేర్కొంది.

## దుర్గాదేవీ అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దంపతులు

ఆరిలోవ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో దసరా శరన్నవరాత్రి మహూత్సవంలో వంశీకృష్ణ యువ సేన ధూళి రఘు ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తున్నాయి. నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతలు దుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మేయర్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం దుర్గాదేవీ పందిరి ప్రాంగణంలో కుంకుమార్చన పూజలు జరిగాయి. గ్రామ మహిళలతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో కుంకుమార్చన పూజలో పాల్గొని దుర్గా అమ్మవారిని దర్శించుకున్నారు. ధూళీ కృష్ణ, ఒమ్మి వెంకటి, కడుపుట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపం పిల్లలకు.. రెట్టింపు ఆహారం అందివ్వండి

### పోషకాహార మాసోత్సవాలు ముగింపు కార్యక్రమంలో ఎస్సీపిసిఆర్ సభ్యుడు సీతారాం

ఆరిలోవ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



పోషకాహారం లోపం గల పిల్లలకు రెట్టింపు ఆహారం అందివ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 10వ వార్డు తోటగరువు కళ్యాణ మండపంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన పోషకాహార మాసోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అంగన్వా డీ సిబ్బంది పోషకాహార నమునాలతో కూడిన వివిధ వంట పదార్థాలను ఆయన పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు,చిన్న పిల్లలకు అన్న ప్రాశన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిలో ఈ ఉత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహించుకోవడం హర్షణీయం అన్నారు. బడికి వెళ్ళే వయస్సు కన్నా ముందుండే దశలోని పిల్లలు షోషకాహార లోపంతోను వివిధ అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిడిపిఓలు రమణకుమారి, శ్రీదేవి, ఎల్ అండ్ టి సంస్థ సిఎస్ఆర్ ప్రతినిధి రాము తదితరులు పాల్గొన్నారు.

## 'టాప్ ఇంపాక్ట్ క్రియేటర్' అవార్డును స్వీకరించిన 'గ్రేటర్'

7వపేజీ తరువాయి

కమిషనర్ పి.రాజాబాబు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ అవార్డు దక్కడం చాలా సంతోషంగా వుందన్నారు. ఎంతో బాధ్యతను పెంచుతాయని, జీవీఎంసీ స్వచ్ఛతా లీగ్‌లో ప్రతిష్టాత్మకమైన 'టాప్ ఇంపాక్ట్ క్రియేటర్' అవార్డు పొందడం వెనుక జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, గత కమిషనర్ లక్ష్మీశ, పాలకమండలి, అధికారులు, సిబ్బందితో పాటు నగర పౌరులు, ఆర్‌డబ్ల్యూఎస్, నేవల్ పోలీసు, విద్యా సంస్థలు, ఎన్‌జిఓ సంస్థల కృషి వుందని వివరించారు. కాగా, 1850 నగరాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విశాఖ నగరం మొదటి స్థానం పొందడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.

## మహిళల సంక్షేమమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం...

భీమునిపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మహిళల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని రాష్ట్ర మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి మండలం తాటితూరు పంచాయితీలో ఏర్పాటు చేసిన నవరత్నాలులో భాగంగా ప్రవేశపెట్టిన జగనన్న చేయూత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లా మాటలకు పరిమితం కాకుండా జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాటకు మడం తిప్పకుండా సంక్షేమ పథకాలు నేరుగా అందించే చేతల ముఖ్యమంత్రి అని ప్రజలకు మంచి పాలన అందించాలనే పెద్ద వయసు పెద్ద అనుభవం ఉంటే సరిపోదు జగన్మోహన్ రెడ్డిలా పెద్ద మనసు ఉండాలని దేశంలో మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మహిళలు అంతా ఆయన వెంటే ఉన్నారని మాట్లాడారు. అనంతరం మహిళలు అంతా కలిసి జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా 3,1733 మంది లబ్ధిదారులకు 6 కోట్ల 99 లక్షల రూపాయల చెక్కును అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీపీలు జెడ్పీటీసీలు వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు, సిరిగిడి సంతోషి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసురాజు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, గాడు శ్రీను, గాడు తాటినాయుడు, గాడె వెంకట నారాయణ, సిరిగిడి ఈశ్వరరావు, యలమంచిలి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ముంచంగిపుట్టులో దసరా ఉత్సవాలు ప్రారంభం

ముంచంగిపుట్టు, ప్రభాతవార్త

మండల కేంద్రంలో స్థానిక దుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ, శ్రీ కనకదుర్గమ్మ మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో కనకదుర్గ ప్రతిమను ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎస్.సుభాష్ చంద్ర, సీనియర్ నేత సిహెచ్ ప్రసాద్‌రావు, పడాల్ మోటార్ యూనియన్ ప్రతినిధులు కె.బలరాం, కె.భాస్కరరావు, సత్తిబాబు, అమర్, రామారావు, షణ్ముఖ్‌లు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి మండల సమస్యలు

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పెదబయలు మండల కేంద్రానికి శుక్రవారం వచ్చిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబును ముంచంగిపుట్టు మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ నేతలు కలిసి మండలంలో నెలకొన్న సమస్యను దృష్టికి తీసుకువెళ్లారు. సీసీ రోడ్లు, తాగునీరు, పంచాయితీ కల్పించాల్సిన సౌకర్యాలపై వినతి పత్రాలు అందించగా ఆయన స్పందించి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ సుభాష్ చంద్ర, పుల్‌మోత్తి, పోర్తిమ, ఎంపీటీసీ బంగారమ్మ, వైసీపీ నేతలు సుభాష్, నానిబాబు, అర్జున్, రాంప్రసాద్, పద్మారావు, పూర్ణారావు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థిని నిర్ణయించుటకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఎన్టీఆర్ భవన్, తెలుగుదేశం పార్టీ ఆఫీసులో నిర్వహించబడింది.

## కరెన్సీ నోట్ల అలంకరణలో కన్యకాపరమేశ్వరి

7వపేజీ తరువాయి

ఆలయ గర్భగు డిలో సుమారు ఆరు కేజీల స్వర్ణభరణములు, బంగారు బిస్కెట్లు తో పాటు మూడు కోట్ల విలువ చేసే భారతీయ కరెన్సీ ఒక రూపాయి, రెండు రూపాయలు ఐదు రూపాయలు, పది రూపాయలు, 20రూపాయలు, 50రూపాయలు రెండు వేల రూపాయలు, రెండు వందల రూపాయలు 500రూపాయలు ,రెండు వేల రూపాయలు కరెన్సీ నోట్లు తో చేసిన అలంకరణ చూసి భక్తులు తన్మయిత్వం చెందారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకుడు మాట్లాడుతూ గత 18ంవత్సారాలు నుంచి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మవారిని వమాలక్ష్మీ అవతారం రూపంలో అలంకరణ చేశారు. భక్తులు ఇచ్చిన సోమ్ముతో ఈ అలంకరణ చేశామని తెలిపారు. అనంతరం దేవస్థానం ఆస్థాన మండపంలో మహిళా విభాగం సభ్యులు దేవి భాగవతం బాలా త్రపుర సుందరీ దేవి జపం సామూహిక పారాయణం చేశారు. సాయంత్రం దేవాలయం మండపంలో 200మంది మహిళలకు వైభలక్ష్మీ పూజలు సామూహికంగా ఆస్థాన ప్రధాన ఆచార్యులు ఆర్‌బీబీ కుమార్ శర్మ నేతృత్వంలో జరిపారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సంఘం అధ్యక్షులు అరిశెట్టి దినకర్, కార్యదర్శి గ్రంధి రామకృష్ణరావు, కోశాధికారి సుగ్గు శివకుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ వంకాయల రమేష్‌గుప్తా, కో-చైర్మన్ సి వి ఎన్ రామకృష్ణ,కంచర్ల శ్రీనివాసరావు కోశాధికారి కంకటాల సతీష్ పాల్గొని భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. శనివారం అమ్మవారిని పుష్ప సయన సుందరి రూపంలో అలంకరణ ఉంటుందని తెలిపారు.

### సమగ్ర అభివృద్ధిలో ఏపీదే అగ్రస్థానం

7వపేజీ తరువాయి

శుభాభినందనలు తెలిపారు. టాలీవుడ్ చిత్రాలకు 60శాతం మార్కెట్ ఏపీ కాబట్టి , హీరోలు , నిర్మాతలు చొరవ తీసుకొని సినిమా ఈవెంట్లు, షూటింగ్లు, పోస్టు ప్రొడెక్షన్ పనులు ఏపీలో నిర్వహించాలని కోరారు.

## సంతాన లక్ష్మిగా కనకమహాలక్ష్మి అమ్మవారు

7వపేజీ తరువాయి

గులాబీలు పూజ నిర్వహించబడును అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఏం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీస్, వి మారుతిప్రసాద్ ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వహాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యత లేని అధికారం అనే రుగ్మతే నేటి కాంగ్రెస్ పార్టీకి శాపం

7వపేజీ తరువాయి

కాం గ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి అప్పగించిన సందర్భాలు కోకొల్లలన్నారు. దివంగత నేతలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ , పీవీ నరసింహారావు ఈప్రక్రియను పెద్ద గొడవలు లేకుండా పూర్తి చేశారన్నారు. కానీ , సోనియా హయాంలో అంతటి గొప్ప అనవాయితీగా దూకుడుగా అమలు చేయడం ఎందరో కాంగ్రెస్ నాయకులను నొచ్చుకునేలా చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీలో జోడు పదవులు ఉండకూడదనే జైపూర్ తీరా్మనం తప్పకుండా అనుసరించాలని రాహుల్ గాంధీ నిర్ణయించుకున్నారన్నారు. రాజస్థాన్ కాంగ్రెస్‌సీఎం ఆశోక్ గహ్లోత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామాంకన పత్రాలు దాఖలు చేయడానికి ముందే ఆయన స్థానంలో కొత్త కాంగ్రెస్ శాసన సభాపక్ష నేత ఎన్నికల ప్రక్రియను తొందరపడి కాంగ్రెస్ అధిష్టానం చేపట్టిందన్నారు. ఎక్కడా తమ నేత గహ్లోత్‌ను తమకు దూరం చేస్తారోననే అందోళనతో దాదాపు 90 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు , హైకామాండ్ దూతలు మల్లిఖార్జున ఖర్గే, అజయ్ మాకన్‌లకు షరతులు విధించడమే గాక తమకు ఇష్టం లేని నేత సీఎం అవుతారనే భయంతో తమ శాసన సభ్యత్వానికి రాజీనామా కూడా చేసి స్పీకర్ సీపీ జోషిని కలిశారనా న్నరు. 2009-12 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను కుదిపేసిన కాంగ్రెస్‌సంక్షోభం గుర్తుకోస్తోందన్నారు. ఏపీలో కాంగ్రెస్ అధిష్టానం చేసిన ఘోర తప్పిదాలతో తదితరవి చేతి గుర్తు పార్టీ చర్యలు చివరికి దక్షిణాదిలో ఏ ఒక్క రా ష్ట్రంలో దానికి అధికారం లేకుండా చేశాయన్నారు. నెహ్రూ, ఇందిరమ్మ , రాజీవ్ వంటి గొప్ప నేతలను అందించిన నెహ్రూ, గాంధీ కుటుంబ వారసులు నేడు బాధ్యత లేని అధికారం ఉండాలనే బలహీనత నుంచి బయట పడలేకపోతున్నారన్నారు. ఈకుటుంబ రుగ్మతే ఎంతో ఘన చరిత్ర ఉన్నప్రస్తుత కాంగ్రెస్ సంక్షోభానికి , నిరంతర పతనావస్థకు కారణమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నా వినే నాథుడే లేరన్నారు.

### మహిళ సాధికారత ఆర్థిక అభివృద్ధి జగనన్న ప్రభుత్వం ధ్యేయం

7వపేజీ తరువాయి

తన సొంత నిధుల నుండి పంపిణీ చేస్తున్న పెన్షన్లు ఇంటి పునర్నిర్మాణం వివిధ సంఘాలకు కమ్యూనిటి హాళ్లు నిర్మిస్తున్న విషయాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ప్రారంభంకి ముందుగా ఆనంద్ అందరిన్ని ముఖ్య అతిధులను ఘన స్వాగతం పలికారు. సభ ముగిసిన పిదప ముఖ్య అతిధులను శాలువా, జ్ఞాపిక, పూలమాలలో ఆనంద్‌కుమార్ , బెహరా భాస్కరరావు లు సన్మానించారు. ఈకార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో గల వార్డు కార్పొరేటర్స్ జోనల కమిషనర్లు, ఏపీడీలు, ఎక్స్ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, వివిధ సంఘాల సభ్యులు అనుబంధ సంఘాలు సభ్యులు కార్యకర్తలు డ్వాక్రా మహిళలు, సచివాలయం సిబ్బంది, యువత, మహిళలు అర్పీలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అభివృద్ధిని పరిగెత్తించడంలో జగనన్న అగ్రగామి

7వపేజీ తరువాయి

చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెహరా భాస్కర్‌రావు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో జియ్యాని మారుతి, జియ్యాని విజయ్, వేమల్ల శ్రీనివాసరావు, ఆల్ఫాకృష్ణ, కంచిపాటి వెంకటరమణ, శ్రీదేవి వర్మ, రామోజీ నారాయణమ్మ గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయడు, 89వ వార్డు నాయకులు ఐతంశెట్టి కోటేశ్వరరావు, ఆళ్ల పైడిరాజు, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, చుక్క ప్రసాదరెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంట2ఈర్లు, యువత, మహిళలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి బొత్సగారూ.. చేసిన అభివృద్ధి చూపించరూ..!

7వపేజీ తరువాయి

వేధిస్తున్న ప్రభుత్వం దసపల్లా భూముల వ్యవహారంలో మాత్రం రాత్రికి రాత్రి రికార్డులు తారుమారుచేసి అనుమతులు ఆఘమేఘాల మీద ఇచ్చారని ఆరోపించారు.ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే దసపల్లా భూముల వ్యవహారంపై సమీక్ష జరపాలని జీవీఎల్ డిమాండ్‌చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇదే సమస్యపై ప్రస్తుత జిల్లా మంత్రి రగడ చేశారని నేడు సదరు మంత్రి ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన నిలదీశారు. టూరిజం, ఐటి, డిఫెన్స్, పెట్రోలియం, ఫిషింగ్, మెగా ఇండస్ట్రీస్, విద్య వంటి అనే రంగాల్లో విశాఖ అభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని ఎంపి జీవీఎల్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంటో బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి లక్షలా పక్కా గృమాలు ఇస్తామంటున్నారు. కాని ఇప్పటికే కట్టిన ఇళ్ళు ఎందుకు లబ్ధిదారులకు అప్పగించడం లేదని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు, నేడు జగన్మోహన్‌రెడ్డి ఇళ్ళ చూపించి ప్రజలతో ఆడుకుంటున్నారని జీవీఎల్ విమర్శించారు. రాష్ట్రంలో రుణ యాప్‌ల దారుణాలను ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారని డిమాండ్‌చేశారు. రుణ యాప్‌ల ద్వారా ప్రజలను కాల్చుకుతింటున్న వారికి అధికారపార్టీ నాయకుల అండదండలున్నాయని ఆరోపించారు. రుణ యాప్‌లపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ దసపల్లా భూ కంభకోణం విలువ నాలుగువేల కోట్లన్నారు. దసపల్లా భూముల వ్యవహారంలో గతంలో వైకాపా మంత్రి నానా యాగీ చేశారని నేడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూములను కబ్జా చేస్తున్నారు. ఆరోపించారు. దసపల్లా భూముల పరిరక్షణకు వీలుగా పోరాటానికి సిద్ధమని, ఆ భూముల్లో నిర్మాణాలు జరిగినా భవిష్యత్‌లో వాటిని కూలగొట్టిస్తామని ఆయన హెచ్చరించారు. పేదల స్థలాలను 22ఏలో చేర్చి పెద్దలతో మాత్రం క్విడ్ ప్రో కో చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ వాలంటీర్లను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. తమ వద్ద ఆధారాలున్నాయని తగిన సమయంలో ఫిర్యాదు చేస్తామని విష్ణుకుమార్‌రాజు హెచ్చరించారు. విశాఖ నార్త్ నియోజకవర్గంలో సంతోషిమాత కాలనీలో 80మందికి వివాదాలు తరువాత కోర్టు ఆదర్సు ఇచ్చినా వారి ఇళ్ళకు నేటికీ విద్యుత్, మంచినీటి కనెక్షన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఒకవైపు వైసీపీ అరాచకపాలన కొనసాగిస్తూ ప్రజలను దోచుకుంటుంటే వాటిపై పోరాడకుండా ఏపీకి బీజేపీ అన్యాయం చేసిందంటూ కొన్ని మీడియా సంస్థలు బురద జల్లుతున్నాయన్నారు. విశాఖ రైల్వేజోన్ రాదని కమ్యూనిస్టులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, డిఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈశాన్య రాష్ట్రాల్లో ఫుట్‌బాల్ క్రీడకు విశేష ఆదరణ

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఈశాన్య రాష్ట్రాలలో ఫుట్ బాల్ క్రీడ కు విశేష ఆదరణ ఉందని నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల క్లబ్‌తో భాగస్వామ్యం రెండవ సంవత్సరంలోకి ప్రవేశించినందున సీగ్రామ్ ఇంపీరియల్ బ్లూ దాని మద్దతును బలోపేతం చేయడం కొనసాగిస్తుందని పెర్నోడ్ రికార్డ ఇండియా జీఎం ఇస్విందర్ సింగ్ అన్నారు. పరిశ్రమలోని అత్యంత ప్రసిద్ధ బ్రాండ్లలో సీగ్రామ యొక్క ఇంపీరియల్ బ్లూ దేశవ్యాప్తంగా ఉన్న యువత యొక్క అభిరుచికి నిరంతరం మద్దతు గేమ్‌లో ఎన్ఈయూఎఫ్ సీ విజయం చేయడానికి అవకాశం అందిస్తుందన్నారు. నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ హెడ్ ప్రియా రుంచల్ మాట్లాడుతూ సీగ్రామ్ యొక్క ఇంపీరియల్ బ్లూ వంటి డైనమిక్ బ్రాండ్‌తో తమ భాగస్వామ్యం రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టడం ఆనందంగా వుందన్నారు. ప్రజల హృదయాల్లో ఫుట్‌బాల్ లోతుగా పాతుకుపోయిందని చెప్పారు.

## బ్యాంకింగ్ సేవల పట్ల ఎటువంటి అవరోధాలు ఉండరాదు

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

బ్యాంకింగ్ సేవలు ప్రజలకు త్వరితగతిన అందించాలని ఎటువంటి అవరోధాలు ఉండకుండా చూసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్డు మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు అమరా అన్నారు. క్రెడిట్ కార్డులు మాత్రమే జారీచేసే ఎస్‌బీఐ కార్డు ఈ పండుగ సీజన్ 2022 సందర్భంగా సెప్టెంబర్ 22నుంచి అక్టోబర్ 31, కస్టమర్లకు అనేక అద్భుతమైన ఆఫర్లు తీసుకొని వచ్చిందన్నారు. ప్రథమ, ద్వితీయ తృతీయ శ్రేణిలో నగర్లాలో ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ మర్చంట్ల ద్వారా 1600ప్లస్ ఆఫర్లు అందిస్తోందని ఈ పండుగ వేళ కస్టమర్ల షాపింగ్ అనుభూతి ని మరింత లాభదాయకంగా మార్చాలని ఎస్‌బీఐ కార్డ్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎలక్రాటనిక్స్ మొబైల్ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ జువెలరీ ట్రావెల్, ఇతర ఆన్‌లైన్ మార్కెట్ ప్రదేశాలకు ఈ ఆకర్షనీయమైన ఆఫర్లు విస్తరించి ఉన్నాయని ఎస్‌బీఐ కార్డు కస్టమర్‌ల కోసం పండగ ఆఫర్‌లో భాగంగా 2600నగరాల్లోకి 70కి పైగా జాతీయ ఆఫర్లు 1550 ప్రాంతీయ హైపర్‌లోకల్ ఆఫర్స్ ఉన్నాయని చెప్పారు.

## కాలుష్య నియంత్రణకు పాటుపడాలి

అల్లిపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

పెరుగుతున్న పొగ కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని దీంతో పాటు పర్యావరణ దెబ్బతింటుందని టీకేఎం సేల్స్, స్ట్రాటజిక మార్కెటింగ్ విభాగం అసోసియేషట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్‌సూద్ అన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనంలో టాప్ నాలుగు గ్రేడ్లకు ధరలు ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటర మిగిలిన ఏడు గ్రేడ్ల అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనాలు ధరలు ప్రకటించింది. ఇంధన సామర్థ్యం కనెక్టెడ్ కార్ ఫీచర్లతో భారతదేశ మొబిలిటీ అనుభవంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిదన్నారు. ఇప్పుడు మిగిలిన ఏడు గ్రేడ్ల ధరలను కూడా ఉత్సాహంగా స్వాగతిసారని అనుకుంటున్నామన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ టయోటా భారత్.కామ్ ఆన్‌లైన్‌లో తమ బుకింగ్ లు చేసుకోవచ్చునని లేదా టయోటా డీలర్లను కూడా సందర్శించవచ్చునని చెప్పారు.

## 2న శాంతినికేతన్ పూర్వ విద్యార్థుల కలయిక

పద్మనాభం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న శాంతినికేతన్ రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక అక్టోబర్ 2న ఉందని శాంతినికేతన్‌లో చదివిన ప్రతీ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని వ్యవస్థాపకులైన సూరకాశి నారాయణరావు తెలిపారు.

## జీకేవీధి వైకాపాలో విభేదాలు పర్వం

### ఎంపీపీ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న వైస్ ఎంపీపీలు

గూడెంకొత్తవీధి(నర్సీపట్నం) సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బోయిన కుమారికి వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడుకు మధ్య గత కొన్ని రోజుల నుండి విభేదాల పర్వం నడుస్తుంది. ఈ మేరకు వైస్ ఎంపీపీలు మాట్లాడుతూ ఎంపీపీ మమ్మల్ని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని వైస్ ఎంపీపీలుగా మేము ఉన్నప్పటికీ కూడా ఎటువంటి ప్రమేయం లేకుండా అనేక కార్యక్రమాలకు సొంత నిర్ణయాలు తీసుకుంటుందని తోటి వైస్ ఎంపీపీలు అనే ఆలోచన కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషమై పాడేరు ఎమ్మెల్యే అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని కూడా కలసి వివరించడం జరిగిందని, అయినప్పటికీ సమస్య పరిష్కారం కార్యరూపం దాల్చలేదని ఇది చాలా బాధకరమైన అంశమని వాపోయారు. ఎంపీపీతో మాకున్న సమస్యను పరిష్కరించేంతవరకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు బాయ్ కట్ చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలకు చూస్తున్న తీరులో మమ్మల్ని కూడా చూడటం శోచనీయమైన అంశమని ఈ మధ్యకాలంలో మా ఆవేదనను మాజీ మంత్రి పసుపులేటి బాలరాజుకి, ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వేశ్వరరాజుకి, కూడా వివరించడం జరిగిందని ఎంపీపీతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ పెద్దలు గమనించి ఎంపీపీ తీరును మార్చి పార్టీలో అందరూ ఒకటే అనే భావాన్ని నింపాలని కోరుతున్నారు. పార్టీ కుటుంబంలో జరుగుతున్నటు వంటి విషయాలు సామాన్య ప్రజలకు తెలిస్తే ఓటు బ్యాంకు విష యంలో చాలా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని పార్టీలో ఎవరినీ చిన్నచూపు చూడ కూడదని పార్టీకి నష్టం జరిగే కార్యక్రమాలు ఎంపీపీ మానుకోవాలని ఆవేదనను వెళ్ళబుచ్చుకుంటున్నారు.

## మానవత్వం చాటుకుంటున్న జీకేవీధి పాత్రికేయులు

### అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి పది వేలు ఆర్థిక సహాయం

గూడెంకొత్తవీధి(నర్సీపట్నం) సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలో బోడ కొండమ్మ సాంబరీ దేవి పాత్రికేయ బృందం మానవత్వం చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విలేఖరి మాధురి బాలకృష్ణకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజులుగా ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ భరోసానిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల ప్రజల మన్ననలు జీకేవీధి పాత్రికేయ బృందం పొందుతున్నారు. గతవారం స్వర్గీయ పాత్రికేయుడు ముక్కలి రాము ప్రథమ వర్ధంతి జ్ఞాపకార్థంగా వందమంది పేదవారికి చీరలు, దుప్పట్లు, పంపిణీ చేసి మంచి మనసు చాటుకున్నారు. అది మరువక ముందే మరో పాత్రికేయ మిత్రునికి అనారోగ్యంతో ఆపద వస్తే మేమున్నామంటూ భరోసానిస్తూ, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బోడ కొండమ్మ సాంబరిదేవి పాత్రికేయ బృందం అధ్యక్షులు సాయం రమణ మాట్లాడుతూ తోచిన దాంట్లో సమస్యల్లో ఉన్న వారికి సహాయం చేయడం ఎంతో తృప్తిగా ఉందని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. జీకేవీధి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్న గృహ సముదాయాలను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారిణి

యలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలోని షేక్‌కిల్‌పాలెం గ్రామంలో జరుగుతున్న జగనన్న గృహ సముదాయాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారిణి ఎన్ సరోజినీ పీడీ, ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సమయంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తిస్థాయిలో త్వరగా నిర్మాణాలు చేపట్టేలా చూసుకోవాలని అధికారులకు తెలియజేశారు.

## రసాభసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పట్టణంలో యానాద్రి కాలువ సమస్యపై ప్రధాన దృష్టి సారించాలి : మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా**

**నిధుల కొరత ఉన్న కారణంగా పాలకవర్గం సహాయంతో పూర్తి చేయవచ్చన్న చైర్మన్**

**పారిశుద్ధ్య కార్మికులకు వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌ని బ్లాక్ లిస్ట్ లో పెట్టండి: చైర్మన్**




యలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజారోగ్య సంబంధిత విభాగంలో పలు మరమ్మతులకు రూ.80,000, 24వ వార్డులో గల హిందూ స్మశాన వాటికలో ఫ్లోరింగ్, విద్యుత్ సదుపాయాలు, క్రియేషన్ ప్లాట్‌ఫారంలు నిర్మించుటకు రూ.11,19,708ల నిధులు కేటాయింపుకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం వివిధ అంశాలపై మున్సిపల్ అధికారులను కౌన్సిలర్లు నిలదీశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విషయాలపై త్వరగా స్పందించాలని అధికారులకు సూచించారు. పట్టణంలో యానాద్రి కాలువ ప్రధాన సమస్యగా ఉన్నదని దాని వలన ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు దౌరవ తీసుకుని సమస్య తొందరగా పరిష్కరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. బెజవాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు సంబంధించి రూ.500 ఇల్లులు ఒకరి పేరు మీద ఇప్పటికే మంజూరు అవ్వగా ఇటీవల వాళ్లకి అదే ఇల్లులను అదే బ్లాక్ నెంబర్లతో వేరే వారి పేరు మీద ఉన్నాయని ఆరోపించగా చైర్మన్ సమాధానమిస్తూ బోర్డు ఏర్పాట్లలో అటువంటి అవకతవకలు జరిగిందని ఇవ మాటకు ఏప్పి రాజకీయ పరంగానా ప్రకారం జరిగిందో తెలియదు కాని నేను గత ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు అన్ని అర్హతలు గల 130 మంది పేదవారికి ఇచ్చిన ఇల్లులు కూడా రద్దు చేశారని నేనవరితో చెప్పుకోవాలని అసహనం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ మదికేశ్వరరావు మాట్లాడుతూ ప్రజారోగ్య సంబంధిత విభాగం ద్వారా ఇటీవల పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేసిన సబ్బులు, నూనె వివిధ వస్తువులు పరిమాణంలో కానీ, నాణ్యతలో కానీ వర్క్ ఆర్డర్‌లో ఇచ్చినటువంటి విధంగా లేవని దీనిపై కమీషనర్ తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపైనా చైర్మన్ స్పందిస్తూ పారిశుద్ధ్య కార్మికులకు వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టరుని బ్లాక్ లిస్టులో పెట్టండని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డి.ఈ వీరయ్య, మున్సిపల్ సిబ్బంది, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. పలువురు కౌన్సిలర్లు వారి వ్యక్తిగత కారణాల వలన సమావేశానికి హాజరు కాలేదు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు

యలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో శుక్రవారం ఉదయం నుంచి అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ ప్రజలందరూ అమ్మవారికి పసుపు కుంకుమ సళ్లు కానుకలు అమ్మవారికి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ గ్రామంలో ప్రతి కుటుంబంలోని నవరాత్రులలో తొమ్మిది రోజుల్లో భవాని మాలవేస్తారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి పసుపు కుంకుమలతో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. గ్రామంలో భవానీలందరూ దసరా ఉత్సవాలకు విజయవాడలో ఉన్న అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారు. ఈ సంవత్సరం 350మంది భవానీలు మాలధారణ చేశారని గురుభవాని తెలియజేశారు.

## గడ్డివలసలో ఉచిత మెడికల్ క్యాంప్

పాడేరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త

మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.గోపాల కృష్ణ ఆధ్వర్యంలో డోకులూరు సచివాలయం పరిధిలోని గడ్డివలస ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ లో గడ్డివలస, బురుగువలస, బురుగుపుట్టు జి.కొత్తూరు చిన్న కొత్తూరు గ్రామాల ప్రజలకు సుమారు 121 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో సుమారుగా 25 మందికి బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు, 15మంది గర్భిణులకు, సాధారణ జ్వరాలతో బాధపడుతున్న 20మందికి రక్త పరీక్షలు చేశారు. ఇతర చిన్న చిన్న వ్యాధులతో బాధపడుతున్న 61మందికి పరీక్షించి ఉచితం మందులు, వైద్య ఆరోగ్య సేవలు అందించడం జరిగింది. డాక్టర్ గోపాలకృష్ణ ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలు చెప్పి గర్భిణులు డాక్టర్ల వద్ద చెకప్‌లు చేస్తుండాలని, ఇంటి వద్ద ప్రసవం చేసుకోరాదని ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని, అప్పుడే పుట్టిన పిల్లలకు ఆరోగ్య సంబంధిత సమస్యలు వెంటనే ఆసుపత్రికి రావాలని ఆరోగ్య సంబంధిత స్థానికంగా ఉన్న ఆశలకు, అంగన్వాడీలకు తెలియపరచాలని వారి ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని, ప్రయివేట్ ఆసుపత్రిలో వెళ్లడం వలన అధికంగా డబ్బులు ఖర్చులు అవుతాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా మంచి వైద్యం అందిస్తున్నామని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సిహెచ్ అన్నపూర్ణ, హెచ్ వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పుష్పవతి, కె.జగన్నాధం, మణికుమారి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని టిడిపి రిలే నిరాహారదీక్ష

యలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడమనేది తెలుగుజాతికి జరిగిన పెద్ద అవమానమని అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు బుద్దా నాగ జగదీశ్వరరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలంటూ రిలే నిరాహారదీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బుద్ద నాగ జగదీశ్వరరావు, సీనియర్ టీడీపీ నాయ కులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వర రావులు మాట్లాడుతూ అన్ని మెడికల్ కాలేజీలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్న సం కల్పంతో నందమూరి తారకరామారావు హెల్త్ యూనివర్శిటీని 1986లో స్థాపించారని గుర్తు చేశా రు. నందమూరి తారకరామారావు 1996లో మరణించిన తర్వాత ఆయన జ్ఞాపకార్థం హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును చంద్రబాబు పెట్టారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కూడా ఆ పేరును తొలగించాలన్న ఆలోచన చేయలేదని అభిప్రాయపడ్డారు. అలాంటి ప్రజానాయకుడి పేరును జగన్ మార్చటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, పార్లమెంట్ కార్యదర్శి కాండ్రకోట చిరంజీవి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు(శేషు), నియోజకవర్గ తెలుగు రైతు అధ్య క్షులు కొఠారి సాంబశివరావు, అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం, కేసు నమోదు

యలమంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలో గల ఒక పెట్రోల్ బంక్ వద్ద ఒక వ్యక్తి వద్ద అక్రమంగా ఉన్న 58 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు టౌన్ ఎస్సై వై.అమన్‌రావు తెలియజేశారు.

## గుండెపోటుతో 108 పైలెట్ మృతి

జి.మాడుగుల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



జి.మాడుగులలో 108 పైలెట్‌గా పనిచేస్తున్న దాసరి కనకరాజు గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం విధులకు హాజరై విధులు ముగించుకొని పాడేరులో తన నివాసానికి వెళ్ళాడు. శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలిం చే వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు పొందుతూ మృత్యువాతపడ్డాడని తెలిపారు. కనకరాజు మృతికి వన్ జీరోఎయిట్ డివిజనల్ మేనేజర్ ఇబ్రహీం యూనియన్ నాయకులు శ్రీను త్రినాధరావు ప్రసాద్ తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## బాధ్యతాయుతంగా సమస్యలు పరిష్కారం



### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అధికారులు బాధ్యతాయుతంగా స్పందన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కల్యెకర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల కృష్ణ సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధితో కలిసి శుక్రవారం వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 67 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించక పోతే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. రెవెన్యూ, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలపై కోర్టు కేసులు ఉన్నాయని కోర్టు కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో సర్వేయర్లతో సమావేశాలు నిర్వహించాలని సబ్‌కలెక్టర్‌కు సూచించారు. సచివాలయం స్థాయిలోను మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు.

### స్పందనకు 67 వినతులు

స్పందనకు 67 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జి.కె.వీధి మండలం జర్రెల పంచాయితీ రహదారి అటవీ శాఖ అనుమతులు లేక అసంపూర్తిగా నిలిచిపోయిందని రోడ్డుపనులు పూర్తి వేయాలని ఎంపిటిసి ఎ.లోవలక్ష్మి వినతిపత్రం సమర్పించారు. జి.కె. వీధి పంచాయితీ నూతులు గ్రామానికి రహదారి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నామని రహదారి నిర్మించాలని గ్రామస్తులు గుంట బుజ్జిబాబు, క.మబూహనరావు వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం గదబపాలెం సర్పంచ్ ఉల్లి నర్సమ్మ పంచాయితీ పరిధిలోని డ్రైనేజీలు, పంట చెరువులు, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. జి.కె.వీధి మండలం మెండి గెడ్డ సర్పంచ్ అడపా ప్రియాంక జైల కాలనీ, తోటల గొంది గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు. జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయితీ మొండి కోట గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త కిముడు అనసూయ తనకు రావలసిన 2019, 2020సం.లకు సంబంధించిన జీతాలు విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం పెదలోచలి పంచాయితీ పనసలపాడు గ్రామానికి చెందిన కొర్రా బుల్లమ్మ ఆశ కార్యకర్త ఉద్యోగం కోసం దరఖాస్తు చేశారు. గిరిజన సంక్షేమశాఖ డిడి ఐ.కొండలరావు, ఈఈలు డి.వి.ఆర్ ఎం.రాజు, కె.వేణుగోపాల్, రహ దారులు భవనాలశాఖ ఇఇ బాలసుందరబాబు, డిఇఓ డా.పి.రమేష్. అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓటరు అంగీకారంతో ఆధార్ అనుసంధానం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు సెప్టెంబరు 30 ప్రభాతవార్త

ఓటరు అంగీకారంతో ఓటరు జాబితాకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్‌లో 274-పోలింగ్ బూత్, గుడివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 270-పోలింగ్ బూత్, లగిశపల్లి ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో 282-పోలింగ్ బూత్‌లను శుక్రవారం పరిశీలించారు. ఫారం 6బిలను తనిఖీ చేశారు. ఎంత మంది ఓటర్లుకు ఆధార్ ఎన్ రోల్ చేశారని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

### మన బడి నాడు నేడు పనులపై ఆరా

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళశాల, గుడివాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. మంజూరైన నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జూనియర్ కళాశాలలో ఆధునీకరణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. రూ.15 లక్షలు రివాల్వింగ్ ఫండ్ విడుదలైందని వాటితో చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్నారు. తార్పాలిన్లను కొనుగోలు చేసి సిమెంటును సక్రమంగా భద్రపరచాలని సూచించారు. ప్రిన్సిపాల్ స్వయంగా పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. లగిశపల్లిలో సచివాలయం సిబ్బందితో మాట్లాడి పసుపు గిట్టుబాటు ధరపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు, విద్యాశాఖ సహాయ సంచాలకులు డి.ఉదయ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ కె.ప్రసన్నకుమార్ జూనియర్ కశాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

నర్సీపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

నర్సీపట్నం సబ్ రిజిస్టారు కార్యాలయ పరిధిలోని యావన్మంది దస్తావేజు లేఖర్లుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు 2 జనవరి 2022 నుండి తలపెట్టిన ఎంపిక కాబడిన సచివాలయాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుపుటకు నిర్ణయించినందున, సదరు సచివాలయాలలో రిజిస్ట్రేషన్‌లు జరుపుట వలన విలువైన కోట్లాది ఆస్తులకు సంబంధించి దస్తావేజులు తప్పుగా నమోదు జరిగినట్లు అయితే ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉండడమే కాకుండా దస్తావేజు లేఖరుల వ్యవస్థ కనుమరుగయ్యే అవకాశం ఉంది కాబట్టి ఇది దస్తావేజు లేఖర్లు మనుగడకు, జీవన భృతికి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున, రిజిస్ట్రేషన్‌లను దస్తావేజు లేఖర్లే వ్రాసి యిచ్చే పద్ధతిని అమలు జరుపమని కోరుతూ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు 1 అక్టోబర్ శనివారం నర్సీపట్నం సబ్ రిజిస్టారు ఆఫీసు పరిధిలో ఉన్న దస్తావేజు లేఖర్లు అందరూ పెన్ డౌన్ చేసి ప్రభుత్వం దృష్టికి దస్తావేజు లేఖర్ల ఇబ్బందులను తెలియజేయుటకు గానూ సహకరించ వలసినదిగా కోరడమైనది.

## అర్హత కలిగిన పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి

భీమునిపట్నం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పట్టభద్రుల మేధావులు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకొని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా సేవకుడిని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించే వ్యక్తిని ఎన్నుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్ల నమోదుపై గంటా నూకరాజు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ అర్హత కలిగిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకొనుటకు అర్హుడని అన్నారు. అక్టోబర్ 1 నుండి నవంబర్ 7 వరకు అవకాశం ఉందని అన్నారు. గెజిటెడ్ అటెస్టెడ్ చేసిన డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు జెరాక్స్, ఒక పాస్ ఫోటో జతచేసి ఫారం 18ని నింపి ఆర్డీఓ కార్యాలయంలో గాని, తహశీల్దార్ కార్యాలయంలో గాని అందజేయాలని పట్టభద్రులను గంటా నూకరాజు కోరారు. ఇంతకుముందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసిన వారు కూడా కొత్తగా నమోదు చేసుకోవాలని అన్నారు. పాత ఓటరు లిస్ట్ మొత్తం రద్దయిందని అందువలన కొత్త ఓటర్లు, ఇంతకుముందు ఓట్లు వేసినవారు కూడా కొత్తగా నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యావంతులు, మేధావులు అందరూ కూడా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకొంటే మంచి ఉన్నతమైన వ్యక్తిని ఎటువంటి అవినీతి అక్రమాలకు తావివ్వని వ్యక్తిని ఎన్నుకొని శాసన మండలికి పంపించవచ్చని, దాని ద్వారా మన భవిష్యత్, రాబోయే తరం భవిష్యత్, మన రాష్ట్రం భవిష్యత్ కూడా ఉజ్వలమైనదిగా ఉంటుందని అన్నారు. సుసంపన్నమైన రాష్ట్రానికి అందరూ సహకరించాలని గంటా నూకరాజు కోరారు.

## తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని అడ్డురోడ్డు జాతీయ రహదారి వద్ద అచ్యుతాపురం నుండి పాయకరావుపేట మండలం డెక్కన్ కంపెనీకి తరలిస్తున్న బుథిల్ లిథియం రసాయనాలతో కూడిన 12 సిలెండర్లతో వెళ్తున్న ఐషర్ వ్యాన్ అదుపుతప్పి సైడ్ కాలువలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్లియర్ చేశారు. బుథిల్ లిథియం రసాయనానికి వాటర్ తగిలితే ఫైర్ అయ్యే అవకాశాలు ఎక్కువని తెలిసిన పిమ్మట స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఒకవేళ ప్రమాదం అంటూ జరిగితే భారీ ప్రాణ, ఆస్తినష్టం జరిగేదని స్థానిక అధికారులు తెలిపారు.

## టెట్ పరీక్షలో అర్హత సాధించిన ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

తగరపువలస, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్ష ఫలితాలలో తగరపువలసకు చెందిన ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు సంస్థ డైరెక్టర్ పోలిపిల్లి నర్సింగరావు తెలిపారు. కోచింగ్ సెంటర్ నుంచి 50 మంది శిక్షణ పొందగా 46 మంది అర్హత సాధించినట్లు చెప్పారు. వీరిలో కె.సురేఖ 150 మార్కులకు గాను 136.62 మార్కులు, ఆర్.మహేశ్వరి 136.12 మార్కులు, జె.లిఖిత 129.29 మార్కులు, ఆశీర్వాదం 124.16 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరిని డైరెక్టర్ సత్కరించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చి కష్టపడి చదివినట్లు తెలిపారు. విద్యార్థులు మాట్లాడుతూ డైరెక్టర్ మంచి శిక్షణ అందించారనీ అన్నారు.

## నాడు నేడు పనులపై సమీక్షా సమావేశం

భీమునిపట్నం సెప్టెంబర్30 ప్రభాతవార్త



నాడు-నేడు పనులు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా భీమిలి నియోజకవర్గం మూడు మండలాలు జీవిఎంసిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా నాడు నేడు స్కూల్‌లో జరుగుతున్న పనులు అయినటువంటి ప్రహరీ గోడలు తరగతి గదులు ఫర్నిచర్ ఇతర మౌళిక సదుపాయాలు అన్నీ కూడా నాడు నేడు క్రింద ఫస్ట్, సెకండ్ పేజ్ కలిపి నియోజకవర్గం స్థాయిలో 246కి రూ.88 కోట్ల 17 లక్షలు వ్యయంతో పనులు అన్ని నాణ్యతతో త్వరితగతిన జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో సాంకేతిక ఆలస్యం ఏమైనా ఉంటే నా దృష్టిలో పెట్టాలని మాట్లాడారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. కార్య క్రమంలో వచ్చిన సమస్యలను ఏరోజుకి ఆరోజు అప్లోడ్ చేసి కేటాయించిన నిధులతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎండివోలు, ఎంఆర్వోలు, పంచాయితీ రాజ్‌శాఖ, విద్యాశాఖ, భీమిలి నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకులు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణంకి శ్రీకారం చుట్టిన అవంతి

ఆనందపురం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలో గల దబ్బందా, గోరంట్ల, రామవరం, భీమన్న దొర పాలెం, ముచ్చెర్ల, తంగుడుబిల్లి, గ్రామాల పరిధిలో చరవాణి వినియోగార్థం సెల్ టవర్‌లు లేక పలు విధాలైన కమ్యూనికేషన్స్ విషయంలో ప్రజలు దీర్ఘకాలికంగా ఇబ్బందులు పడుతున్న విషయం భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకురావడం జరిగింది. అవంతి ఆదేశాలతో స్థానిక నాయకులు బిఎస్ ఎన్ఎల్ అధికారులతో ఆయా ప్రాంతాల్లో సర్వే చేసి సెల్‌టవర్‌కి అనుకూలంగా ఉన్న ప్రాంతం ఎక్కడ అన్నది గుర్తించిన అనంతరం త్వరలోనే టవర్ నిర్మాణం చేపట్టడతామని అధికారులు చెప్పడం జరిగింది. అవంతి శ్రీనివాసరావు చొరవతో సంబంధిత గ్రామాల్లో విద్యార్థులకు ఉద్యోగులకు పలు రకాల వినియోగదారులకు ఉపయోగకరంగా చేస్తున్నందుకు దీర్ఘకాలిక సమస్య తీరుతున్నందుకు స్థానిక ప్రజలు అవంతి శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఇన్‌చార్జ్ మహేష్, బిసిఎన్ఎల్ డిజిఎం శ్రీనివాసరావు, ఏజిఎం శ్రీకాంత్, ఎస్.డి.ఈ జీ.వి. సతీష్, సీని యర్ నాయకులు కాకర్లపుడి శ్రీకాంత్ రాజు, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మజ్జి వెంక ట్రావు, గంట్రెడ్డి శ్రీనివాసరావు, లెంక రాంబాబు, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, డోల దేముడు, బలిరెడ్డి మహేష్, ఎంపిటిసి కృష్ణ సర్పంచి బంటు చిన్నా, జీనాల రమణ, సియాద్రి పరదేశి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ భాష హిందీతో ఎనలేని ఉపయోగాలు

### హిందీ పక్షోత్సవ దివస్ ముగింపు వేడుకల్లో గంటా నూకరాజు

భీమునిపట్నం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



హిందీతో దేశంలో ఉండే అనేక వ్యవస్థల్లో వివిధ రకాలుగా ప్రయోజనాలు లభిస్తున్నాయని, అందుకోసం ప్రతీ విద్యార్థి హిందీని ప్రత్యేక ప్రామాణికంగా తీసుకొని విద్యాభ్యాసం చేయాలని ఆదర్స్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పిలుపునిచ్చారు. జాతీయ హిందీ పక్షోత్సవ దివస్ ముగింపు వేడు కలకు ముఖ్యఅతిధిగా గంటా నూకరాజు విచ్చేసి వివిధ రకాల విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ హిందీ ప్రచారంలో భాగంగా ఆదర్స్ హిందీ ప్రేమి మండలి అనే సంస్థను స్థాపించి దేశ వ్యాప్తంగా అనేక కేంద్రాల్లో ఇటువంటి సంస్థలు ద్వారా హిందీ నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఆవిధంగా భీమిలి శాఖ అధ్యక్షులు కాళ్ళ సూర్య రామకృష్ణారావు మాస్టర్ ఎంతో శ్రమించి ప్రతీ పాఠశాలను సందర్శించి హిందీ ప్రాథమిక, మాధ్యమిక, విశారద లాంటి పరీక్షలు నిర్వహించి హిందీ నేర్పించడంలో ప్రాథమిక పాత్ర పోషి స్తున్నారని అన్నారు. ఇంతటి వ్యవస్థను నడు పుతున్న మాస్టర్‌కి నా హృదయ పూర్వక అభినంద నలు చెప్పారు. ఆదర్స్ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ జాతీ య హిందీ పక్షోత్సవ దివస్ సందర్భంగా 14 నుండి 29 వరకు విద్యార్థిని విద్యార్థులకు తెలుగు, హిందీ భాషలో వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు ప్రధా నం చేయడం జరిగిందని, 10 మంది విద్యార్థులకు హిందీ ప్రమాణ పత్రాలు (సర్టి ఫికెట్స్) గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు చేతులమీదుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, వియ్యపు పోతురాజు, అల్లిపిల్లి మురళి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు మార్పుపై దేశం నిరసన దీక్షలు



మాడుగుల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాడుగుల బస్టాండ్ ఆవరణలో వైద్య విశ్వవిద్యాలయానికి పేరును కుట్రపూర్తిగా తొలగించడాన్ని నిరసిస్తూ, మళ్లీ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి, ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని కోరుతూ మాడుగుల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు ఆధ్వర్యంలో మాడుగుల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కుమార్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎక్స్ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, అనకాపల్లి పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి, ఎక్స్ ఎంపీపీ కొట్నాన త్రినాథ్, అనకాపల్లి పార్లమెంట్ టిఎన్‌టియుసి సెక్రెటరీ కాళ్ళ నర్సింగరావు (రాజు), మాడుగుల మండలం తెలుగు యువత అధ్యక్షుడు వడ్డీ రాజ్ కుమార్, అప్పన రమణ, మాడుగుల నియోజవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెల్లీ సూర్యప్రకాశరావు, చింతలపాటి రాజు, మజ్జి బాబ్జి, గాదిరాయి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అప్పారావు, శనివాడ శ్రీను, కొల్లి రమణ, బాలిబోయిన శ్రీను, ముకుందపురం సన్ని, మాడుగుల నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోన నాగేశ్వరరావు, గండ్ మణికంఠ, రామ్ లక్ష్మణ్, వీరవల్లి సత్యనారాయణ, గండి లోహిత, శనివాడ శ్రీను, తనకాల శివ, మాలిబాబు, కొల్లు రమణ, ఎస్.కొండబాబు, చంటి, వలసయ్య, ప్రకాష్, జంపెన రాజు, మాడుగుల నియోజవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు వంతల అప్పారావు, అర్జున, తదితర నాయకులు, యువత దీక్షలో పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అవతారంలో వాసవి మాత



మాడుగుల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మాడుగుల జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గల వాసవి మాత ఐదో రోజున శుక్రవారం అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రసాద్ ఆధ్వర్యంలో పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలచే పారాయణం చేపట్టారు.

శ్రీకాకుళం వార్త



## గిరిజనులకు మెరుగైన వైద్యసేవలందాలి

### ఐటిడిఎ పీవో నవ్య

సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 30:



ఐటిడిఎ పరిధిలోని పిహెచ్‌సిల ద్వారా గిరిజనులకు మెరుగైన వైద్యసేవలందేలా కృషిచేయాలని ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు.శుక్రవారం ఐటిడిఎ ఉప వైద్యశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె విజయ పార్వతీకి ఐటిడిఎ పీవో పలు సూచనలు చేసారు.గిరిజన ప్రాంతాల్లో పిహెచ్‌సిలు సక్రమంగా పనిచేసేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.పీవోను కలిసిన వారిలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు వైద్యాధికారి రామ్మోహనరావు ఉన్నారు.

## కోతులు, కుక్కల బెడద నివారించలేరా?

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో కోతులు, కుక్కల బెడద అధికంగా ఉందని వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌సభ్యులు అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది.అన్ని వార్డుల్లో కోతులు, కుక్కలతో పాటు ఆవుల బెడద అధికంగా ఉందని వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణిలు ప్రశ్నించారు. ఇటీవల వీటి దాడికి గురై ప్రమాదాల బారిన పడుతున్నారని, రోడ్లపై అడ్డంగా పశువులు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు పల్లంటి మధుమూర్తి, సుగ్గ ప్రేమ్‌కుమార్, పరపటి మంజులతలు కోరారు. ప్రధాన చెరువులు, స్మశాన వాటికలపై దృష్టి సారించాలని కౌన్సిలర్ మధుమూర్తి కోరారు. 16, 17 సచివాలయం పరిధిలో సిబ్బందిని బదిలీ చేస్తుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య కమిషనర్ రమేష్‌ను కోరారు. మున్సిపాలిటీలో ఎఇలు లేకపోవడం వల్ల పనులు జరగడం లేదని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి ప్రశ్నించారు. 6వ వార్డులో రేషన్ లేక కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ మంజులత చెప్పారు. ఎఐబి ప్రాజెక్టు పైపులైన్ పనులు ప్రారంభించాలని పురుషోత్తపురం, ఎఎస్‌పేటలకు పాత కాంట్రాక్టర్ ద్వారా తాగునీటి సరఫరా చేయాలని కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ కోరారు. వచ్చే సంవత్సరం గ్రామదేవత సంబరాలు నేపథ్యంలో 14వ ఆర్థిక సంఘం పనులు పూర్తి చేయాలని కోరారు. వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి ప్రశ్నించారు. మంచినీటి సరఫరా మోటార్లు ప్రతిసారి మరమ్మతుకు గురౌతుండడంతో మెకానిక్‌ను నియమించుకోవాలని సమావేశానికి అన్ని శాఖల అధికారులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైల్వే ఎల్‌సిగేట్లును మూసి వేసి వాటి స్థానంలో ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణానికి కౌన్సిల్ అనుమతి కోరినట్లు చెప్పారు.

## ఆసుపత్రులలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఆసుపత్రులలో ప్రసవాలుజరిగే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు సహకారమందించాలని పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్ అన్నారు. ఈదుపురం సచివా లయం పరిధిలో పౌష్టికాహారం మాసోత్సవాల్లో పాల్గొ న్నారు. ప్రసూతి సమయంలోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారం అందిస్తున్నాయని చెప్పారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, నర్తు ప్రేమ్‌కుమార్, రామచంద్ర బెహరా, దనమ్మ, నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే వివరాలను పరిశీలిస్తున్న ఎమ్మార్వో

జలుమూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో భూముల రీసర్వే వివరాలను కంప్యూటర్‌లో నమోదు ఏవిధంగా చేస్తున్నారు అనే విషయంపై ఎమ్మార్వో బి.సత్యం పరిశీలిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ 54 రెవెన్యూ గ్రామాల్లో 12 రెవెన్యూ గ్రామాల భూముల రీసర్వే కంప్యూటర్‌లో నమోదు చేసి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గత పది రోజుల నుంచి రాత్రి, పగలు లేకుండా సచివాలయ సిబ్బంది భూముల రీసర్వే కంప్యూటరీకరణ చేయుటకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ లింగంపల్లి ప్రభాకరరావు, ఆర్ఐలు సతీష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టెట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన స్వప్న



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

మండలం తులసిగాం పంచాయతీ లండపుట్టుగ గ్రామానికి చెందిన కొర్లాపు స్వప్న ఇటీవల విడుదలైన టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్)లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. 150 మార్కులకు గాను 150మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. తల్లిదండ్రులు వరదరాజు, లోలాక్షి కాగా మామయ్య బి.శంకరం ఇన్నీసుపేట పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తున్నారు. 1 నుంచి 5 తరగతుల వరకు కమలాయిపుట్టుగలో చదువుకున్న స్వప్న 6 నుంచి 10 తరగతులు రాజపురం మోడల్ స్కూల్‌లో చదివారు.

## ఇన్సురెన్స్ పాలసీలపై జిఎస్‌టి రద్దు చేయాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ఇన్సురెన్స్ పాలసీలపై జిఎస్‌టి రద్దు చేయాలని ఏజెంట్లు డిమాండ్ చేశారు. స్థానిక ఎల్ఐసి శాటిలైట్ బ్రాంచ్ వద్ద నిరసన తెలియజేశారు. నెల రోజులుగా చేస్తున్న ఆందోళనలో భాగంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. పాలసీదారులకు బోనస్‌లు పెంచాలని, సర్వీసింగ్ విధానం మెరుగు పర్చాలని, బకాయి ప్రీమియంలపై అపరాధ రుసుం తగ్గించాలని, ప్రతి అంశానికి ఎకనాలెడ్జ్‌మెంట్ అందజేయాలని, ఒకసారి కెవైసి పూర్తి చేసిన వారికి మరలా కెవైసి కోసం వేధించకూడదని ఐదుసంవత్సరాలు పైబడిన పాలసీలు పునరుద్ధరించుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అనుక్షణం భయం..భయం..దిన దిన గండం..

### రాజాం-పాలకొండ రహదారిపై రోజుకో ప్రమాదం -చోద్యం చూస్తున్న ప్రభుత్వ యంత్రాంగం



(ప్రభాతవార్త-పాలకొండ)

అనుక్షణం భయంభయం..దినదిన గండం..ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న ఆందోళన మధ్య ప్రయాణం చేయాల్సిన దుస్థితి దాపురించింది. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రమాద సంఘటన జరుగుతున్నా, ఎంతో మంది ఆసుపత్రుల పాలవుతున్నా పట్టించుకునే నాధులే కరువయ్యారు. నిత్యం ఇదే రహదారిపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణిస్తున్నా వారికి చీమకుట్టినట్టయినా లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇటీవల కాలంలో ద్విచక్రవాహనదారులు పలు ప్రమాదాల బారిన పడ్డారు. అలాగే పెద్దవాహనాలు గోతుల్లో పడి చక్రాలు, సాసీలు విరిగిపోవడం జరుగుతూ వస్తోంది. గురువారం రాజాం నుండి పాలకొండ వైపు వస్తున్న ఆటో ప్రమాదానికి గురి కాగా ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో పూర్తిగా ఈ గోతుల్లో పడి బోర్లా పడడంతో ఆటోలో నిత్యం ఇలా ఏదో ఒక ప్రమాద సంఘటన జరగడం ఇక్కడ పరిపాటిగా మారింది. పాలకొండ, రాజాం నియోజకవర్గ ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలు ఈ రహదారిపై సిఎం దృష్టికి తీసుకువెల్లినట్టుగా చెప్పడమే తప్ప ఇంతవరకు ఈ రహదారి నిర్మాణపనులు మాత్రం ఏ మాత్రం జరగకపోవడంతో స్థానిక నాయకులపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. పాలకొండ పట్టణం వీరఘట్టం జంక్షన్ నుండి రాజాం బస్టాండ్ వరకూ రహదారి అస్తవ్యస్తంగా మారి రోడ్డు రూపురేఖలే మారిపోయాయి. పలు ప్రమాదాలు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు ఇలా అన్ని వాహనాలు ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో ఏదో ఒక సమస్య ఏర్పడుతుందని, వాహనాలు నాశనమవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పాలకొండ నుండి విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు ప్రయాణమయ్యే ప్రయాణికులు రహదారి పాడవ్వడంతో దాదాపు 5 గంటల ప్రయాణం చేయాల్సి వస్తోందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్క రాజాం చేరుకోవాలంటే గంటన్నర కాలం పడుతోందని, ఇదేనా ప్రభుత్వ అభివృద్ధి అంటూ పలువురు ప్రయాణికులు బస్సుల్లో, ఆటోల్లో పెదవి విరవడం కనిపిస్తోంది. ఇప్పటికైనా పాలకొండ-రాజాం రహదారి నిర్మాణం చేపట్టి ప్రజల కష్టాలను తీర్చాలని, నూతన నిర్మాణం కాకపోయినా తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన కొంత ఊరట కలుగుతుందని పాలకొండ నగరపంచాయతీ వాసులు ఆర్‌అండ్‌బి అధికారులను, అటు ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.



## నగర పంచాయితీ కమిషనర్‌గా రవిసుధాకర్‌కు బాధ్యతలు

పాలకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పాలకొండ నగరపంచాయతీ కమిషనర్‌గా ఎం.రవిసుధాకర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మున్సిపల్‌శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రవిసుధాకర్ ఆమదాలవలస నియోజకవర్గ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే పాలకొండ మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఇటీవల ఎసిబి అధికారులకు అవినీతి ఆరోపణలపై పట్టుబడడంతో ఆయన స్థానాన్ని భర్తీ చేస్తూ ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగించినట్లుగా అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. గత వారం రోజులుగా నగరపంచాయతీకి కమిషనర్ లేకపోవడంతో పట్టణంలో పాలన స్తంభించిపోవడంతో ఆమదాలవలస కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించినట్టు తెలియవచ్చింది. ఈమేరకు శుక్రవారం రవిసుధాకర్ పాలకొండ నగరపంచాయతీ ఎఫ్ఏసి బాధ్యతలు తీసుకున్నారు. అంతేకాకుండా మరో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్‌ను కూడా నియమించినట్లుగా తెలియవచ్చింది.

## డెంగ్యూ వ్యాధి నిర్మూలనా చర్యలు చేపట్టండి

పాలకొండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పాలకొండ మండలంలో పలు గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి సోకి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, డెంగ్యూ నివారణకు చర్యలు చేపట్టాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జనసేన నాయకులు కోరారు. శుక్రవారం ఎంపిడిఒ దొంక త్రినాధులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధినుండి ప్రజలకు రక్షించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కాలువలు శుభ్రత, మంచినీటి క్లోరినేషన్, దోమల నివారణా చర్యలు, ఆరోగ్య సిబ్బంది పర్యటన వంటి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. వినతించిన వారిలో జనసేన నాయకులు దొంక శివప్రసాద్, మిడితాన ప్రసాద్, గర్భాబు నరేంద్ర, పెనుగొండ రాజశేఖర్, దొంపాక సాయికుమార్, సంతోష్ పాల్గొన్నారు.

**కోటదుర్గ సన్నిధిలో సేవలందిస్తున్న జనసేన నాయకులు:**పాలకొండ పట్టణంలో వెలసియున్న కోటదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల్లో కోటదుర్గ సన్నిధిలో పాలకొండ జనసేన నాయకులు, యువత పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎండా, వానలను సైతం చూడకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు వాటర్‌బాటిళ్లు, గ్లూకోజ్, బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. అలాగే భక్తులకు కూడా మంచినీటి సదుపాయం కల్పిస్తున్నారు. కార్యక్రమంలో జనసేన యువత గొర్లె మన్మధరావు, షేక్ అజాద్, ప్రశాంత్ పోరెడ్డి, పొట్నూరు రమేష్, జామి అనిల్, భాను, ప్రవీణ్, నగేష్‌లు పాల్గొన్నారు.

## తెదేపా బలోపేతానికి కృషి చేయాలి

రణస్థలం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆపార్టీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు సూచించారు. నూతనంగా నియమించబడ్డ తెదేపా రజక సాధికార కమిటీ విజయనగరం పార్లమెంటరీ కన్వీనర్ గురజాపు రాముకు మండల కేంద్రంలోని డిఆర్ఆర్ లాడ్జిలోగురువారం సన్మానసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పార్టీ రజక కులస్తుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందని, ఆపార్టీ పాలనలో ఆదరణ వంటి పథకాలను ప్రవేశపెట్టి రజకులకు ఆర్థికంగా చేయూతనిచ్చిందన్నారు. రజక కార్పోరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ మాట్లాడుతూ రజక కులస్తులకు తెదేపా సముచిత స్థానం కల్పిస్తుందని అందువలన రజక కులస్తులంతా ఆపార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. తెదేపా రజక సాధికార కమిటీ విజయనగరం పార్లమెంటరీ కన్వీనర్ గురజాపు రాము మాట్లాడుతూ రజకుల అభ్యున్నతి తెదేపా వలన సాధ్యమన్నారు.తాను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరపు శంకరరావు, సోపేటి రామారావు, జొన్నాడ భాస్కరరావు,కందివలస త్రినాధ, రామారావు, పైడియ్య, సూరిబాబు, అప్పన్న, రాంబాబు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ముర్రాటలతో ప్రత్యేక పూజలు



రణస్థలం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జెఆర్‌పురంలో దేవి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళలు పూర్ణకలసలాలతో ఊరేగింపు చేపట్టి అనంతరం దేవికి ముర్రాటలు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వంచారు. ఈ కార్యక్రమంలో భవాని భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## లలితాదేవిగా దుర్గాదేవి అమ్మవారి దర్శనం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



దుర్గాదేవి నవరాత్రులు పూజల్లో భాగంగా శుక్రవారం లలితాదేవిగా అమ్మవారు దర్శనమిస్తూ భక్తులు పూజలు అందుకుంది. ఈ పూజలో భాగంగా నౌపడ పాలపోలమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులు ఏర్పాటు చేశారు. మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారిని తీసుకువచ్చి పూజా కార్యక్రమం ప్రారంభించారు. గ్రామ పురోహితులు గురుభవాని నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. నౌపడ గ్రామంలో గాంధీవీధిలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించి కుంకుమ పూజలు చేశారు. దేవి నవరాత్రుల్లో అమ్మవారు ప్రతిరోజు ఒక రూపంతో దర్శనమిస్తూ భక్తుల కోరికలను తీర్చే దుర్గాదేవిగా అవతారం చెందిందని భక్తుల విశ్వాసం.

## అందుబాటులోకి క్రోమా ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్

బలగ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకుని టాటా గ్రూప్‌కు చెందిన ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ క్రోమా ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్‌ను డిజిటల్ ఫిల్మ్, చిన్నారుల కోసం గోలు మేకింగ్ వర్క్‌షాపుతో పాటుగా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆఫర్లు, రాయితీలను ప్రకటించింది. ఈ పండుగ ఆఫర్లు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణాలోని క్రోమా స్టోర్లతో పాటుగా క్రోమా వెబ్‌సైట్‌పై అక్టోబర్ 5 వరకు లభించనున్నాయి. ఈ పండుగ సీజన్ ఆఫర్లను గురించి క్రోమా ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ ఎండి అవిజిత్ మిత్రా మాట్లాడుతూ ఈ పండుగ సీజన్‌లో రెండంకెల వృద్ధి నమోదు చేయగలమని ఆశిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా తమ వినియోగదారులు అప్‌గ్రేడ్ చేసుకోగలరని, అసాధారణ ఆఫర్లను, ఉత్సాహపూరితమైన గాడ్జెట్స్‌ను తాము తీర్చిదిద్దామన్నారు. ఎంపిక చేసిన బ్యాంకుల కార్డులపై 10శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. ఈ డీల్స్‌ను క్రోమా డాట్‌కామ్‌పై చూడవచ్చని చెప్పారు.

## జీడి మామిడి యాజమాన్య పద్ధతులపై గిరిజన రైతులకు అవగాహన

కొత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



కొత్తూరు మండలం అల్తి పంచాయతీ పరిధిలో గల పాతపట్నం కొత్తూరు సరిహద్దు గ్రామమైన దిగు రాయిగూడ గిరిజన గ్రామంలో బ్రెడ్స్ హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ సిబ్బంది ఆర్.హేమలత ఆధ్వర్యంలో జెడ్‌బిఎన్‌ఎఫ్ సిబ్బంది సహకారంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు జీడి మామిడి పంటల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా యాజమాన్య పద్ధతులు సస్య రక్షణ ఎలా చేపట్టాలన్న అంశాలపై మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు జీడి, మామిడి తోటల్లో అంతర పంటలు ఎలా వేసుకోవాలో అవగాహన కల్పించారు. ప్రధానంగా ద్రవ జీవామృతం నీమాస్త్రం పుల్లటి మజ్జిగ ద్రావణాలు, కషాయాలు ఎప్పుడెప్పుడు ఏఏ సమయాల్లో పిచికారి చేయాలో రైతులకు తెలియజేశారు. దీంతో పాటు జీడి మామిడి మొక్కలకు ఎటువంటి వ్యాధులు వస్తాయి వాటి నివారణా చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రెడ్స్ హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ సిబ్బంది కోదండ పాణి, జగన్నాద్ బెహరా, ఆర్.హేమలతలతో పాటు శ్రీఆకులమ్మతల్లి ఎఫ్‌పిసి అధ్యక్షులు ఎస్.రాజు, సిఇఓ ఎస్.వెంకటరావు, బ్రెడ్స్ సిబ్బంది ఆర్.రామకృష్ణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చాలంటూ తహశీల్దార్‌కు రేషన్ డీలర్ల వినతి



రాజాం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో రాజాం తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పి.విజయభాస్కర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ ఓబి బ్యాలెన్స్‌ను క్లియర్ చేయవల్సిందిగా ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. రేషన్ డీలర్లుకు రూ.440 కమిషన్ ఇవ్వాలని, రేషన్ డోర్ డెలివరీ డీలర్ అథెంటికేషన్ మాత్రమే జరిపించాలని, ఐసిడిఎస్ ఎంఎండి కమిషన్ నెలనెలా ఎస్ఎన్‌సిఇఓ వేయాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రత చట్టం ప్రకారం ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి సరుకులను రేషన్ డిపోకు ఉచిత దిగుమతి చేయాలన్నారు. 2019లో కమిషన్ ఇచ్చిన సరూ క్యులర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ గోతాలను సైతం తిరిగి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. ఖాళీ గోతాలకు 20 రూపాయలు ఇస్తామనిగతంలో హామీ ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం తగదన్నారు. ప్రభుత్వం పునరాలోచించి డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పంచదార, కందిపప్పు వందశాతం ఇవ్వాలని, మిగిలిన పంచదార, కందిపప్పు ప్యాకెట్లును వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డీలర్ల సంఘం అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు

వీరఘట్టం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



వీరఘట్టం మండలం డీలర్ల సంఘం అధ్యక్షులుగా దేవకివాడ వెంకటేశ్వరరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని డీలర్లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎస్.తిరుపతిరావు, కార్యదర్శి కె.రమేష్ సంయుక్త కార్యదర్శిగా ఎస్.సింహాచలం,కోశాధికారిగా ఆర్.శ్రీదేవిలను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నత్తల దాలయ్య కొనసాగనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అందరమూ సంయుక్తంగా సంఘం బలోపేతానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పి.వెంకటరావు, ఎలిషా, రాజుబాబు పాల్గొన్నారు.

## కంచమ్మతల్లిని దర్శించుకున్న సబ్‌జడ్జి

కంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



కంచిలి ప్రజల ఇలవేల్పు కంచమ్మతల్లిని సోంపేట ఇన్‌చార్జ్ సబ్‌జడ్జి టి.హరిత దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ముందుగా ఆమెను కంచమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ మద్దిల ఆనంద్, పూజారులు కిరణ్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో ఆమెచే ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పులి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ హిందీ విద్య

కంచిలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అందరికీ సులభతరంగా హిందీ విద్యను బోధించబడుతుందని హిందీ ప్రచారక్ నిరంజన్ ఖడంగా అన్నారు. కంచిలి మండలం బురదపాడు గ్రామంలో కోవిడ్ వల్ల పాఠశాలలు బంద్ కావడంతో విద్యార్థులు పాఠ్యాంశాలు మర్చిపోతున్నామని గ్రామానికి వచ్చి పాఠ్యాంశాలు బోధించాలని అడగడంతో విద్యార్థుల కోరిక మేరకు హిందీ పాఠ్యాంశాలను సులభతరంగా బోధించడం జరిగిందని అన్నారు. కోవిడ్ వల్ల సామాజికదూరం పాటిస్తూ మాస్కులు ధరించి పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు హిందీలో పలు అంశాలను వివరించారు.వర్ణ విచార్, శబ్ద విచార్, వాక్యభేద్ అంశాలను పిల్లలకు వివరణాత్మకంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన 6వ తరగతి పాఠ్యపుస్తకంలోని అంశాలను పద్య రూపంలో పాడు విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది నిర్వహించిన వైఎస్సార్ చేయూత 3వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 6389 మంది మహిళా లబ్ధిదారులకు 11కోట్ల 97వేల రూపాయల పైచిలుకు నేరుగా వారి వారి ఖాతాల్లో జమ అవుతుందని ఆయన అన్నారు. అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, తదితర సంక్షేమాలన్నీ అందుతున్నాయని అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి అన్నారు. శాసనసభ్యులు అచ్చెన్నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక హోదా అడగడం లేదని విశాఖ రైల్వే జోన్ రాదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మహిళలకు మోసం చేశాడు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, సర్పంచ్ ప్రతినిధి డాక్టర్ ఎస్.జనార్ధనరావు, ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్, తహశీల్దార్ ఈశ్వరమ్మ, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, హరిశ్చంద్రపురం సర్పంచ్ గురువెల్లి కేశవరావు, చిన్నసాన ఎంపిటిసి నంబాళ్ల రాజశేఖర్, ఎసి శ్రీరాములు, ఎపిఎం రవిరాజు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సిసిలు, సిఎఫ్‌లు, మహిళలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కొత్తమ్మతల్లి ఆదాయం రూ.16,42,285లు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

కొత్తమ్మతల్లి దేవస్థానం జాతర మహోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 27 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలకు 16లక్షల 42వేల 285 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఇఓ వి.వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సం వత్సరం 384016.00 పెరిగినట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించుటకు సహకరిం చిన వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందికి దేవాదాయశాఖ తరపున, కమిటీ తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో ఏడు గ్రేడ్లకు ధరలు ప్రకటన

అరసవిల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనంలో టాప్ 4 గ్రేడ్లకు ధరలు ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) మిగిలిన ఏడు గ్రేడ్ల అర్బన్ క్రూయిజర్ హైరైడర్ వాహనాల ధరలు ప్రకటించింది. ఈ సందర్భంగా టికెఎం సేల్స్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ విభాగం అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ తన ఆదర్శవంతమైన పనితీరు, అత్యుత్తమ క్లాస్ ఇంధన సామర్థ్యం, కనెక్టెడ్ కార్ ఫీచర్లతో భారతదేశ మొబిలిటీ అనుభవంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కొత్త వాహనాలకు లభించిన అద్భుతమైన స్పందన నిజంగా ప్రోత్సాహకరంగా ఉంటుందని టాప్ గ్రేడ్ల ప్రారంభ ధర ప్రకటనకు మంచి ఆదరణ లభించిందని, ఇప్పుడు మిగిలిన ఏడు గ్రేడ్ల ధరలను కూడా ఉత్సాహంగా స్వాగతిస్తారని అనుకుంటున్నామన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ దయోటా భారత్.కామ్ ఆన్‌లైన్‌లో తమ బుకింగ్‌లు చేసుకోవచ్చని లేదా టయోటా డీలర్లను కూడా సందర్శించవచ్చునని చెప్పారు.

## బురదమయంగా మారిన రహదారులు



వీరఘట్టం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ తల రాతలు మాత్రం మారలేదు. మీ గ్రామాలకు అది చేస్తాం ఇది చేస్తామని పాలకులు ఊకదంపుడు ప్రసంగాలే తప్ప కార్యరూపం దాల్చిన దాఖలాలు ఏమీ లేవు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలకు అనునిత్యం అవస్థలు తప్పడం లేదు. మండలంలోని యు.వెంకంపేట, చేబియ్యం పలాస, కాగితాడ, కె.ఇచ్ఛాపురం, బల్ల గుడ్డు, గడబవలస, నీలంపేట, ఎం.వి.పురం తదితర గ్రామాల రహదారులు నేటికి అభివృద్ధికి నోచుకోకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసిన రహదారులు బురదమయంగా మారడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా గ్రామాలకు 108, 104 వాహనాలు వచ్చే దాఖలాలు కనిపించడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు ప్రకటనలకు పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## జగన్ ధ్యేయం నిస్వార్థ రాజకీయం

ఆమదాలవలస, సెప్టెంబర్ 30 ప్రభాతవార



రాష్ట్ర రాజకీయ చరిత్రలో నిస్వార్థ రాజకీయాలే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. వైఎస్సార్ చేయూత మూడవ విడత నిధుల మంజూరు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు సార్థకత చేకూర్చేందుకే వైఎస్సార్ చేయూత పథకం అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మహిళలకే అగ్ర తాంబూలం వేస్తున్న వైనాన్ని మహిళలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. మున్ముందు సంక్షేమ ఒరవడిలో మరిన్ని సమూల మార్పులతో పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దనున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో 17,481 మంది లబ్ధిదారులకు రూ.32.78 కోట్లు వైఎస్సార్ చేయూత పథకం నిధులపంపిణీ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిడి వి.విద్యాసాగర్, కమిషనర్ ఎం.రవిసుధాకర్, తహశీల్దార్ వై.వి.పద్మావతి, ఎంపిడిఓ ఎం.రేణుక, పి.శ్రీనివాసరావు, ఎ.ఉమామహేశ్వరరావు, కెవిజి సత్యన్నారాయణ, కె.గోవిందరావు, ఎస్.నాగేశ్వరరావు, తదితర మున్సిపల్ మెప్మా సిబ్బంది ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాల వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## ఎన్‌వైఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా గోండు శంకర్

శ్రీకాకుళం,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త



ఎన్‌వైఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా గోండు శంకర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.శుక్రవారం రాష్ట్ర కమిటీ జిల్లా స్థాయికమిటీను ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా గోండు శంకర్, ప్రధాన కార్యదర్శిగా బి.కేదారనాథ్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోండు శంకర్ మాట్లాడుతూ అక్టోబర్ 2 ఆదివారం జాతీయ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కాంపిటేషన్‌లో పాల్గొన దలచిన వారు హోటల్ గ్రాండ్, రెండవ ఫ్లోర్, రామలక్ష్మణ థియేటర్ దగ్గర ఉదయం 8 గంటలకు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ పోటీలు ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు జరుగుతాయని తెలిపారు. పాల్గొన్న క్రీడాకారులు తప్పనిసరిగా అప్లికేషన్,రిస్క్ సర్టిఫికేట్, ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందుపరచాలనా న్నరు. ఈ పోటీలో గెలుపొందిన వారు అక్టోబరు7 నుంచి వరకు విజయవాడలో జరుగు పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఈ పోటీలలో 9-14,14-18 18 ఏళ్ళు దాటిన వారికి విడివిడిగా పోటీలు వుంటాయన్నారు. వివరాలకు 949028387,9676472733 నెంబర్లను సంప్రదించాలి.

1-10Pg8:Layout 1 10/1/22 12:40 AM Page 1



# పాన్ ఇండియన్ చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైగర్ నాగేశ్వరరావు. రాజీ లేని భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. టైగర్ నాగేశ్వరరావు 1970 స్టువర్ట్‌పురం నేపథ్యంలో పేరు మోసిన దొంగ బయోపిక్‌గా రూపొందుతోంది. ఈ చిత్రంలో రేణు దేశాయ్ పాత్రను పరిచయం చేస్తూ మేకర్స్ ఈ రోజు ఒక చిన్న విడియో గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఈ చిత్రంలో రేణు దేశాయ్ హేమవతి లవణం అనే చాలా ముఖ్యమైన, పవర్ ఫుల్ పాత్రను పోషిస్తోంది. ఇది నిజ జీవిత పాత్ర. హేమలత లవణం భారతీయ సామాజిక కార్యకర్త, రచయిత, అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకం గా పోరాడారు. విడియోలో రేణు దేశాయ్ తెల్లచీరలో కనిపించే మరో ఇద్దరు మహిళా కార్యకర్తలతో కలిసి రోడ్డుపై నడుస్తూ పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చారు. జివి ప్రకాష్ కుమార్ బిజిఎమ్ పాత్రను మరింత ఎలివేట్ చేసింది.

ఈ సినిమాలో రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరో యిన్లుగా నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం రూపొందిస్తున్నారు. ఆర్ మదీ ఐఎస్‌సి సినిమా టోగ్రాఫర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అం దిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా మాటలు అందిస్తున్నారు. తారాగణం: రవితేజ, నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, రేణు దేశాయ్ తదితరులు. రచన, దర్శకత్వం: వంశీ, నిర్మాత: అభిషేక్ అగర్వాల్, బ్యానర్: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్. సమర్పణ: తేజ్ నారాయణ్ అగర్వాల్. సహ నిర్మాత: మయాంక్ సింఘానియా, డైలాగ్స్: శ్రీకాంత్ విస్సా, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డిఒపి: ఆర్ మదీ, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా.



# 'సింబా' థీమ్ సాంగ్ రిలీజ్!

సింబా ది ఫారెస్ట్ మ్యాన్ సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి అందరి దృష్టిని ఆకర్షిస్తూ వస్తోంది. విలక్షణ నటుడు జగపతి బాబు, అనసూయ, వశిష్ఠ ఎన్.సింహా, కబీర్ దుహాన్ సింగ్, బిగ్ బాస్ ఫేమ్ దివి తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. అటవీ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు.

ఇటీవల విడుదలైన సింబా ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నుంచి థీమ్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సాంగే సినిమాకు హార్ట్ ఆఫ్ ది సాంగ్. పవర్‌ఫుల్ బీట్, భీకరమైన సన్నివేశాలను వెంటనే సాంగ్ చార్ట్ బస్టర్ అయింది. జగపతి బాబు అడవులు, పర్యావరణాన్ని రక్షించే రక్షకుడిగా కనిపించారు. సినిమాలోని ఇతర నటీనటులు, వారి క్యారెక్టర్స్‌ను కూడా పరిచయం చేశారు. యదు కృష్ణన్ ఈ సాంగ్‌ను ఆలపించారు.

పాటలో లిరిక్స్ చాలా ఇంపాక్ట్‌ను కలిగించేలా పవర్‌ఫుల్‌గా ఉన్నాయి. ఈ పాటలో తందనాన అహి తందనానాపురే తందనాన భల తందనాన' అనే లైన్‌ను అన్నమయ్య కీర్తన నుంచి





తీసుకున్నారు. కృష్ణ సౌరభ్ ఎక్స్‌ట్రార్డినరీ సంగీతాన్ని అందించారు.

ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కే సింబా ది ఫారెస్ట్ మ్యాన్ సినిమా కోసం సంపత్ నంది, అతని టీమ్ వర్క్ చేస్తున్నారు. మురళీ మనోహర్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కృష్ణ ప్రసాద్ ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ సౌరభ్ సంగీతాన్ని అందిస్తోన్న ఈ చిత్రాన్ని రాజేంద్ర రెడ్డి.డి, సంపత్ నంది నిర్మిస్తున్నారు.

# అల్లు శిరీష్, అను ఇమ్మాన్యూయేల్ జంటగా 'ఉర్వశివో రాక్షసివో' టీజర్ విడుదల

భలేభలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాల, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ లాంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలను నిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం ఉర్వశివో రాక్షసివో.

కొత్త జంట, శ్రీరస్తు శుభమస్తు, ఒక్క క్షణం, ఎబిసిడి లాంటి చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకుని జనాదరణ పొందుతున్న అల్లు శిరీష్ తాజా చిత్రం ఉర్వశివో రాక్షసివో ఈ చిత్రానికి విజేత సినిమా దర్శకుడు రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో శిరీష్ సరసన అను ఇమ్మాన్యూయేల్ హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఉర్వశివో రాక్షసివో చిత్ర టీజర్‌ను రిలీజ్ చేసింది మూవీటీం. రిలీజ్ చేసిన టీజర్ చూస్తుంటే అల్లు శిరీష్, అను ఇమ్మాన్యూయేల్ మధ్య కెమిస్ట్రీ పర్ఫెక్ట్‌గా సెట్ అయింది అని చెప్పొచ్చు. టీజర్ మొత్తం ఆకట్టుకునేలా ఉంది. టీజర్ చూస్తుంటే ఈ సినిమా యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ అని అర్థమవుతుంది. టీజర్‌లోని కొన్ని డైలాగ్స్, అలాగే కొన్ని సీన్స్ యూత్‌కి బాగా కనెక్ట్ అవుతాయని చెప్పొచ్చు. అంతర్లీనంగా ప్రేమకి, స్నేహానికి ఉన్న తేడాను దర్శకుడు ఆవిష్కరించినట్లు అర్థమవుతుంది. స్మాల్‌గ్యాప్ తర్వాత శిరీష్ నుంచి ఈ చిత్రం రావడంతో మంచి అంచనాలు నెలకొన్నాయి. రిలీజైన పోస్టర్‌స, టీజర్ చూస్తుంటే కచ్చితంగా అంచనాలను అందుకుంటుంది అనే నమ్మకం కలుగుతుంది.

ఈ చిత్రాన్ని జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమాకి అచ్చు రాజమణి సంగీతం సమకూర్చారు. ఈ సినిమాను నవంబర్ 4న విడుదల చేయనున్నారు. హీరో: అల్లు శిరీష్, హీరోయిన్: అను ఇమాన్యుయేల్, దర్శకుడు: రాకేష్ శశి, సంగీత దర్శకుడు: అచ్చు రాజమణి, నిర్మాత: ధీరజ్ మొగిలినేని, బ్యానర్ పేరు: జిఎ2 పిక్చర్స్, సమర్పకులు: అల్లు అరవింద్, సహ నిర్మాత విజయ్ ఎం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబు, డిఒపి: తన్వీర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, పిఆర్ఒ: ఏలూరు శ్రీను, మేఘశ్యామ్.

# లోకమెరుగని కథ టీజర్ విడుదల



తండ్రీ, కొడుకుల మధ్య జరిగే రైవల్రీ కథే లోకమెరుగని కథ. శ్రీమతి సుజాత సమర్పణలో క్రియేటివ్ డైరెక్టర్స్ క్లబ్ ప్రొడక్షన్స్ పతాకంపై సురేంద్ర కుమార్, హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు పూజిత హీరోయిన్. రవికాంత్ జమి నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో గ్రాండ్‌గా చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సురేంద్ర కుమార్ మాట్లాడుతూ నిర్మాత రవికాంత్ జమి గారికి నేను చెప్పిన కథ నచ్చడంతో మేము కొత్త వారిమైనా మమ్మల్ని నమ్మి సినిమా చేయడానికి ముందుకు వచ్చారు. వారికి హృదయ పూర్వక ధన్యవాదములు. ఈ సినిమా విషయానికి వస్తే ఇది ఒక విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో జరిగే లవ్ అండ్ మెసేజ్ ఓరియెంటెడ్ స్టోరీ. పాతకాలపు ఆచారాలతో ఉన్న తండ్రి, ప్రస్తుతం ట్రెండ్‌కు తగ్గట్టు నడుచుకునే కొడుకుల మధ్య వినూత్న స్క్రీన్ ప్లేతో జరిగే రైవల్రీ కథే లోకమెరుగని కథ. ఈస్ట్ గోదావరి ప్రాంతాల్లో షూట్ చేసుకున్న ఈ సినిమాకు పాటలు చాలా బాగా వచ్చాయన్నారు.

ఈ పాటలను కాల భైవర, సత్య యామిని, వంటి ప్రముఖ సింగర్స్ పాడడం జరిగింది. ఈ పాటలు సరిగమ తెలుగు ద్వారా రిలీజ్ అవుతాయి. ఈ సినిమాకు పని చేసిన వారందరూ కొత్త వారైనా మంచి టాలెంట్ ఉంది. నటీనటులు, టెక్నిషియన్స్ అందరూ ఫుల్ సపోర్ట్ చేయడంతో సినిమా బాగా వచ్చింది. మంచి లవ్, మెసేజ్ ఓరియెంటెడ్‌తో వస్తున్న లోకమెరుగని కథ సినిమాను అందరూబ్లేస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ శ్రీకాంత్ కొప్పుల మాట్లాడుతూ ఇంతకు ముందు నేను చేసిన షార్ట్‌ఫిల్మ్స్ చూసి నన్ను ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్‌గా సెలెక్ట్ చేయడం జరిగింది. ఇందులోని పాటలు బాగా వచ్చాయి. అందరినీ ఈ సినిమాలోని పాటలు అలరిస్తాయి. ఇలాంటి మంచి సినిమాకు మ్యూజిక్ చేసే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు.

నటుడు విజయ్ విశ్వనాధన్ మాట్లాడుతూ తమిళంలో కొన్ని సినిమాలు చేశాను. మంచి కంటెంట్ ఉన్న తెలుగు సినిమాలో నటిస్తుందన్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.

హీరోయిన్ పూజిత మాట్లాడుతూ, ఇది నా మొదటి చిత్రం. మా టీం అందరూ చాలా హార్డ్‌వర్క్ చేశాం. ఇలాంటి మంచి సినిమాలో నటించే అవకాశంఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. కెమెరామెన్ శ్రీ ప్రసాద్ తుమ్మల మాట్లాడుతూ దర్శక, నిర్మాతలు మా దగ్గర నుంచి మంచి అవుట్‌పుట్ రాబట్టుకున్నారు. శ్రీకాంత్ గారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా కొరకు మా అసిస్టెంట్ డైరెక్టర్ బాగా సపోర్ట్ చేశారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్రం అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర యూనిట్ సభ్యులు అందరూ ఇలాంటి మంచి సినిమాలో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. నటీ నటులు సురేంద్ర కుమార్, పూజిత, విజయ్ విశ్వనాథ్ తదితరులు. సమర్పణ: శ్రీమతి సుజాత, బ్యానర్: క్రియేటివ్ డైరెక్టర్స్ క్లబ్ ప్రొడక్షన్స్, నిర్మాత: రవి కాంత్ జమి, దర్శకత్వం: సురేంద్ర కుమార్, కెమెరామెన్: శ్రీ ప్రసాద్ తుమ్మల, మ్యూజిక్: శ్రీకాంత్ కొప్పుల. ఎడిటర్: మ్యూడి. కో డైరెక్టర్: సాయి కుమార్ ముత్యాల, మాటలు: ఎస్ఎస్ఆర్, తరిణిక, అసిస్టెంట్ డైరెక్టర్స్: సాయికుమార్ సైదు, హరి కిరణ్, శ్రీనివాస్ బాలె, ఆర్ట్: జమీర్, పిఆర్ఓ: పవన్ పాల్.

# ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: దర్శకురాలు వి.వి.రుషిక



సెప్టెంబరు 23వ తేదీ రిలీజ్ అయిన సినిమాలలో ప్రేక్షకాదరణ పొంది పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న సినిమా పద్మజా ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందించిన "ఇక్రు". రామ్ అగ్ని వేత్ హీరోగా, రాజీవ్ కనకాల, చిత్రం శ్రీను, కాలకేయ ప్రభాకర్, చమ్మక్ చంద్ర, అదిరే అభి ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమా సక్సెస్ మీట్ సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. హీరో రామ్ అగితనేత్ మాట్లాడుతూ సినిమా రిలీజ్ రోజు ఏం అవు తుందోనని చాలా భయపడ్డాను. మీ అందరి దయవల్ల సక్సెస్ అయింది. మీకు, నాకీ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు పాదాభి వందనాలు అన్నారు. దర్శకురాలు వివి రుషిక మాట్లాడుతూ దర్శకురాలిగా నన్ను ఆదరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. చాలా మంది ఫోన్ చేసి చాలా బాగా తీశావని ప్రశంసి స్తున్నారు. నాలో విశ్వాసం పెరిగింది. నాకీ అవకాశం కల్పించిన నిర్మాత హనుమంతరావు నాయుడు గారికి రుణపడి ఉంటానని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ ఈ రెస్పాన్స్ నాలో ధైర్యం నింపింది. ఈ ధైర్యంతోనే త్వరలో ఇదే డైరెక్టర్‌తో రెండు ప్రాజెక్ట్స్ స్టార్ట్ చేస్తున్నానని సిసిమా చూసి ఆదరించిన ప్రేక్షక దేవుళ్లకు వందనాలు అన్నారు.

# ఆదిపురుష్ నుంచి ప్రభాస్ పోస్టర్ రిలీజ్, అక్టోబర్ 2న అయోధ్యలో గ్రాండ్‌గా టీజర్ రిలీజ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం ఆదిపురుష్. రామాయణ ఇతిహాస నేపథ్యంలో దర్శకుడు ఓం రౌత్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. కృతిసనన్ నాయికగా నటిస్తోంది. సూన్ అలీఖాన్, సన్నీసింగ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ బడ్జెట్‌తో టీ సిరీస్, రెట్రో ఫైల్స్ సంస్థలు ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. చిత్ర నిర్మాణంలో యూవీ క్రియేషన్స్ నుంచి వంశీ, ప్రమోద్ భాగస్వాములుగా వ్యవహరిస్తున్నారు. మోస్ట్ అవేటింగ్ మూవీగా దేశ వ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఇవాళ ఈ మూవీ నుంచి ప్రభాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. బాణాన్ని ఆకాశం వైపు ఎక్కువ పెట్టినట్లు ఉందీ పోస్టర్. సినిమా క్యాప్షన్‌లో రాసినట్లు చెడపై మంచి విజయాన్ని సాధించేందుకు శ్రీరాముడి పాత్రలో ప్రభాస్ ఎలాంటి ధర్మ పోరాటం చేశారనేది సినిమాలో అద్భుతంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

ఈ పోస్టర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు ఓం రావత్ స్పందిస్తూ "ఈ మ్యూజికల్ జర్నీలో భాగమయ్యేందుకు అక్టోబర్ 2న సాయంత్రం 7.11 నిమిషాలకు అయోధ్యకు వచ్చేయండి" అని ఆహ్వానించారు. అక్టోబర్ 2న శ్రీరాముడు జన్మించిన అయోధ్యలో ఆదిపురుష్ టీజర్ విడుదల వేడుక జరగనుంది. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభాస్, కృతిసనన్, దర్శకుడు ఓం రావత్‌తో పాటు ఇతర చిత్ర బృందం పాల్గొననున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంగా జనవరి 12'ఆదిపురుష్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఐమాక్స్ ఫార్మట్‌తో పాటు త్రీడీలో ఈ సినిమా తెరపైకి రానుంది.

# 'జిన్నా' అక్టోబర్ 21న విడుదల



డైనమిక్ హీరో మంచు విష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'జిన్నా'. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి ఈశాన్ సూర్య హెల్మ్ దర్శకుడు. పాయల్ రాజ్‌పుత్, సన్నీలియోన్‌లు హీరోయిన్స్‌గా నటించారు. జి.నాగేశ్వర్ రెడ్డి మూల కథ. కోన వెంకట్ స్క్రిప్ట్ అందించడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ "నేను మోహన్‌బాబుగారి సంస్థలో సినిమా చేస్తానని అనుకోలేదు. నాకు అవకాశం ఇచ్చిన మోహన్‌బాబు గారికి, విష్ణు గారికి నా ధన్యవాదాలు. ఈ చిత్రం మీ అందరిని ఎంటర్టైన్ చేస్తుంది. పెద్ద హిట్ అవుతుంది" అని తెలిపారు. దర్శకుడు జి.నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ "జిన్నా చిత్రం దీపావళి పండుగ కానుకగా అక్టోబర్ 21న విడుదల అవుతుంది. విష్ణు గారి కెరీర్‌లో ఎంటర్టైన్‌మెంట్ చిత్రాలన్నీ బ్లాక్ బస్టర్‌లే. ఈ చిత్రం కూడా బ్లాక్ బస్టర్ అవుతుంది. దర్శకుడు సూర్య చాలా బాగాచేశాడు. ఇంత పెద్ద కాస్టింగ్‌తో సినిమా చేయడం చాలా కష్టం. కానీ ఫస్ట్ కాపీ చూసాక బ్లాక్ బస్టర్ సినిమా రెడీ అయిందని అనుకున్నాను. నేను ఈ సినిమా దర్శకత్వం చేయడం లేదు అని బాధపడను. మోహన్‌బాబు గారి బలమే మహిళా ప్రేక్షకులు, మాస్ ప్రేక్షకులు. కొత్త సన్నీలియోన్‌ని చూస్తారు. విష్ణు పెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటుంది. ఫైట్స్ అద్భుతంగా ఉంటాయి. ఈ చిత్రం కచ్చితంగా హిట్ అవుతుంది" అని తెలిపారు. మంచు విష్ణు మాట్లాడుతూ "మా జిన్నా చిత్రం అక్టోబర్ 21న విడుదల అవుతుంది. చాలా కష్టపడి చిత్రాన్ని నిర్మించాం. జి.నాగేశ్వరరెడ్డి గారి మొల్ల కథ అందించారు. కోన వెంకట్ కథ అందించారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ అక్టోబర్ 5న విడుదల అవుతుంది. మా అందరికీ ఇది ఒక అద్భుతమైన జర్నీ, సినిమా చాలా బాగా వచ్చింది. మంచి హిట్ అవుతుంది" అని తెలిపారు. నటీనటులు: విష్ణుమంచు, సన్నీలియోన్, పాయల్, రాజ్‌పుత్ తదితరులు; సాంకేతిక నిపుణులు, నిర్మాతలు: అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ; దర్శకత్వం: ఈషన్ సూర్య హెల్మ్; సినిమాటోగ్రఫీ: ఛోటా కె.నాయుడు; కథ, స్క్రీన్‌ప్లే: కోన వెంకట్; మ్యూజిక్: అనూప్ రూబెన్స్

# సత్యదేవ్ 26, డాలీ ధనంజయ 26, ఈశ్వర్ కార్తీక్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నం.1 షూటింగ్ ప్రారంభం

వెర్సటైల్ హీరో సత్యదేవ్ 26వ చిత్రానికి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. మల్టీ స్టారర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్పతో తెలుగులో గుర్తింపు తెచ్చుకున్న కన్నడ స్టార్ డాలీ ధనంజయ మరో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ చిత్రం ధనంజయకు కూడా 26వ చిత్రమే. ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నంబర్1గా నిర్మాతలు బాలసుందరం, దినేష్ సుందరం క్రైమ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

గ్రాండ్‌గా పూజా కార్యాక్రమాలు జరుపుకున్న ఈ చిత్రం షూటింగ్ నిన్న ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో సత్యదేవ్, ధనంజయ, నిర్మాతలు కనిపించారు. పోస్టర్‌పై కరెన్సీ నోట్లు కూడా కనిపించడం ఆసక్తికరంగా వుంది. మణికంఠన్ కృష్ణమాచారి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చరణ్‌రాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. మీరాఖ్ డైలాగ్స్ అందిస్తున్న ఈ చిత్రానికి అనిల్ క్రిష్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర ప్రముఖ నటీనటులను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు. తారాగణం: సత్యదేవ్, డాలీ ధనంజయ; సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఈశ్వర కార్తిక్; అడిషనల్ స్క్రీన్‌ప్లే: యువ; నిర్మాతలు: బాల సుందరం, దినేష్ సుందరం; బ్యానర్: ఓల్డ్ టౌన్ పిక్చర్స్; డీవోపీ: మణికంఠన్ కృష్ణమాచారి; సంగీతం: చరణ్ రాజ్; ఎడిటర్: అనిల్ క్రిష్; డైలాగ్స్: మీరాఖ్; స్టంట్స్:సుబ్బు; కాస్ట్యూమ్ డిజైనర్:అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు; పీఆర్వో: వంశీ-శేఖర్.



# ప్రభాస్ ఫ్యామిలీని ఆత్మీయంగా స్వాగతించిన మొగల్తూరు స్థానికులు, అభిమానులు

ఇటీవల స్వర్గస్తులైన రెబల్‌స్టార్ కృష్ణంరాజు స్మారక కార్యక్రమం ఇవాళ కృష్ణంరాజు స్వస్థలమైన మొగల్తూరులో ఘనంగా జరిగింది. ప్రభాస్, కృష్ణంరాజు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మొగల్తూరు వెళ్లారు. దాదాపు పదేళ్ళ తర్వాత ప్రభాస్ ఈ ప్రాంతానికి వచ్చారు. ఇన్నేళ్ల తర్వాత ప్రభాస్, ఆయన కుటుంబ సభ్యులు ఊరికి రావడంతో స్థానిక ప్రజలు ఆత్మీయంగా వారికి స్వాగతం చెప్పారు. తాము ఎంతగానో అభిమానించే కృష్ణంరాజు భౌతికంగా దైరమవడం అక్కడి వారిలో ఉద్వేగాన్ని నింపింది. స్మారక కార్యక్రమానికి భారీ ఎత్తున స్థానిక ప్రజలు, అభిమానులు తరలివచ్చారు. వచ్చిన వారిని పలకరించి, అభివాదాలు తెలిపారు ప్రభాస్. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. వచ్చిన ప్రతి ఒక్కరూ సంతృప్తిగా తినేందుకు భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రభాస్ ప్రతి ఒక్కరినీ లంచ్ తిని వెళ్లమని కోరారు. ఈ కార్యక్రమం ఆసాంతం ఉద్వేగపూరితంగా సాగింది.

## అక్రమంగా తరలిస్తున్న డిపో రైస్ స్వాధీనం



సాలూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని దండిగాం రోడ్డు జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న డిపో బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నామని రూరల్ ఎస్.ఐ ప్రయోగమూర్తి స్థానిక విలేకర్లకు తెలిపారు. శుక్రవారం ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. సాలూరు పట్టణం నుంచి ఒడిసా పొట్టంగికి అక్రమంగా డిపో రైస్ తరలిస్తున్నారని ముందుస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో దండిగాం రోడ్డ జంక్షన్‌లో వాహన తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా బొలెరో వాహనంలో డిపో బియ్యం (పిడిఎస్) గుర్తించి స్వాదీనం చేసుకుని వాహనం సీజ్ చేసి రైస్‌ను తరలిస్తున్న బుగత త్రినాధరావు, ఇజ్జాడ వెంకటరమణను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. అనంతరం పట్టణ తహశీల్దార్ రామస్వామికి అప్పగించామని తదుపరి విచారణ చేపడతామని తెలియజేశారు.

## దుర్గామాతకు విశేష పూజలు



మెంటాడ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మెంటాడ దుర్గామాత నవరాత్రి వేడుకల్లో భాగంగా అన్నపూర్ణాదేవిగా అవతారమెత్తిన సందర్భంఆ మండల కేంద్రంలో దుర్గామాత విశేష పూజలు ఆలయ అర్చకులు మధు శర్మ ఆధ్వర్యంలో దుర్గమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించారు. అలాగే మండల వీధిలో గ్రామ యువత గ్రామ పెద్దలు రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గాదేవి విగ్రహ వద్ద శర్మ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందారు దుర్గామాత నెలకొల్పిన నాటి నుంచి ప్రతి రోజూ పూజలు నిర్వహిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. దశమి రోజు ఊరేగింపు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యుల తెలియజేశారు.

## జాతీయ రహదారి విస్తరణ 50 అడుగులు



గజపతినగరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

గజపతినగరం 26వ నంఎబర్ జాతీయ రహదారి విస్తరణ 50 అడుగులకు పరిమితం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్స య్య అన్నారు. గజపతిన గరం పట్టణ పరిధిలోని జాతీయ రహదారి విస్తరణ పనులపై ఎమ్మెల్యే అప్పలనర స్యయ్య హైవే ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా వ్యాపారులు చేసుకుంటున్న వర్త కులు, బిల్డింగ్ యజమానులు తమ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్క్ చేసిన 55 అడుగుల పరిధిని తగ్గింది, గతంలో మార్క్ చేసిన 40 అడుగులకు పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి డిఇ నర్సింహమూర్తి స్పందిస్తూ తాము ఆర్వోడబ్ల్యు ఆదేశాల మేరకు మార్క్ చేశామని, పసుపు మార్కింగ్ విద్యుత్ స్తంభం కోసం, ఎరుపు మార్కింగ్ వరకు విస్తరణ చేపడతామని స్పష్టం చేశారు. దీంతో చివరిగా ఎమ్మెల్యే అప్పలనర్సయ్య మాట్లాడుతూ యాభై అడుగులకు విస్తరణ పరిమితం చేయాలని ఆ దిశగా హైవే అధికారులు చర్యలు చేపట్టాని ఆదేశించారు. అలాగే పట్టణ పరిధిలో కాలువ నిర్మాణాల ఎత్తు తగ్గించాలని సూచించారు. అందరి సమక్షంలో మరోమారు కొలతలు వేయాలని, విస్తరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రైవేటు స్థలంలో తొలగింపు చేపడితే ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి డిఇ నర్సింహమూర్తి, తహశీల్దార్ మరడాన అరుణకుమారి, సిఐ లెంక అప్పలనాయుడు, ఎపిడిఒ కిశోర్‌కుమార్, జడ్పీటీసీ గార తవుడు, వ్యాపారులు, బిల్డింగ్ యజమానులు పాల్గొన్నారు.

## జాకేరులో డ్రోన్లు సర్వే



వేపాడ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని జాకేరు గ్రామ రెవెన్యూ పరిధిలో డ్రోన్ల సర్వే ప్రారంభించినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సమగ్ర సర్వేలో భాగంగా ముందుస్తుగా గ్రామంలో డ్రోన్లు సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేను గ్రామ సర్పంచ్ వైసిపి నాయకుడు బుద్ద అప్పలనాయుడు ఇతర పెద్దలు రైతులు సమక్షంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ శ్రీనివాసరావు, సచివాలయ సర్వేయర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు చేస్తే భారీ మూల్యం తప్పదు



పాచిపెంట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మీ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగిందా మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందా అనేది ప్రజల్లో బహిరంగ చర్చకు సిద్దమా అని పాచిపెంట ఎంపిపి బి.ప్రమీల తెలుగుదేశం పార్టీ నాయకులకు సవాల్ విసురుతూ అసత్య ఆరోపణలు చేస్తే మీరంతా భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె సాలూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర నాయకుడు మన్ననలు పొందాలని అమరావతి వెళ్లలేనివారు కల్లబొల్లి కబుర్లు చెప్పి చంద్రబాబుని కలిసి రాబోయే కాలంలో ఎమ్మెల్యే సీటు కోం వైసిపి నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని, గంజాయి అక్రమాలకు అడ్డగా ఆంధ్రప్రదేశ్‌ని తప్పుడు సెగ్మెంట్లు ఇవ్వడం సరికాదని తెలిపారు. దేశంలో ఏడు లక్షల టన్నుల గంజాయి పట్టుకుంటే అందులో రెండు లక్షల టన్నులు గంజాయి ఏపి ప్రభుత్వం పట్టుకున్నారని ఆమె చెప్పారు. అంటే అందులో ఏపి ప్రభుత్వం ఎంత చక్కగా పని చేస్తోందో మరి వేరే చెప్పనక్కర్లేదు. గంజాయి ఎక్కడ పట్టుబడిన ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నట్లు తప్పుడు సెగ్మెంట్లు ఇవ్వడం మానుకోవాలని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు. దేశంలో మైకు ఉంటే వైసిపి నాయకులపై, ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే మీ పని అని ఎంపిపి ధ్వజమెత్తారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు మానుకోకోతే భారీ మూల్యం చెల్లించుకుంటారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## ఇచ్చిన పట్టాలు మళ్లీ తీసుకొంటారా కౌన్సిల్ సమావేశం



బొబ్బిలి: సెప్టెంబర్ 30ప్రభాతవార్త

ఇచ్చిన పట్టాలు మళ్లీతీసుకొంటారని తెలుగు దేశంపార్టీ కౌన్సిలరు రాంబర్కిశరత్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ సమావేశం మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు తనసిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంకు విపక్షపార్టీ తప్పులు రాంబర్కి శరత్, గెంబలిశ్రీనివాసరావు పట్టణ పరిధిలో రోడ్డు అద్వాన్నంగా ఉన్నాయని ఎక్కడ చూసిన గుంతలతో దర్శనం ఇస్తున్న మనం పట్టించుకోవడం లేకపోతే దీనిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ముందు చర్యలుతీసు కోవాలని అన్నారు.దీనికి సమాధానంగా చైర్మన్ కొత్త రోడ్లువేయడానికి ఎక్కవ సమయం ఎక్కువ ఖర్చులవుతుందని అన్నారు. అంత మొత్తం ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్నఅప్పలనాయుడుతో చర్చించి అనుకుల రాష్ట్ర మున్సిపల్ శాఖ నుంచి వచ్చేయడానికు ఎమ్మెల్యే సహకారం కోరుదామని అన్నారు. ప్రస్తుం మనం గుంతలు కప్పే యందుకు తక్షణ చర్యలు తీసుకొంటామని అన్నారు. దీనికి సమాధానంగా వైస్‌చైర్మన్ చెలికాని మురళీకృష్ణ సదానం ఇచ్చారు. పట్టనరోడ్లుపై ముగురుపేరు వేయడంతో తీవ్ర అసహనకు గురవుతున్నారని అన్నారు. కాలువల సామర్థ్యం తక్కువ కావడంతో ప్రజలు నానావస్థలు పడుతున్నారని అనడంతో కమీషనర్ దీనిపై వివరణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలు అభివృద్దిపనులను ఆమోదం తెలియజేసారు.

## గంట స్తంభం అభివృద్ధి పనులను పరిశీలించిన కోలగట్ల



విజయనగరం (ప్రభాత వార్త) :

నగరానికి తలమానికంగా నిలుస్తున్న గంటస్తంభం ఆధునీకరణ పనులు పూర్తి చేసి అక్టోబర్ 5వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించనున్నామని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. శుక్రవారం గంటస్తంభం అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. గంటస్తంభం చుట్టూ కలియ తిరుగుతూ తగు సూచనలు ఇచ్చారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ విజయనగరం వైభవాన్ని ప్రతిబింబించే విధంగా అలరారుతున్న గంటస్తంభాన్ని ఆధునీకరించి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో మరింత శోభాయమానంగా అలరారబోతోందని చెప్పారు. కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రధాన జంక్షన్లను ఇప్పటికే కొన్ని చోట్ల అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. అందరి సహకారంతో నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కేదారిశెట్టి సీతారామమూర్తి, ఏసీపీ మధుసూదనరావు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## సంపూర్ణ అవగాహనతోనే.. ఆరోగ్యకర సమాజం

### ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి

### సూచన చేసిన డిప్యూటీ స్పీకర్, జెడ్పీచైర్మన్, కలెక్టర్

### కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన పోషణ్ అభియాన్ 2కె ర్యాలీ



విజయనగరం (ప్రభాత వార్త) :

ఆరోగ్య సూత్రాలపై, ఆహార నియమావళిపై సంపూర్ణ అవగాహనతోనే ఆరోగ్యకర సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని.. ఆ దిశగా ప్రతి ఒక్కరూ పౌష్టి కాహారం తీసుకోవాలని, తగిన జాగ్రత్త వహించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోషణ్ అభియాన్ మహా కార్యక్రమంలో భాగంగా మసోత్స వాల ముగింపును పురస్కరించుకొని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోషన్ 2కె ర్యాలీలో డిప్యూటీ స్పీకర్, జెడ్పీ చైర్మన్, కలెక్టర్ పాల్గొని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది ఆశా కార్యకర్తలు, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిణులు పాల్గొని నినాదాలు చేశారు. కాంప్లెక్స్ వద్ద మొదలైన ర్యాలీ స్థానిక కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగింది. రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ర్యాలీని ఉద్దేశించి ప్రారంభోపాన్యాసం చేశారు. మహిళల, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దానిలో ప్రత్యేక మెనూ అమలు చేస్తూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అందుబాటులో ఉంచడం ద్వారా మహిళలకు, చిన్నారులకు క్రమం తప్పకుండా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తోందని గుర్తు చేశారు. పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అపోహలు వీడి అందరూ పోర్టిఫైడ్ రైస్‌ను వినియోగించాలని తద్వారా రక్తహీనత సమస్యను అధిగమించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి హితవు పలికారు. పట్టణ, గ్రామీణ ప్రాంతంలో ఉండే మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారం అంది ంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల చర్యలను చేపడుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల రాష్ట్ర పరిరక్షణ సమితి చైర్మన్ కేసలి అప్పారావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతకుమారి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు, మహిళా శిశు సంక్షేమ కమిషన్ల ప్రతినిధులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సీడీపీఓలు, కార్యకర్తలు, ఆశాలు, ఎఎన్ఎంలు, అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైద్యపరంగా ఎందరో నేతలకు ఎన్టీఆర్ ఆదర్శప్రాయుడు : అశోక్ గజపతిరాజు



విజయనగరం (ప్రభాత వార్త) :

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుపై ఏపీలోని టీడీపీ నాయకులు వివిధ రూపాల్లో ఆందోళ నలు కొనసాగిస్తున్నారు. విజయనగరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీడీపీ సంతకాల సేకరణ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు మాట్లాడారు. తెలుగు ప్రజలు గర్వించదగ్గ వ్యక్తి, వైద్యపరంగా ఎందరో నేతలకు ఎన్టీఆర్ ఆదర్శప్రాయుడని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అరాచక పాలనను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. టీడీపీపై ఎదురుదాడిలో భాగంగానే వర్సిటీ పేరు మార్చారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అవినీతి, అసమర్థ, అక్రమ, అరాచక పాలనతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరణం శివరామకృష్ణ, కర్రోతు నర్సింగరావు, 49వ డివిజన్ కార్పొరేటర్ కర్రోతు రాధామణి, ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, కంది మురళీనాయుడు, కనకల మురళీమోహన్, మద్దాల ముత్యాలరావు, ముద్దాడ చంద్రశేఖర్, గంటా పోలినాయుడు, మైలిపిల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, ఎస్.కె.ఎం.భాష తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లి ఉత్సవ ఏర్పాట్లపై ఆర్డీఓ సమీక్ష

### విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచన



విజయనగరం (ప్రభాత వార్త) :

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీ పైడితల్లి ఉత్సవ నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లుపై విజయనగరం ఆర్డీఓ సూర్యకళ సంబంధిత విభాగాల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో శుక్రవారం తన చాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టి కృషి అవసరమని, ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా పటిష్టమైన చర్యలు తీసు కోవాలని సూచించారు. 9, 10, 11వ తేదీల్లో జరగబోయే అమ్మవారి పండగలో అనుసరించాల్సిన విధివిధానాలపై, సంప్రదాయాలపై, గత ఏడాది జరిగిన విశేషాలను, అమలు పరిచిన విధానాలను ఆలయ ఇవో కిశోర్ కుమార్ వివరించారు. అనంతరం ఆయా శాఖల పరిధిలో తీసుకునే చర్యలు గురించి, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి సంబంధిత అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది మళ్లీ అలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నిశాఖల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో వ్యవహరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. దర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగ మూడు రోజుల పాటు భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు, భద్రతా ప్రమాణాలు పాటించేందుకు అనుగుణంగా మెయిన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆర్డీఓ సూచించారు. సిరిమానోత్సవం రోజు ప్రత్యేక ప్రసారం ఇవ్వాలని, నగరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్ల ద్వారా భక్తులు చూసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ ఇఓ కిశోర్ కుమార్, సిరిమాను పూజారి వెంకటరావు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సిఎం చరిత్ర



శృంగవరపుకోట, సెప్టెంబర్ 30 ప్రబాతవార్త :

సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత మూడవ విడత ఆర్థిక సాయం నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళల సమగ్ర అభివృద్ధి కోసం సిఎం జగన్ అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ముఖ్యంగా బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాలకు చెదిన 45 నుంచి 60 సంవత్సరాల వయస్సుగల మహిళలకు నాలుగు దఫాలలో 75 వేల రూపాయలు ఆరిథక సాయం అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. చేయూత పథకం ద్వారా ఎస్.కోట నియోజకవర్గంలో 21,308 వేల మంది మహిళలు సుమారు 106 కోట్ల రూపాయల వరకు లబ్ధిపొందారన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమంత్రి జగన్ 90 శాతం పైగా హామీలను నెరవేర్చారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళలు అభివృద్ధి వాటిపై సిఎం జగన్ బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలలో ప్రతీ పథకంలో మహిళలు బాగస్వాములుగా ఉన్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలు రాష్ట్మాభిశృద్ధి జరగాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి కాప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, మండల ప్రత్యేకాధికారి సుదర్శనదొర, ఎఎంసి చైర్మన్ మండల కస్తూరి, రాష్ట్ర షోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపిపి సండి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, ఎస్.కోట సర్పంచ్ సంతోష్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పేరు మార్పు తగదు



గరివిడి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పుని నిరసిస్తూ గరివిడి మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష జరిగింది. మాజీ ఎంపిపి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పైలబలరాం పార్టీ అధ్యక్షులు సారేపాక సురేష్‌కుమార్, ఉపాధ్యక్షులు యజ్జిపురపు సత్యం, మాజీ ఎంపిపి పైల సింహాచలం, మహంతి రమణమూర్తి, గొట్టి ముక్కల సత్తిరాజు, కొండలక్ష్మీపురం సర్పంచ్ పాండ్రంకి కామేశ్వరరావు, బోర రమణమూర్తి అడపా సూర్యనారాయణ తదితరులు నిరహారదీక్ష బూనారు. ఎన్టీఆర్ బృందావనం ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన చేపట్టి ప్రభుత్వ చర్యల్ని ఖండిచంఆరు. జగన్ సర్కార్ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం త్వరలో పాడనున్నారని వారు ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ ప్రజల అరాధ్యదైవం, పేదవాడి అన్నంగిన్నెల నిలిచేవారని బలరాం, సత్యం మాస్టారు తదితరులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్టీఆర్ పేరు పునరుద్దరించేటంతవరకు పోరు ఆగదని వారు స్పష్టీకరించారు.

## పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం



మెరకముడిదాం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకఫలాలు నేరుగా సామాన్యుడి చెంతకు చేరవేసి, లంచాలు లేకుండా పారదర్శక పాల న అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్ర వారం గర్భాం 2 సచివాలయం, రైతు భోరోసా కేం ద్రం, వెల్‌నెస్ సెంటర్‌లను పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథక అభివృద్ధి ఫలాలు నేరుగా అందించేందుకు ఈ సచి వాలయ వ్యవస్థకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ సచివాలయ ప్రాం గణం గ్రామానికి శ్రీరామరక్ష అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఒక్క గర్భాంలో చేయూత లబ్దిదారులు 627 మంది ఉన్నారనని వారి ఖాతాలో 18,750 జమ అయ్యిందా? లేదా? అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కితే చాలు లబ్దిదారుల ఖాతాలో సొ మ్ము జమ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఇక్రాప్ నమోదు చేసుకోవాలి



బాడంగి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలో రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి కె.శిరీష, జడ్పీటీసీ సభ్యులు పెద్దింటి రామారావు ఆధ్వర్యంలో మండలంలోగల అన్ని రైతుభరోసా కేంద్రాల సిబ్బందితో ఈ పంట మీద సమీక్ష నిర్వహించడం జరిగింది. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదులో ఉండేలా మరోకసారి రైతులతో సరి చూసుకోవాలని కోరారు. విఎఎస్, విఆర్ఒలు జాయింట్ అజాయిషీతో ఇకెవైసి చేసి షెడ్యూల్ ప్రకారం రైతులందరూ 0 పంట నమోదు ఇకెవైసి చేసుకుని, డిజిటల్ ఆర్ఐ పిజికల్ రశీదులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నిరంకుశ పాలనకు జవాబు చెబుతాం

### మాజీ మంత్రి పతివాడ విమర్శ



నెల్లిమర్ల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనకు జవాబు చెప్పి తీరుతామని మాజీ మంత్రి ,టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణసా ్వమినాయుడు స్పష్టం చేశారు. హెల్త్ యూనివర్శిటీకి ఎన్‌టిఆర్ పేరు తొలగింపును నిరసిస్తూ టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక రామతీర్థం జంక్షన్‌లో గత నాలుగు రోజులుగా పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటైన మూడో రోజు శిబిరాన్ని పతివాడ,రవిశేఖర్ లాంఛనంగా ప్రారంభించి దీక్షా ధారుల మెడల్లో పూలదండలు వేసి కూర్చుండ బెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పతివాడ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నీతిని విస్మరించి ఏకపక్షంగా పాలన సాగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని,తగిన సమయంలో తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్‌తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు కర్రోతు బంగార్రాజు, మహంతి చిన్నంనాయుడు,కర్రోతు సత్యనారాయణ,పతివాడ తమ్మినాయుడు, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్,బయిరెడ్డి నాగేశ్వరరావు,అట్టాడ శ్రీధర్ (బుజ్జి),మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,రైతు విభాగం జిల్లా నాయకులు బొంతు వెంకటరమణ,తాడ్డి సత్యనా రాయణ, నగర పంచాయితీ అధ్యకురాలు బయిరెడ్డి లీలావతి, కార్యదర్శి అవనాపు సత్యనారాయణ,రెడ్డి వేణు,నియోజక వర్గ నాయకురాలు చిల్లా పద్మావతి, భోగాపురం మండల నాయకులు ఎస్‌పిఎల్ రెడ్డి,కర్రోతు రాజు, ఎల్లాజీ, తాతారావు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన: ఎంఎల్‌ఏ బడ్డుకొండ



నెల్లిమర్ల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :

సిఎం జగన్మోహనరెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మధుపాడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బడ్డుకొండ మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు.ఈ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరు ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ బడ్డుకొండ తో పాటు ఎంపీపీ అంబళ్ల సుధారాణి,దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, మత్స శ్రీనివాస గోవిందనాయుడు , అట్టాడ శ్రీను , పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ గిరిజన సంస్కృతి చాలా గొప్పది



విజయనగరం కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :

భారతీయ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చాలా గొప్పవని కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య తేజస్వీ కట్టమని అన్నారు. మనదేశంలో నివశిస్తున్న గిరిజనుల అలవాట్లు, నమ్మకాలు, కళలు,విశ్వాసాలు చాలా ప్రత్యేకమైనవని, వాటిలో చాలా వాటికి హేతు బద్ధత,శాస్త్రీయత కూడా ఉంటాయన్నారు. 'భా రతీయ సంస్కృతి–గిరిజన సంఘాలు' అనే అంశంపై మూడు రోజుల జాతీయ స్థాయి అధ్యయన శిబిరాన్ని శుక్రవారం ఆయ న సంబల్‌పూర్ గంగాధర్ మెహతా విశ్వవిద్యాలయ విసి ప్రొ.నాగరాజు,సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు స్వచ్ఛమైన వారని కల్మషం లేని వారి జీవన విధానం,స్థితిగతులపై మరింతగా పరిశోధనలు జరిగి అవి మానవాళికి ఉపయోగపడేలా చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ప్రొ.నాగరాజు మాట్లాడుతూ గిరిజన ప్రజా జీవిత ం వైరుధ్యమైనదని,వారి ఆలోచనా సరళి ప్రకృతికి దగ్గరగా ఉండడమే కాకుండా వారి దగ్గర ఉన్న నిగూఢమైన విజ్ఞానం ప్రస్తుత తరుణంలో మానవాళికి ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు.డా.శశిభూషణరావు మాట్లాడుతూ స్థానిక గిరిజన విశ్వవిద్యాలయంలో తరచుగా వర్క్‌షాపులు,సెమినార్లు జరుగుతుండడం గిరిజనుల జీవన స్థితిగతులు మెరుగుపడేందుకు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కర్నాట సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు డా.బివి వసంత్ కుమార్, డా.రాంచీ యూనివర్శిటీ ప్రొ.నాగహుబ్లీ,డా.కవిత కూసుగాల్,డా.గిరిజ,డా.గాయత్రి తది తరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ ప్రభుత్వంలో మహిళలదే రాజ్యం



సాలూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్ పాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు, గౌరవ ప్రదమైన పదవులను కేటాయిస్తూ సిఎం పెద్దపీట వేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. శుక్రవారం స్థానిక కోదండరామ కళ్యాణ మండపంలో ఎమ్పీడిఓ గొల్లపల్లి పార్వతి ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత పథకం కార్యక్రమం నిర్వహించగా డిప్యూటీ సిఎం రాజన్నదొర ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలకు తోడుగా కుటుంబ సభ్యులే నిలబడడం లేదని అలాంటిది జగనన్న మహిళలను సొంత అక్క చెల్లెమ్మలుగా భావించి వారికి ఆర్థికంగా అండగా నిలబడాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. మూడో విడత చేయూత ద్వారా 45నుండి 60సంవత్సరాల లోపు మహిలలకు నగదు అందించడం జరుగుతోందని ఈ డబ్బుతో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. సమారు 7కోట్ల56లక్షల రూపాయలను చెక్కును రాజన్నదొర చేతుల మీదుగా అందజేసారు.జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రెడ్డి పద్మావతి,వైస్ ఎంపిపి సురేష్,ఎఎంసి ఛైర్మన్ దండి అనంతకుమారి,వైస్ ఛైర్మన్ బంకురు శ్రీనివాసరావు,దండి శ్రీను,తవిటినాయుడు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

01-10Pg10fV:Layout 1 10/1/22 12:30 AM Page 1



ఆట

# టి20 ప్రపంచకప్ విజేతకు ప్రైజ్‌మనీ రూ.13కోట్లు!




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా వేదికగా అక్టోబరు 16నుంచి టి20 ప్రపంచకప్ టోర్నీ సందడిచేస్తుంది. ఈ మెగా టోర్నీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మరోవైపు ఐసిసి ఈ టోర్నీ విజేతకు ప్రైజ్‌మనీకింద ఎంతమొత్తం దక్కుతుందోకూడా వెల్లడించింది. ఐసిసి టి20 ప్రపంచకప్ 2022 టోర్నీ విజత జట్టుకు ప్రైజ్‌మనీకింద 1.6 మిలియన్ డాలర్లు అందుతాయి. అంటే భారతీయ కరెన్సీలో సుమారు 13కోట్ల రూపాయలు. రన్నరప్ టీమ్‌కు ఎనిమిది లక్షల డాలర్లు అంటే 6.5 కోట్లు అందచేస్తారు. ఇక సెమిఫైనల్ విజేతలు, గ్రూపుదశలో విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీ కూడా వెల్లడించింది. ఈ టోర్నీలో అన్ని జట్లకు ప్రైజ్ మనీ అందించేందుకు ఐసిసిమొత్తం 5.6 మిలియన్ డారల్లు అంటే 45.68కోట్లు ఖర్చుచేస్తోంది. సెమి ఫైనల్‌లో ఓటమి పాలయిన రెండుజట్లకు నాలుగు లక్షల డాలర్లు అంటే 3.25కోట్లు ఇస్తారు. సూపర్ 12దశనుంచి వైదొలిగిన ఎనిమిది జట్లకు 70వేల డాలర్లు అందిస్తారు. టోర్నీ మొదైలన నాటినుంచి కిందటి ఏడాది తరహాలోనే ఒక్కోజట్టుకు ఒక్కో విజయానికి 40 వేల డాలర్లుచొప్పున అంటే 32 లక్షలచొప్పునప్రైజ్‌మనీ ఇస్తారు. సూపర్12 దశలో ఇలాంటివి మొత్తం 30 మ్యాచ్‌లుంటాయి.

ఈసారి పొట్టిక్రికెట్ ప్రపంచకప్ కోసం 16 టీమ్‌లు పోటీపడుతున్నాయి. భారత్‌తో పాటు అస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు నేరుగా సూపర్12 దశకు నామినేట్ అయ్యాయి. మిగిలిన నాలుగుస్థానాలకోసం మరో 8 జట్లు శ్రీలంక వెస్టిండీస్, నమీబియా, నెదర్లాండ్, యుఎఇ, స్కాట్లాండ్, ఐర్లాండ్, జింబాబ్వేలు పోటీపడతాయి. ఈ టీమ్‌లమధ్య జరిగేమ్యాచ్‌ల్లో విజేతలుగా నిలిచిన నాలుగుజట్లు సూపర్12దశకు అర్హత సాధిస్తాయి. ఆస్ట్రేలియా వేదికగా 2ఈనెల 16నుంచి నవంబరు 13వరకూ ఈ మెగ ఆటోర్నీ జరుగుతుంది.



## రోహిత్‌కు అభిమాని పాదాభివందనం

**తిరువనంతపురం:** నగరంలోని గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నే షనల్ గ్రౌండ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఫ్యాన్ ఒకరు భద్రతా సిబ్బందికళ్లుగప్పి మైదానంలోకి పరుగెత్తు కొచ్చాడు. నేరుగా రోహిత్‌శర్మవద్దకు వచ్చి పాదాభి వందనంచేసాడు. అనంతరం రోహిత్‌ను రిక్వెస్ట్‌చేసి సెల్ఫీ తీసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌అయ్యాయి. దక్షిణాఫ్రికాపై టాస్ గెలిచి ఫీల్డింగ్ తీసుకున్న రోహిత్ అప్పుడే క్రీజులోకి అడుగుపెడుతుండగా ఈ ఘటనజరిగింది. ఈ పరిణామానికి రోహిత్‌సహా ఆటగాళ్లంతా ఆశ్చర్యపో యారు. సదరు అభిమాని చెప్పులు లేకుండా మైదానంలోకి రావడం గమనార్హం. తన దేవుడిని కలిసి కాళ్లు మొక్కేందుకు ఆ ఫ్యాన్ చెప్పులు లేకుండా మైదానంలోకి వచ్చాడు చూసారా అది నిజమైన భక్తిఅంటూ నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తిం చారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ అభిమానిని వెంటనే అక్కడినుంచి పంపించివేసారు. మైదానంచుట్టూ రోహిత్‌శర్మ, కోహ్లీల భారీ కటౌట్లను అభిమానులు ఏర్పాటుచేసారు.



## నేటినుంచే మహిళల ఆసియాకప్ షురూ
### బంగ్లాదేశ్‌లో తొలిరోజు శ్రీలంకతో భారత్ పోటీ

**న్యూఢిల్లీ:** భారత మహిళల టి20 అసియా క్రికెట్ కప్ నాలుగో ఎడిషన్ ఝశనివారంనుంచే బంగ్లాదేశ్‌లోప్రారంభం అవుతోంది. ఈ టోర్నీలో మొత్తం ఏడుజట్లు పోటీపడుతున్నాయి. రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ప్రతిజట్టు ఆరుమ్యాచ్‌లు ఆడుతుంది. మొదటినాలుగుజట్లు సెమిఫైనల్‌కు వస్తాయి. లీగ్‌దశ అక్టోబరు 11వరకూ కొనసాగుతుంది. సెమీఫైనల్స్ అక్టోబరు 13, ఫైనల్ మ్యాచ్ అక్టోబరు 15న జరుగుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన బంగ్లాదేశ్ టోర్న మెంట్ తొలిమ్యాచ్‌లో థాయిలాండ్‌తో ఆడుతుంది. అదేరోజు భారత్ రెండోమ్యాచ్‌లో శ్రీలంకతో పోటీపడుతుంది. ఈ టోర్నీలో భారత్ టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. టీమిండియా వుమన్ జట్టులో కెప్టెన్‌గా హార్మన్‌ప్రీత్‌కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన, దీప్తిశర్మ, షెఫాలీవర్మ, జెమీమా రోడ్రిగ్స్, సబ్బినేని మేఘన, రిచాఘోష్ వికెట్‌కీపర్, స్నేహరాణా, దయాళన్ హేమలత, మేఘానాసింగ్, రేణుకా ఠాకూర్, పూజావస్త్రాకార్, రాజేశ్వరి గైక్వాడ్, రాధా యాదవ్, కెపినవ్‌గిరేలుంటారు. రిజర్వు ప్లేయర్లుగా తానియా సప్నాభాటియా, సిమ్రాన్‌దిల్ బహాదూర్‌లుంటారు.

# బుమ్రాస్థానంలో హైదరాబాదీ మహ్మద్ సిరాజ్!




**న్యూఢిల్లీ:** గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు దూరం అయిన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా స్థానంలో హైదరాబాద్‌క్రికెటర్ మహ్మద్‌సిరాజ్‌కు స్థానం దక్కింది. దక్షిణాఫ్రికాతో మూడు టి20 సిరీస్‌లలో మిగిలిన రెండుమ్యాచ్‌లకోసం పేసర్ మహ్మద్‌సిరాజ్‌ను బిసిసిఐ ఎంపికచేస్తూ శుక్రవారం ప్రకటించింది. వెన్నెముక గాయం కారణంగా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కు దూరం అయినట్లు బిసిసిఐ వెల్లడించింది. ప్రస్తుతం బుమ్రా వైద్యబృందం పర్యవేక్షనలో ఉన్నాడు. అలాగే బుమ్రా వచ్చే ప్రపంచకప్‌కు అందుబాటులోకి రావడం కూడా అనుమానమే. బుమ్రా దూరం అయితే స్టాండ్‌బై బౌలర్ల జాబితాలో ఉన్న మహ్మద్‌షమీ, దీపక్‌చాహర్‌లలో ఒకరిని తీసుకునే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐదు టి20లు ఆడిన 28 ఏళ్ల సిరాజ్ చివరిసారి ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన శ్రీలంకతో టి20 సిరీస్‌లో ఆడాడు. ప్రస్తుతం వార్విక్‌షైర్‌తరపున కౌంటీల్లోఆడుతున్నాడు. ఇటీవలే సోమర్‌సెట్‌తోజరిగినమ్యాచ్‌లో తన ప్రదర్శనతో చెలరేగాడు.మ్యాచ్‌లో ఏకంగా ఐదు వికెట్లు తీసాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో త్రివేండ్రం మ్యాచ్ భారత్ గెలిచింది. ఇతర మ్యాచ్‌లు అక్టోబరురెండున గౌహతిలోని బర్సపరా క్రికెట్‌స్టేడియం, నాలుగోతేదీ ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలలో జరుగుతాయి.



## గోల్ఫ్‌స్టార్‌గా ధోనీ

**ముంబయి:** మిస్టర్‌కూల్‌ధోనీ కొత్త అవతారం ఎత్తాడు. క్రికెటర్‌నుంచి మరో కొత్త రూట్‌కు వచ్చాడు. గోల్ఫ్‌తో కొత్తకెరీర్‌ను ప్రారంభించాడు. ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్‌ఆఫ్ ఇండియా తమ సోషల్‌మీడియాలో ధోనీ గోల్ఫ్ ఆడిన విడియోను షేర్‌చేసింది. కెప్టెన్‌కూల్ ఇన్‌ది గోల్ఫ్‌హౌస్ అంటూ క్యాప్షన్ జతచేసింది. ధోనీతోపాటు టీమిండియా దిగ్గజం కపిల్‌దేవ్‌కూడా గోల్ఫ్‌ఆటలో భాగస్వామి అయ్యాడు. ధోనీ గోల్ఫ్‌అడుతుంటే ఒకప్రొఫెషనల్ ప్లేయర్‌గా కనిపించాడు.

## పివిసింధు హోంటూర్ చేసిన అనుపమ్‌ఖేర్!



**హైదరాబాద్:** పివిసింధు స్వగృహానికి విచ్చేసిన ప్రముఖ బాలివుడ్‌నటుడు అనుపమ్‌ఖేర్ ఆమెకు లభించిన అవార్డులు, పతకాలుచూసి ఆశ్చర్యపోయారు. భారత్‌కు రెండు ఒలింపిక్ పతకాలుతెచ్చిన మన తెలుగు కిరీటి పివిసింధూ హోంటూర్ ఇపుడు ట్రెండింగ్ అవుతోంది. కాశ్మీరీఫైల్స్, కార్తికేయ2 ఫేమ్ నటుడు అనుపమ్‌ఖేర్ ఇటీవల పివిసింధు ఇంటికి వచ్చినసందర్భంగా ఆమె పతకాలను తన కెమేరాలో బంధించి హోమ్‌టూర్‌చేసారు. ఆమె విజయాలనుచూసిన ఖేర్ కన్నీళ్లసైతం పెట్టుకున్నాడు. ఇల్లు మొత్తం అవార్డులు, ట్రోఫీలతో నిండిపోయింది. ఆమెతో కలిసి ఒక విడియోనుచేసిన అనుపమ్ ఆ విడియోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ సింధు విజయాలపై వ్యాఖ్యానించారు. నాకు చాలా అవార్డులున్నాయని ఇప్పటివరకూ గర్వపడేవాడినని, అంతకుమించిన అద్భుతం పివిసింధు అని అన్నారు. అసలు ట్రోఫీలుపెట్టేందుకు ఎక్కడా స్థలమే లేదని ఆవెను ప్రశంసించారు. ఎనిమిదేళ్లవయసునుంచి ఆమె విజయాలు తనకు ఆశ్చర్యం కలిగించాయన్నారు. సింధు దేశానికి గర్వకారణమని, ఆమె ఈ దేశపు బిడ్డ అని మనందరికీ మోటివేషనల్ హీరో అంటూ అనుపమ్ తనభావాలుపంచుకున్నారు. భారతీయ సినిమా గర్వించదగిన నటుల్లో ఒకరైన ఖేర్ తన ఇంటికా రావడం తనకు లభించిన అరుదైన అదృష్టమని పేర్కొన్నారు.

# రెపోరేట్లను పెంచిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లను మరోసారి పెంచింది. రెపో రేటును మరో 0.50 శాతం పెంచి, 5.90 శాతానికి చేరింది. ఈ మేరకు ఈ నెల 28-29ల్లో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం వెల్లడించారు. మేలో 0.40 శాతం, జూన్, ఆగస్టులో 0.50 శాతం చొప్పున, తాజాగా మరో 0.50 శాతం పెంచడంతో 4 నెలల వ్యవధిలోనే రెపోరేటు 1.90 శాతం పెరిగింది. ప్రస్తుతం అన్ని బ్యాంకులూ ఎక్స్ టర్నల్ బెంచ్ మార్కు గా రెపోరేటును తీసుకుంటున్నాయి. దీంతో బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచేందుకు ఏ మాత్రం ఆలస్యం చేయవు. అంటే ఏప్రిల్‌లో 6.5-7శాతం వడ్డీరేటుకు లభించిన రుణం, ఇప్పుడు 8.5శాతానికి మించే అవకాశాలు న్నాయి. దీని వల్ల ఇప్పటికే రుణాలు తీసుకున్న వారి నెలవారీ వాయిదా మొత్తం/రుణం చెల్లింపు కాలం పెరుగుతుంది. బ్యాంకు రుణం తీసుకుని, కొత్తగా ఇల్లు కొనాలని అనుకునే వారికీ ఇబ్బందే. ఆదాయానికి తగ్గట్లు ఇచ్చే రుణ మొత్తం తగ్గుతుంది. దీంతో చేతి నుంచి అధికంగా మార్జిన్ మనీ చెల్లించాల్సి వస్తుంది. ఇల్లు, వాహనం, వ్యక్తిగత రుణాలు తీసుకున్న వారి ఇఎంఐ మరింత పెరుగుతుంది. దీంతో నెలవారీ బడ్జెట్‌పై ప్రభావం పడి సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ యేడాది మే నెల నుంచి ఇప్పటివరకు మూడు దఫాల్లో మొత్తం 140 బేసిస్ పాయింట్ల మేర రేపో రేటును ఆర్‌బిఐ పెంచింది. చివరి రెండుసార్లు 50 బేసిస్ పాయింట్ల చొప్పు సవరించింది. ద్రవ్యోల్బణ నియంత్రణ కోసమే ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది.



## నేటి నుంచే 5జి సేవలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 5జి సేవలు అందుబాటులోకి వచ్చే సమయం ఆసన్నమైంది. శనివారం ప్రధాని నరేంద్ర మోడీ చేతులు మీదుగా ఈ సేవలు ప్రారంభం కానున్నాయి. ఎంపిక చేసిన నగరాల్లో తొలుత ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దశలవారీగా దేశ వ్యాప్తంగా ఈ సేవలు విస్తరించ నున్నాయి. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో నిర్వహించే ఆరో విడత ఇండియన్ మొబైల్ కాంగ్రెస్, 2022 సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ ఉదయం 10 గంటలకు 5జి సేవలను ప్రారంభిస్తారని అధికారిక ప్రకటన వెలువడింది. అల్ట్రా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలతో పాటు కొత్త అవకాశాలు, ప్రయోజనాలు 5జి ద్వారా లభించనున్నాయి. 4జితో పోలిస్తే అత్యంత వేగవంతమైన డేటా సేవలు 5జి ద్వారా లభించనున్నాయి. ఫుల్ లెంగ్త్ హై క్వాలిటీ విడియో లేదా సినిమాను కొన్ని సెకన్ల వ్యవధిలోనే డౌన్‌లోడ్ చేసుకోవడం వీలవుతుంది. ఇటీవల నిర్వహించిన వేలం ప్రక్రియలో ముకేష్ అంబానీ నేతృత్వంలోని జియో రూ.88,078 కోట్ల విలువైన స్పెక్ట్రమ్‌ను దక్కించుకుంది. సునీల్ మిట్టల్ నేతృత్వంలోని ఎయిర్ టెల్ రూ.43,084 కోట్లు, వొడాఫోన్ ఐడియా 18,799 కోట్ల రూపాయలు విలువైన స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేశాయి.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 103 |
| డ్రెస్డ్ | (Dressed) | 125 |
| విత్ స్కిన్ | (with skin) | 181 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 206 |

## రూపాయి పతనం కట్టడికి సుంకాల పెంపు!

**ముంబై, సెప్టెంబరు 30:** కరెంటు ఖాతాలోటు కట్టడికి ప్రభుత్వం ఇపుడు అత్యవసరం కాని దిగుమతులపై కొన్ని సుంకాలను పెంచేందుకు నిర్ణయించింది. పతనం అవుతున్న రూపాయి కట్టడికి కూడా ఈ చర్యలు తప్పవని ప్రభుత్వం భావిస్తోంది. అమెరికా ఫెడ్ రిజర్వు మానిటరీ పాలసీని కొంత మేర కఠినంచేసింది. కరెంటుఖాతా లోటు కూడా దీనివల్ల రెట్టింపు అయ్యే అవకాశం ఉందని, దీనివల్ల భారతీయ కరెన్సీపై మరింత ప్రభావం పడుతుందని కేంద్రం భావిస్తోంది. అధికార యంత్రాంగం ఇప్పటికే కొన్ని ఎంపికచేసిన ఉత్పత్తులపై సుంకాలు పెంచేందుకు నిర్ణయించారు. వాటిలో ఎలక్ట్రానిక్స్ కూడా ఉన్నాయి. అయితే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. చమురు తర్వాత భారత్‌కు దిగుమతి అవుతున్న అత్యధిక ఉత్పత్తుల్లో ఎలక్ట్రానిక్స్ రెండోదిగా ఉంటోంది. భారత్ కరెంటుఖాతా లోటు స్థూల దేశీయోత్పత్తిలో 2.8 శాతంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కరెంటుఖాతా లోటు అంచనాలకు అనుగుణంగానే ఉంది. వాణిజ్యలోటు 68.6 బిలియన్ డాలర్ల వరకూ నమోదు కావడమే ఇందుకు కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారంపై దిగుమతి సుంకం 10.75 నుంచి 15 శాతానికి పెంచారు. అందువల్ల ఇకపై పసిడిపై సుంకాల భారం ఉండకపోవచ్చు. కేవలం దిగుమతులపైనే సుంకాలు వేయడం వల్ల రూపాయి మారకం విలువల్లో మార్పులురావని, అలాగే కరెంటు ఖాతా లోటు కూడా కట్టడి చేస్తామనుకోవడం భ్రమ మాత్రమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కరెంటుఖాతాలోటు జిడిపిలో 2.8%



# వాణిజ్యం

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ జోష్

**ముంబై, సెప్టెంబరు 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఏడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఆర్‌బిఐ రెపోరేటు పెంపు అంచనాలకు అను గుణంగానే ఉండడంతో బుల్ రంగంలోకి దిగింది. రెపోరేటును 0.50శాతం మాత్రమే పెంచుతున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించిన వెంటనే మార్కెట్లు లాభాల్లోకి జారుకున్నాయి. నిఫ్టీ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా ఒకశాతానికిపైగా పెరిగాయి. రేట్ల పెంపు ప్రభావం నేరుగా ఉండే బ్యాంకింగ్ రంగ షేర్లకు లాభాల పంట పండింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు, నిఫ్టీ బ్యాంకు సూచీలు రెండుశాతానికిపైగా పెరిగాయి. నిఫ్టీ రియాల్టీ, నిఫ్టీ వాహన సూచీలు కూడా ఒకశాతానికిపైగా పెరిగాయి. సెన్సెక్స్ చివరికి 1016.96 పాయింట్లు పెరిగి 57,426.92 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా చివరికి 276.25 పాయింట్లు పెరిగి 17,094.35 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, మారుతి సుజుకి, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు అత్యధికంగా లాభపడ్డాయి. ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, ఐటిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టోపోయాయి. భారతీఎయిర్‌టెల్ అక్టోబరు 1న 5జి సేవలు ప్రారంభించనున్న నేపథ్యంలో ఇంట్రాడేలో కంపెనీ షేరు 6శాతానికిపైగా పెరిగి రూ.808.85 వద్దకు చేరింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రమోటర్ కంపెనీల్లో ఒకటైన స్పిట్జ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ ఓపెన్ మార్కెట్ లావాదేవీల్లో 0.25శాతం వాటాలకు సమానమైన 40 లక్షల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసింది.




## లాజిస్టిక్స్ ఫండ్‌ను ప్రారంభించిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్

**ముంబై, సెప్టెంబరు 30:** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా ట్రాన్స్‌పోర్టే షన్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ కొత్త ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ అకోబరు 6న ప్రారంభమై అక్టోబరు 20న ముగుస్తుంది. ఇది ఓపెన్ ఎండెడ్ స్కీమ్. కనీస దరఖాస్తు మొత్తం రూ.5వేలు. ఈ ఫండ్ ద్వారా వచ్చిన మొత్తాన్ని నిఫ్టీ, ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ ఇండెక్స్‌లో భాగమైన రంగాలు లేదా దీనికి సంబంధించిన స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది. ఈ ఫండ్‌లో పెట్టిన పెట్టుబడిని 5 సంవత్సరాలే నిలకడగా ఉంచితే ఆశించిన ఫలితాలు ఉంటాయని ఫండ్ వర్గాల అంచనా. భవిష్యత్తులో రవాణా, లాజిస్టిక్స్ రంగాలు ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా ఉపయోగపడతాయని ఈ రంగంలో పెట్టుబడులు వృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. అతిపెద్ద మార్కెటైన భారత్‌లో ఆటోమొబైల్ రంగం ఉనికి విస్తృతంగా ఉంది. భవిష్యత్తులో ఇంధన ధరలు, ఉద్గారాలను తగ్గించడానికి విద్యుత్ వాహనాల ఉత్పత్తి భారీ ఎత్తున జరుగుతుందని, ఈ రంగానికి అనేక భారీ పెట్టుబడులు అవసరమని ఫండ్ వర్గాలు తెలిపాయి.




## యుకె, యుఎస్‌కు ఎయిరిండియా అదనపు సర్వీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** అంతర్జాతీయ విమాన సేవల విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు టాటాల నేతృత్వం లోని ఎయిరిండియా సిద్ధమైంది. ఇందులో భాగంగా అమెరికా, బ్రిటన్‌కు అదనపు విమాన సర్వీసులు నడపాలని నిర్ణయించింది. దీంతో బర్మింగ్ హామ్, లండన్, శాన్‌ఫ్రాన్సిస్కోకు వారానికి 20 చొప్పున అదనపు విమానాలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో బర్మింగ్ హామ్‌కు 5, లండన్‌కు 9, శాన్‌ఫ్రాన్సిస్కోకు 6 విమానాలు బయల్దేరతాయని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. దీని వల్ల అదనంగా 50వేల సీట్లు అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది. దీంతో భారత్‌కు చెందిన 7 నగరాల నుంచి లండన్‌కు నాన్‌స్టాప్ విమానాలు అందుబాటులోకి వచ్చాయని ఎయిర్‌ఇండియా తెలిపింది. అమెరికాకు వారానికి 34 విమానాలను ఎయిరిండియా నడుపుతుండగా, తాజాగా ఆ సంఖ్య 40కి చేరనుంది. యుకేకు ప్రస్తుతం వారానికి 34 విమాన సర్వీసులను ఎయిరిండియా నడుపుతోంది. సంస్థ తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 48కి చేరనుంది. బర్మింగ్‌హామ్‌కు వెళ్లే ఐదు సర్వీసుల్లో ఢిల్లీనుంచి మూడు, అమృత్‌సర్ నుంచి రెండు విమానాలు బయల్దేరనున్నాయి. లండన్‌కు వెళ్లే 9 అదనపు విమానాల్లో ముంబై నుంచి 5, ఢిల్లీ నుంచి 3, అహ్మదాబాద్ నుంచి ఒకటి చొప్పున



## హెచ్‌సిఎల్ గ్రూప్ చేతికి 'గువి'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** టెక్నికల్ కోర్సులను అందించాకే వెర్నాక్యులర్ ఎడ్యుటెక్ ప్లా ఫామ్ గువి (జియువిఐ)లో మెజారిటీ వాటాను కొనుగోలు చేసినట్లు ఐటి సేవల దిగ్గజం హెచ్‌సిఎల్ గ్రూప్ తాజాగా పేర్కొంది. అయితే డీల్ విలువను వెల్లడించలేదు. ఐఐటి మద్రాస్, ఐఐఎం అహ్మదాబాద్ మద్దతుతో ఏర్పాటైన కంపెనీ వెబ్ డెవలప్‌మెంట్, ఎఐ మాడ్యూల్, ఎస్‌క్యూఎల్ తదితర పలు సాంకేతిక కోర్సులను అందిస్తోంది. పారిశ్రామిక నిపుణుల ద్వారా రూపొందించిన విభిన్నకోర్సులను కూడా వెర్నాక్యులర్ లాంగ్వేజీలలో అందిస్తోంది. విద్యార్థులు, యూనివర్శిటీలు, ఉద్యోగులకు అనువైన కోర్సులను కూడా రూపొందిస్తోంది. తాజా పెట్టుబడి ద్వారా దేశ,విదేశాలలో టెక్ వృత్తినిపుణులను సృష్టించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియచేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.